# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
బుధవారం
5 ఆగస్టు 2026


## చిన్న గాయాన్ని నిర్లక్ష్యం చేస్తే తీవ్రమైన సమస్యలకు దారి తీస్తోంది

**మెడికవర్ హాస్పిటల్స్ జనరల్ సర్జన్ డా. మనోజ్ కుమార్**

**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 4 (నినాదం):** ఒక చిన్న గాయాన్ని నిర్లక్ష్యం చేస్తే అది సెల్యులైటిస్‌గా మారి తీవ్రమైన సమస్యలకు దారితీసే ప్రమాదం ఉందని మెడికవర్ హాస్పిటల్స్ నిజామాబాద్ జనరల్ సర్జన్ డా.మనోజ్ కుమార్ తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో డయాబెటిస్, రక్తప్రసరణ సమస్యలు, గాయాలు, పాదాల పరిశుభ్రత లోపించడం వంటి కారణాలతో సెల్యులైటిస్ కేసులు పెరుగుతున్నాయని చెప్పారు. సెల్యులైటిస్ అనేది చర్మం మరియు చర్మం కింద ఉండే మృదు కణజాలంలో బ్యాక్టీరియా వల్ల వచ్చే ఇన్ఫెక్షన్. సాధారణంగా కాళ్లు, పాదాలు, చేతుల్లో ఈ ఇన్ఫెక్షన్ ఎక్కువగా కనిపిస్తుంది. చిన్న గాయం, గీత, పగుళ్లు, పురుగు కాటు వంటి వాటి



ద్వారా బ్యాక్టీరియా శరీరంలోకి ప్రవేశించి ఇన్ఫెక్షన్‌కు కారణమవుతుంది. ముఖ్యంగా మధుమేహం, ఊబకాయం, రక్తప్రసరణ లోపం, రోగనిరోధక శక్తి తక్కువగా ఉండే వారిలో ఈ వ్యాధి వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. సెల్యులైటిస్ ప్రారంభ దశలో కాలు లేదా ప్రభావిత భాగం ఎర్రగా మారడం, వాపు రావడం, నొప్పి, వేడిగా అనిపించడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. కొందరిలో జ్వరం, వణుకు, అలసట కూడా ఉండవచ్చు. ఇలాంటి లక్షణాలను నిర్లక్ష్యం చేస్తే ఇన్ఫెక్షన్ వేగంగా వ్యాపించి తీవ్ర సమస్యలకు దారితీయవచ్చు. సమయానికి చికిత్స తీసుకోకపోతే ఇన్ఫెక్షన్ రక్తంలోకి చేరి సెప్సిస్, నెక్రోటైజింగ్ ఫాసియాటిస్, గ్యాంగ్రీన్ వంటి ప్రాణాపాయ పరిస్థితులకు దారితీయవచ్చు. కొన్నిసార్లు చర్మం, కండరాలు దెబ్బతిని శస్త్రచికిత్స చేయాల్సిన పరిస్థితి కూడా రావచ్చు. అందుకే చిన్న గాయమైనా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించడం అవసరం. నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గాయాలను పరిశుభ్రంగా ఉంచాలి, దయాబెటిస్ ఉన్నవారు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచాలి. పాదాల్లో గాయాలు,పగుళ్లు ఉంటే వెంటనే చికిత్స తీసుకోవాలి. పరిశుభ్రమైన పాదరక్షలు ధరించాలి. చర్మంపై గాయాలు లేదా ఇన్ఫెక్షన్ కనిపిస్తే స్వయంగా మందులు వాడకుండా వైద్యులను సంప్రదించాలన్నారు. కాలు ఎర్రబడటం, వాపు, నొప్పి, జ్వరం వంటి లక్షణాలు కనిపించిన వెంటనే జనరల్ సర్జన్‌ను సంప్రదిస్తే ప్రారంభ దశలోనే యాంటీబయోటిక్స్‌తో చికిత్స చేసి పూర్తిగా నయం చేయవచ్చు. చికిత్సలో ఆలస్యం చేస్తే ఇన్ఫెక్షన్ తీవ్రరూపం దాల్చి శస్త్రచికిత్స అవసరమయ్యే పరిస్థితి కూడా రావచ్చు. మధుమేహం ఉన్నవారు చిన్న గాయాన్నైనా నిర్లక్ష్యం చేయ కుండా వెంటనే వైద్యులను సంప్రదించడం చాలా ముఖ్యమన్నారు.

# సదరం భవనం ఆగస్టు 15 నాటికి ప్రారంభానికి సిద్ధం చేయాలి

### సదరం ధ్రువపత్రాలు త్వరితగతిన జారీ చేయాలి...

### ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక వసతులు, వైద్య సేవలు మరింత మెరుగుపర్చాలి.. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

**గద్వాల బ్యూరో ఆగస్టు 4 (నినాదం )** జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక వసతులు, వైద్య సేవలను మరింత మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్ నందు ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరు,సదరం,మౌలిక వసతులు తదితర అంశాలపై కలెక్టర్ సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రిలో ప్రజలకు నాణ్యమైన, వేగవంతమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను ఆదేశించారు.ఆసుపత్రిలో వైద్య పరికరాలు,మందులు,వైద్యులుసిబ్బంది కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం ఉన్న లోటుపాట్లను సమగ్రంగా గుర్తించి, వాటి పరిష్కారానికి అవసరమైన ప్రతిపాదనలు వెంటనే సమర్పించాలన్నారు.జిల్లా ఆసుపత్రిలో నిర్మాణంలో ఉన్న సదరం భవనాన్ని ఆగస్టు 15 నాటికి ప్రారంభి



చేందుకు అవసరమైన అన్ని సివిల్ పనులను పూర్తిచేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి నాణ్యతా ప్రమాణాలతో అందుబాటులోకి తీసుకురావాలన్నారు.సదరం సర్టిఫికెట్ల జారీ ప్రక్రియలో పెండింగ్ కేసులను వెంటనే పరిష్కరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15 నుంచి కొత్త సామాజిక భద్రతా పెన్షన్ల మంజూరు దృష్ట్యా, అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సకాలంలో సదరం ధ్రువపత్రాలు జారీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నకిలీ సర్టిఫికెట్లు జారీ కాకుండా పూర్తి పారదర్శకతతో వ్యవహరించాలన్నారు. సదరం కేంద్రంలో అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పిస్తామని,పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన క్లియర్ చేయాలని అధికారులను ఆదేశించారు. సదరం కేంద్రం నిర్వహణ కోసం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్‌తో పాటు ఒక సీసీని నియమించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని డీఆర్‌డీఓ అధికారులను ఆదేశించారు. ప్రోగ్రాం అధికారులు సందర్శించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సంబంధించిన తనిఖీ నివేదికలను సమర్పించాలని డీఎంహెచ్‌ఓను ఆదేశించారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసి సేవల ప్రమాణాలను మరింత మెరుగుపర్చాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు,ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు మనోజ్ కుమార్ రెడ్డి,రాజ్ కుమార్, డిఆర్డిఓ ముషాయిదా బేగం, డి.ఎం.హెచ్.ఓ సంధ్య కిరణ్మయి, ఆసుపత్రి సూపరింటెండెంట్ ఝాన్సీ,పంచాయతీరాజ్ శాఖ ఈఈ ప్రభాకర్,తదితరులు పాల్గొన్నారు.



## దామరగిద్ద మండల సమస్యలు తీర్చాలని కలెక్టర్‌కు వినతి

**తనిఖీలు చేపట్టిన జిల్లాకలెక్టర్ ప్రియాంక**

**పాల్గొన్న తెలంగాణ రక్షణ సేన పార్టీ నాయకులు**

**నారాయణపేట ప్రతినిధి, ఆగస్టు 4, (నినాదం):** దామర్‌గిద్ద మండల కేంద్రంలోని మండల కార్యాలయాలను తనిఖీ చేసిన కలెక్టర్ సిహెచ్ ప్రియాంక. ఈ సందర్భంగా తెలంగాణ రక్షణ సేన పార్టీ నారాయణపేట జిల్లా అధ్యక్షులు గవినోళ్ల శ్రీనివాస్ కలెక్టర్‌ను కలిసి మండలంలో నెలకొన్న పలు ప్రధాన ప్రజా సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా గవినోళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రస్తుతం జిల్లా కేంద్రంలోని సింగారం సమీపంలో కొనసాగుతున్న ఎస్సీ గురుకుల పాఠశాలను దామర్‌గిద్ద మండల కేంద్రానికి తరలించాలని కోరారు. అలాగే కాందేన్పల్లి గ్రామంలోని ప్రభుత్వ భూమిలో ఎస్సీ గురుకుల హాస్టల్‌తో పాటు పాఠశాల భవనాన్ని నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా దామర్‌గిద్ద మండలంలోని ఎంపీడీఓ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయ భవనాలు శిథిలావస్థకు చేరుకుని, పరిపాలన నిర్వహణకు అనువుగా లేకపోవడంతో నూతన భవనాలను మంజూరు చేయాలని కలెక్టర్‌ను కోరారు. అలాగే దామర్‌గిద్ద తండాలోని ప్రభుత్వ పాఠశాల భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుని, పైకప్పు పెచ్చులు ఊడి పడుతున్నాయని, విద్యార్థుల ప్రాణాలకు ముప్పుగా మారిందని తండా సర్పంచ్ శరణ్య నాయక్ తో కలిసి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ వెంబడే తండాను స్వయంగా సందర్శించి పరిస్థితులను పరిశీలించి, నూతన పాఠశాల భవనం మంజూరుకు అవసరమైన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన జిల్లా కార్యదర్శి పల్లెబండ నర్సిములు, పార్టీ నాయకులు ఉలిగుండం మహేష్, మాజీ ఎంపీటీసీ శేఖర్, లోకుర్తి మాజీ సర్పంచ్ సుదర్శన్, పెద్దెంపల్లి మాజీ సర్పంచ్ వీరేష్, తండా పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన ఎంపీడీవో

***కోడేరు ఆగస్టు 4 (నినాదం ). కోడేరు మండల పరిధిలోని తీగలపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను మండల పరిషత్ అభివృద్ధి అధికారి విజయ లక్ష్మి మంగళవారం నాడు పరిశీలించారు ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబిదారులు త్వరగా ఇళ్లను పూర్తి చేసుకోవాలని లబిదారులకు ఆమె సూచించారు వర్షాలు కురుసుండడంతో గ్రామంలోని అన్నీ వీధుల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేవరపాగా సురేష్ పంచాయతీ కార్యదర్శి శ్రీలత తదితరులు పాల్గొన్నారు***

## తాసిల్దార్ కార్యాలయం నూతన భవన నిర్మాణానికి స్థల పరిశీలన

**కోడేరు ఆగస్టు 4 (నినాదం)**

కోడేరు మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం నూతన భవన నిర్మాణం కోసం మంగళవారం నాడు తహసిల్దార్ ఎండి జమీల్ ఎంపీడీవో విజయలక్ష్మి హౌసింగ్ ఏఈ నాగరాజు స్థలాన్ని పరిశీలించారు కోడేరు సమీపంలో గుట్ట నగల స్థలాన్ని పరిశీలించారు. అద్దె భవనంలో కొనసాగుతున్న తాసిల్దార్ కార్యాలయా భవన నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు అయ్యాయని త్వరలో నూతన భవనం నిర్మించాలని ఉన్నతాధికారులు అన్నారు సొంత భవనం ఉండడం వల్ల అన్ని వసతులు భవనంలో కల్పించబడతాయని ప్రజలకు అందుబాటులో ఉంటుందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ ఐ మహేష్ పాల్గొన్నారు



## చిన్నారుల భద్రత–సంక్షేమమే లక్ష్యం

**గద్వాల బ్యూరో ఆగస్టు 4 (నినాదం)** జాతీయ న్యాయ సేవా సంస్థ (NALSA) అమలు చేస్తున్న చిన్నారుల సంక్షేమం మరియు రక్షణకు సంబంధించిన పథకాలపై అవగాహన కల్పించే ఉద్దేశంతో జిల్లా న్యాయ సేవా సంస్థ, జోగులాంబ గద్వాల ఆధ్వర్యంలో మంగళవారం ZPHS కొండాపూర్, కేటీదొడ్డి మండలంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ శ్రీ బి. శ్రీనివాసులు, జిల్లా సంక్షేమ అధికారి (District Welfare Officer) శ్రీమతి సునంద ముఖ్య వక్తలుగా పాల్గొన్నారు. వారు చిన్నారులకు చట్టం కల్పించిన హక్కులు, నల్సా ద్వారా అందించే ఉచిత న్యాయ సహాయం, పోక్సో చట్టం–2012 (POCSO Act), బాల్య వివాహాల నిషేధ చట్టం–2006, బాల కార్మిక (నిషేధం మరియు నియంత్రణ) చట్టం, విద్యా హక్కు చట్టం–2009 (Right to Education Act), జువెనైల్ జస్టిస్ (పిల్లల సంరక్షణ మరియు రక్షణ) చట్టం–2015, సైబర్ భద్రతతో పాటు చిన్నారుల రక్షణకు సంబంధించిన ఇతర చట్టాలపై సమగ్రంగా అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చిన్నారులు ఎలాంటి వేధింపులు, దుర్వినియోగం లేదా హింసకు గురైన వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో 1098 చైల్డ్ హెల్ప్‌లైన్ సేవలను వినియోగించాలని, అలాగే ఉచిత న్యాయ సహాయం అవసరమైన ప్రతి ఒక్కరూ జాతీయ న్యాయ సేవా సంస్థ టోల్ ఫ్రీ నంబర్ – 15100కు కాల్ చేసి



న్యాయ సహాయం పొందవచ్చని తెలిపారు.

ప్రతి చిన్నారికి సురక్షితమైన వాతావరణంలో జీవించే హక్కు, విద్యను అభ్యసించే హక్కు, హింస మరియు దుర్వినియోగం నుండి రక్షణ పొందే హక్కును భారత రాజ్యాంగం మరియు వివిధ బాలల సంక్షేమ చట్టాలు కల్పించాయని వివరించారు. విద్యార్థులు సోషల్ మీడియా, ఇంటర్నెట్‌ను బాధ్యతాయుతంగా వినియోగిస్తూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి (DCPO) నరసింహ, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ జి. రఘు రామి రెడ్డి, సీడబ్ల్యూసీ (CWC) కౌన్సిలర్ సురేష్, చైల్డ్‌లైన్ విభాగం ప్రతినిధి నవీన్, ఎంవీ ఫౌండేషన్ ప్రతినిధి హనిమిరెడ్డి, భరోసా కేంద్రం ప్రతినిధి శ్వేత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పే స్కేలు కావాలని ఎంపీడీవో కార్యాలయం ముందు నిరసన

కోడేరు ఆగస్టు 4 (నినాదం ). పే స్కేలు కావాలని మండల పరిషత్ కార్యాలయం ముందు వి బి జి రాంజీ ఉద్యోగులు మంగళవారం నాడు నిరసన చేపట్టారు పెన్డౌన్ షట్‌డౌన్ కార్యక్రమాలు నిర్వహించి నిరసన చేపట్టారు ఈ కార్యక్రమంలో ఏపీఓ నాగరాజు ఈసీ సరిత టెక్నికల్ అసిస్టెంట్ స్వామి నాగయ్య తదితరులు పాల్గొన్నారు

## భారీ వర్షాల్లో ప్రజలకు సేవలందించిన పోలీసులను అభినందించిన సీపీ

**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 4 (నినాదం):** ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా నగరంలోని 6వ పోలీస్ స్టేషన్ పరిధిలోని అల్ రెహమాన్ హోటల్ నుండి నిజాం ప్యాలెస్ ఫంక్షన్ హాల్ వరకు గల బోధన్ వెళ్లే ప్రధాన రహదారిపై భారీగా వరద నీరు నిలిచి వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడడంతో పోలీసులు ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూశారు. 6వ టౌన్ ఎస్సై సందీప్ ఆదేశాల మేరకు ఏఎస్సై జక్రయ్య, ఏ.ఆర్ హెడ్ కానిస్టేబుల్ సాయిబాబా హుటాహుటిన స్పందించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ ను సమర్థవంతంగా నియంత్రించారన్నారు. డ్రైనేజీల్లో చెత్తాచెదారం పేరుకుపోవడంతో నీటి ప్రవాహం నిలిచిపోవడం గమనించిన సిబ్బంది, సంబంధిత శాఖ అధికారులతో సమన్వయం చేసి




జేసీబీల సహాయంతో డ్రైనేజీలను ఉదయం నుండి సాయంత్రం వరకు పూర్తిగా శుభ్రం చేయించారన్నారు. పనులు పూర్తయ్యే వరకు అక్కడే ఉండి పర్యవేక్షిస్తూ రహదారులపై నీరు త్వరగా తొలగేలా చర్యలు చేపట్టారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని అత్యంత అంకితభావంతో విధులు నిర్వహించిన టౌన్ 6వ పోలీసు సిబ్బందిని పోలీస్ కమిషనర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ సీపీ వారి సేవలను కొనియాడారు.ఏఎస్సై జక్రయ్య, ఎ.ఆర్ హెడ్ కానిస్టేబుల్ సాయిబాబాలను సీపీ శాలువాల తో ప్రత్యేకంగా సత్కరించి అభినందిస్తూ ప్రశంసించడం జరిగింది. ఇదే సేవాస్ఫూర్తితో భవిష్యత్తులో కూడా ప్రజలకు అండగా నిలవాలని సూచించారు.ప్రకృతి వైపరీత్యాలు లేదా అత్యవసర పరిస్థితుల్లో ప్రజల ప్రాణాలు, ఆస్తులను కాపాడటంలో పోలీసు సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించడం అభినందనీయమని, ప్రజాసేవే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఏసీపీ ప్రకాష్ యాదవ్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి, 6వ టౌన్ ఎస్సై సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 7న జోగుళాంబ గద్వాలలో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు

**చేనేత వస్త్రాల వినియోగంతో చేనేత కార్మికులకు అండగా నిలుద్దాం**

**గద్వాల బ్యూరో ఆగస్టు 4 ( నినాదం)** జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా 2026 ఆగస్టు 7వ తేదీ శుక్రవారం ఉదయం 10.00 గంటలకు జోగుళాంబ గద్వాల పట్టణంలో జాతీయ చేనేత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు సహాయ సంచాలకులు,చేనేత మరియు జౌళి శాఖ ఇందిర మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరై జెండా ఆవిష్కరించి చేనేత నడక ను ప్రారంభిస్తారు.ఈ సందర్భంగా చేనేత వస్త్రాల వినియోగం,చేనేత కళల పరిరక్షణ,చేనేత వారసత్వ సంపదను భావి తరాలకు అందించాల్సిన అవసరంపై ప్రజలకు అవగాహన కల్పించనున్నారు.చేనేత వస్త్రాల కొనుగోలు,వినియోగం ద్వారా చేనేత కార్మికులకు ప్రత్యక్షంగా ఉపాధి లభిస్తుందని, సహజ నారతో తయారయ్యే చేనేత వస్త్రాలు చర్మానికి మేలు చేయడమే కాకుండా ఆరోగ్య రక్షణతో పాటు హుందాతనాన్ని ప్రతిబింబిస్తాయని ప్రజలు విస్తృతంగా చేనేత వస్త్రాలను వినియోగించాలని పిలుపునిచ్చారు.జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ పాఠశాలల్లో “తెలంగాణ రాష్ట్రంలో చేనేత రంగం – భవిష్యత్ అవకాశాలు”అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం తదితర పోటీలలో విజేతలైన విద్యార్థులకు ఈ కార్యక్రమంలో ప్రముఖుల చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేయనున్నారు.

కావున,జోగుళాంబ గద్వాల జిల్లాలోని అన్ని చేనేత,ఉన్ని, సిల్క్ సహకార సంఘాల అధ్యక్షులు, చేనేత కార్మికులు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జాతీయ చేనేత దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సహాయ సంచాలకులు ఇందిర కోరారు.

## బాలల అక్రమ రవాణా వ్యతిరేక జాతీయ ప్రచారంలో సాధన సంస్థ

**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 4 (నినాదం)** :మానవ అక్రమ రవాణా వ్యతిరేక ప్రపంచ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిజామాబాద్ జిల్లాలో పనిచేస్తున్న సాధన సంస్థ క్షేత్రస్థాయి బాలల హక్కుల సంస్థ అయిన న్యూఢిల్లీలో ప్రారంభించిన దేశవ్యాప్త బాలల అక్రమ రవాణా వ్యతిరేక జాతీయ ప్రచారంలో భాగంగా బాలల అక్రమ రవాణాకు వ్యతిరేకంగా ఒక నిర్ణయాత్మక ప్రచారాన్ని ప్రకటించింది. న్యూఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో జరిగిన "బాలల హక్కులు, సామర్థ్యం శ్రేయస్సును నిర్ధారించడం" అనే నాలుగు రోజుల జాతీయ సంప్రదింపుల సందర్భంగా బాలల అక్రమ రవాణా వ్యతిరేక జాతీయ ప్రచారం ప్రారంభించబడింది. బాలల హక్కులను పరిరక్షించడానికి 2030 నాటికి భారతదేశాన్ని మానవ అక్రమ రవాణా రహిత దేశంగా మార్చడానికి కృషి చేస్తున్న 250కి పైగా పౌర సమాజ సంస్థల జాతీయ నెట్‌వర్క్ అయిన జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ జేఆర్ఎస్ ఆధ్వర్యంలో భారతదేశవ్యాప్తంగా 782 జిల్లాల నుండి భాగస్వామ్య సంస్థల ప్రతినిధులు ఈ సంప్రదింపుల సమావేశంలో పాల్గొన్నారు సాధన సంస్థ జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ యొక్క భాగస్వామ్య సంస్థ. పిల్లలపై జరిగే నేరాలకు వ్యతిరేకంగా జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ ప్రపంచంలోనే అతిపెద్ద న్యాయపరమైన జోక్య కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. దాని భాగస్వామ్య సంస్థల సమిష్టి కృషి ద్వారా, ఏప్రిల్ 2023 నుండి డిసెంబర్ 2025 మధ్య భారతదేశవ్యాప్తంగా 1,22,516 మంది




పిల్లలను మానవ అక్రమ రవాణా నుండి రక్షించడం జరిగిందన్నారు. ఇది సమన్వయంతో కూడిన న్యాయపరమైన చర్యలు, సమాజ ఆధారిత జోక్యాల ప్రభావాన్ని స్పష్టంగా తెలియజేస్తుందన్నారు. ఈ సంప్రదింపుల సమావేశాన్ని ప్రారంభిస్తూ కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి శాఖ సహాయ మంత్రి సావిత్రి ఠాకూర్ మాట్లాడుతూ బాలల రక్షణ అనేది దేశం ఎదుర్కొంటున్న అత్యంత సవాలుతో కూడిన బాధ్యతలలో ఒకటని అభివర్ణించారు. దోపిడీల నుండి పిల్లలను రక్షించడంలో పౌర సమాజ సంస్థలు చేస్తున్న కృషిని ఆమె ప్రశంసించారు. ఒక్క బిడ్డ ప్రాణాన్ని కాపాడటం కూడా అత్యంత గొప్ప కార్యాలలో ఒకటి. ఎంతో మంది బాలికలు మానవ అక్రమ రవాణాకు బలి అవుతూ తిరిగి ఇంటికి చేరుకోలేకపోతున్నారు. ఈ పిల్లలు తమను ఎవరో ఒకరు రక్షిస్తారని ఎదురుచూస్తుంటారు. వారిని లైంగిక దోపిడీ నుంచి కాపాడే పౌర సమాజ సంస్థల స్వచ్ఛంద కార్యకర్తలు దేవదూతలతో సమానమ ని ఆమె అన్నారు. ఈ సందర్భంగా డా .ఆలూరి కామేశ్వరి సాధనా సంస్థ డైరెక్టర్ మాట్లాడుతూ భారతదేశంలోని పిల్లలకు ఎదురయ్యే అత్యంత తీవ్రమైన ముప్పులలో బాలల అక్రమ రవాణా ఒకటిగా కొనసాగుతోందని అన్నారు. "సగటున ప్రతిరోజూ ఆరుగురు పిల్లలు అక్రమ రవాణాకు గురవుతుండగా ఐదుగురు పిల్లలను బలవంతపు చాకిరీలోకి నెడుతున్నారనేది ఒక విషాద వాస్తవమన్నారు. ప్రభుత్వ గణాంకాల ప్రకారం ప్రతి గంటకు 11 మంది పిల్లలు అదృశ్యమవుతున్నారన్నారు. వారిలో గణనీయమైన సంఖ్యలో అక్రమ రవాణా బాధితులుగా మారుతున్నారు. ఆయుధాలు, మాదకద్రవ్యాల అక్రమ రవాణా తర్వాత, ప్రపంచంలో మూడవ అతిపెద్ద వ్యవస్థీకృత నేరం మానవ అక్రమ రవాణా, మహిళలు,పిల్లలే దీనికి ప్రధాన లక్ష్యాలుగా ఉంటున్నారు. అక్రమ రవాణాదారులు వాణిజ్య లైంగిక దోపిడీ వెట్టిచాకిరి ద్వారా లాభాలు పొందుతున్నారు. అసంఘటిత రంగంలోని బాల కార్మిక వ్యవస్థ, అక్రమ రవాణా యొక్క అత్యంత దారుణమైన రూపాలలో ఒకటన్నారు. అక్రమ రవాణాదారులు తరచుగా బయటి వ్యక్తులు కాదని, స్థానిక సమాజాలలో తెలిసిన వారేనని, వారు ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల పిల్లలను ఉపాధి, విద్య లేదా మెరుగైన జీవితం ఇప్పిస్తామని తప్పుడు వాగ్దానాలతో ఆకర్షించి, ఆ తర్వాత వారిని లైంగిక దోపిడీకి లేదా వెట్టిచాకిరిలోకి నెడతారని డైరెక్టర్ నొక్కి చెప్పారు. మా ప్రధాన లక్ష్యం మానవ అక్రమ రవాణాను నివారించడం, రక్షించబడిన పిల్లలకు చట్టపరమైన మద్దతు అందించడం, అక్రమ రవాణాదారులపై శిక్ష పడేలా చూడటమన్నారు. ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం సహకారంతో మేము బలహీన కుటుంబాలను గుర్తించి, వారిని సామాజిక రక్షణ పథకాలతో అనుసంధానిస్తామన్నారు. తద్వారా పిల్లలు తమ విద్యను కొనసాగించగలరని, అక్రమ రవాణాదారుల బారి నుండి సురక్షితంగా ఉండగలరన్నారు. అదే సమయంలో అక్రమ రవాణా నుండి రక్షించబడిన పిల్లలు సమగ్ర పునరావాసం పొంది సమాజంలో విజయవంతంగా తిరిగి కలిసిపోయేలా మేము కృషి చేస్తామన్నారు.



## మృతుని కుటుంబానికి అండగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు

**కల్వకుర్తి ఆగస్టు 4 (నినాదం)**

వెల్దండ మండల కేంద్రానికి చెందిన మారేపల్లి నిరంజన్ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పుట్ట రాంరెడ్డి,మాజీ మండల అధ్యక్షుడు జోగయ్య, జిల్ల నాయకులు నాగులు నాయక్,మాజీ సర్పంచ్ ముక్తాల శేఖర్, మాజీ ఎంపిటిసి లింగం, మాజీ ఎంపిటిసి నిరంజన్, మాజీ ఉప సర్పంచ్ నిరంజన్,పార్టీ సీనియర్ నాయకులు జంగిలి యాదగిరి,జంగిలి ఆనంద్, ఎస్సీ సెల్ అధ్యక్షులు మండల అధ్యక్షులు కొమ్ము నాగయ్య, సీనియర్ నాయకులు మంగళగిరి సత్యం,అంజి మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## చర్మల్ తండాలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహణ



**ఎల్లారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 4(నినాదం):** జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మంగళవారం చర్మల్ తండా గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యత, ముర్రుపాల ఔన్నత్యం, శిశువులకు అందించే పోషక విలువలపై జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు వివరించారు. బేటీ బచావో--బేటీ పడావో పథకం కింద గ్రామంలో ఇటీవల ఆడశిశువులకు జన్మనిచ్చిన తల్లులకు ఇన్ఫాంట్ బేబీ కిట్లను పంపిణీ చేశారు. జిల్లాలో గ్రామీణ స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం ఇదే తొలిసారని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ, తమ గ్రామంలో ఈ కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందని, ఆడపిల్లల జననం, గౌరవం, అభివృద్ధి కోసం గ్రామస్తులంతా కలిసి కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది, సూపర్వైజర్ వినోదిని, గ్రామ పెద్దలు, మహిళలు, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తల్లిపాలే శిశువుకు శ్రేయస్కరం



తొర్రూరు, (నినాదం న్యూస్): శిశువు ఆరోగ్యకరమైన ఎదుగుదలకు తల్లిపాలే అమృత ధారాలని సిడిపిఓ ఎం. రేష్మఅన్నారు.తల్లిపాల వారోత్సవాలలో భాగంగా మంగళవారం మండలంలోని వెలికట్టగ్రామంలో అంగన్వాడి సెంటర్-3 లో చిన్నారులకు అన్న ప్రసన్న చేసి, తల్లిపాలవారోత్సవాలను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డపుట్టగానే ముర్రుపాలు పట్టించాలని, తల్లిపాలు అమృతం లాంటిది అని, అందులోవ్యాధి నిరోధక శక్తి ఉండి పిల్లలకు ఎలాంటి వ్యాధులు రాకుండాకాపాడుతుందన్నారు.గర్భిణీలు, బాలింతలు ఆకుకూర,పాలు, గుడ్లు, మాంసంఎక్కువగా తీసుకోవడంతో తల్లి శిశువు ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. అంగన్వాడి సెంటర్ లలో ప్రభుత్వం పంపిణీ చేసే పౌష్టికాహారాలను సద్వినియోగంచేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏసిడిపిఓ విజయలక్ష్మి, సూపర్వైజర్శ్రీదేవి, అంగన్వాడి టీచర్లు ఎం. రాజ్యలక్ష్మి, బి.రాజ్యలక్ష్మి, ఆయాలు పద్మ,సరిత,గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో 1,300 ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు లక్ష్యాన్ని తప్పనిసరిగా సాధించాలి : కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్




**కామారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 4(నినాదం):** జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తరణకు నిర్దేశించిన 1,300 ఎకరాల లక్ష్యాన్ని సంబంధిత శాఖల సమన్వయంతో పూర్తిస్థాయిలో సాధించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ఆయిల్ పామ్ సాగుపై సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగు విస్తరణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. జిల్లాకు కేటాయించిన లక్ష్యాన్ని వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (పీఏసీఎస్) పరస్పర సమన్వయంతో కార్యాచరణ రూపొందించి పూర్తి చేయాలని సూచించారు.రైతులకు ఆయిల్ పామ్ సాగు వల్ల కలిగే ప్రయోజనాలు, ప్రభుత్వ ప్రోత్సాహకాలు, మార్కెటింగ్ సౌకర్యాలు, దీర్ఘకాలిక ఆదాయ అవకాశాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులకు ఆదేశించారు. ప్రతి మండలంలో లక్ష్యాల వారీగా ప్రణాళిక రూపొందించి, అర్హులైన రైతులను గుర్తించి సాగుకు ప్రోత్సహించాలని తెలిపారు.అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యటిస్తూ రైతులకు సాంకేతిక సూచనలు అందించాలని, లక్ష్య సాధనలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు.జిల్లా ఉద్యానవన శాఖ అధికారి, వ్యవసాయ శాఖ అధికారి, సహకార అధికారి, వ్యవసాయ శాఖ అధికారులు, ఉద్యానవన శాఖ అధికారులు, పీఏసీఎస్ కార్యదర్శులు, హిందుస్థాన్ యూనిలీవర్ ప్రతినిధులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఆలయ సంప్రదాయాలను మార్చడం సరికాదు



**తొర్రూరు, నినాదం :** పాలకుర్తి నియోజకవర్గంలో ఉన్న సోమేశ్వర లక్ష్మి నరసింహ స్వామి దేవస్థాన ఆలయ సాంప్రదాయాలను మార్చడం సరికాదని పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ వెనుకదాసు రామచంద్రయ్య శర్మ అన్నారు. మంగళవారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఉన్న హరిహరుల దివ్య క్షేత్రమైన స్వయంభు సోమేశ్వర లక్ష్మీనరసింహ దేవస్థానం దినదిన అభివృద్ధి చెందుతుందని, తెలంగాణ ఆంధ్రప్రదేశ్ కర్ణాటక మహారాష్ట్ర నుంచి వేలాదిమంది భక్తులు స్వామివారిని దర్శించుకుంటున్నారని, శివ కేశవులకు భేదం లేదనేది ఈ క్షేత్రం తెలియజేస్తుందని, మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా మహా శివరాత్రి రోజున శివపార్వతులతో పాటు లక్ష్మీనరసింహస్వామి వారికి కల్యాణ కళ్యాణం జరగడం విశేషమని, ఈ దేవస్థానానికి శివ భక్తులతో పాటు విశ్వక్తులు వారి స్వార్ధ ప్రయోజనాలకు తలయం ఉద్భవించిన నేటి నుంచి ఆచరిస్తున్న వైదిక దీనికి స్మార్త అగమ సంప్రదాయాన్ని కాదని దైవగామ సంప్రదాయంగా మార్చుటకు ప్రయత్నించడం సబబు కాదన్నారు. వైదిక స్మార్త అగమ సంప్రదాయాన్ని కొనసాగించాలని, గతంలో అర్చక ఉద్యోగ నియమకాలకు ఇచ్చిన నోటిఫికేషన్ కొనసాగించాలని డిమాండ్ చేశారు. బోప్పా రాష్ట్ర జనరల్ సెక్రెటరీ వింజమూరు సుధాకర్, తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగు నవీన్ కుమార్ శర్మ, తొర్రూరు, దంతాలపల్లి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ఓలేటి లక్ష్మణాచార్యులు, పోలంపల్లి రమణా శర్మ పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజల

# సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 4 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మొట్టమొదటి శాసనసభ్యులు, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ను నియోజకవర్గంలోని పలు కాలనీలకు చెందిన ప్రజలు షాపూర్‌నగర్‌లోని ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను వివరించారు.ఈ సందర్భంగా కాలనీల్లో అంతర్గత రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి, వీధి దీపాల ఏర్పాటు, కమ్యూనిటీ హాల్ నిర్మాణం తదితర మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన వినతిపత్రాలను ఆయనకు అందజేశారు. పలువురు తమ కుటుంబ శు



భకార్యాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను అందించి, కార్యక్రమాలకు హాజరుకావాలని ఆహ్వానించారు.అప్రజలు వివరించిన సమస్యలను మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి సానుకూలంగా స్పందించారు. అత్యవసరమైన కొన్ని సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోగా, మిగిలిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా పరిష్కరించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయడం నా బాధ్యత. ప్రజా సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధే నా లక్ష్యం" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పలు కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 'జైల్ భరో'ను విజయవంతం చేయండి

**బల్మూర్, ఆగస్టు 4 (నినాదం) :** కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులపై దాడి చేస్తూ, యజమానులకు తొలగించే విధంగా 2005 నవంబర్ 21న నాలుగు లేబర్ కోడ్స్ తీసుకురావడం జరిగిందని వాటిని వ్యతిరేకిస్తూ పాత చట్టాలనే పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 10వ తేదీన జరిగే జైల్ భరో కార్యక్రమాన్ని ఆశా వర్కర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎం శంకర్ నాయక్ కోరారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోర్స్ వలన ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచడం జరిగిందని జీతభత్యాలు అడిగే పరిస్థితి లేదని అడిగినంత తీసుకోవాలనేటటువంటి నిబంధనలు ఉండడం దుర్మార్గమని వాటికి వ్యతిరేకంగానే ఆ చట్టాలు రద్దు అయ్యే వరకు జంజి విద్యార్థుల ఉద్యమము రైతాంగ పోరాట స్ఫూర్తితో కార్మికులు కర్షకులు పెద్ద ఎత్తున ఉద్యమించాలని



అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా చర్చించి కార్మికులకు న్యాయబద్ధంగా ఉండేవిధంగా అందరికి అనుకూ లంగా ఉన్న చట్టాలను రద్దు చేయొద్దన్నారు.

## మేడ్చల్ జిల్లా ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధిగా గండిరాజు యాదవ్



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 4 (నినాదం) :** మేడ్చల్ జిల్లా బీజేపీ ఓ బి సి మోర్చా అధికార ప్రతినిధి గా గండిరాజ్ యాదవ్ ఎంపికైనారు. ఈ సందర్భంగా గండి రాజు యాదవ్ మంగళవారం మేడ్చల్ జిల్లా బీజేపీ అధ్యక్షులు గిరి వర్ధన్ రెడ్డి, మేడ్చల్ జిల్లా బీజేపీ ఓ బి సి మోర్చా అధ్యక్షులు జెకె శేఖర్ యాదవ్ ను , మున్సిపల్ సెల్ కో-కన్వీనర్ రావుల శేషగిరి ని, మహంకాళి హైదరాబాద్ ఇన్‌చార్జ్ నందనం దివాకర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు, ఓ బి సి మోర్చా నాయకులు, కార్యకర్తలు, పలువురు ప్రముఖులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రపంచ ఆదివాసీల దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

**ములకలపల్లి ఆగస్టు 04 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం విజయవంతం చెయ్యాలని ఆదివాసీ గిరిజన సంఘం అధ్యక్షులు కార్యవర్గులు కరపాటి గోపాల రావు, మాజీ జడ్పీటీసీ సున్నం బాబురావు ఆదివాసులకు పిలుపు ఇవ్వడం జరిగింది. మంగళవారం జరిగిన ముఖ్యకార్యకర్తలు సమావేశంలో అధ్యక్షులు కార్యవర్గులు మాట్లాడుతూ... ఆదివాసుల హక్కుల కోసం ఆదివాసుల చట్టాల కోసం జీవో నెంబర్ 3 అమలు చెయ్యటం కోసం పోరాటాలు ఉద్యమాలు చెయ్యాలని, పోడుభూములకు పట్టాలు ఇవ్వాలని, ఇందిరమ్మ గృహాలు ఆదివాసులకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ రైతులకు పట్టదారు పాస్ బుక్ లు, వారసత్వం పట్టాలు ఉచితంగా చేసి ఇవ్వాలని అలాగే తహశీల్దార్ ఆఫీసు లో సరిపడ సిబ్బందిని నియమించాలని భూముల సర్వే నిమిత్తం సర్వేయర్ ను నియమించాలని, చదువుతున్న ఆదివాసీ విద్యార్థులకు సర్టిఫికేట్లు



వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సర్పంచ్ వాడే రాములు, జోగా దుర్గాప్రసాద్, కన్ని కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బోనాల వేడుకలు



**రాజేంద్రనగర్, ఆగస్టు 4 (నినాదం):** జిహెచ్ఎంసి రాజేంద్రనగర్ జోనల్ కార్యాలయంలో మంగళవారం బోనాల జాతర వేడుకలను అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ ప్రాంగణమంతా పండుగ శోభ సంతరించుకుంది.ఈ వేడుకల్లో జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయనతో పాటు డిప్యూటీ కమిషనర్లు, సురేందర్ రెడ్డి, మల్లారెడ్డి, పలువురు అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను కార్యాలయ సిబ్బంది అంతా కలసికట్టుగా జరుపుకోవడం ఆనందదాయకమని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు.కార్యక్రమంలో భాగస్వాములైన ఉద్యోగులు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేస్తూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో , సర్కిల్ ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో

# గంజాయి బ్యాచ్ హల్చల్

-యువతిపై దాడికి యత్నం
-బిగ్గరగా అరవడంతో గంజాయి బ్యాచ్ పరార్

**జమ్మికుంట, ఆగస్టు 4 (నినాదం):** జమ్మికుంట పట్టణంలోని బీసీ బాలుర వసతి సమీపంలో కొంత మంది గుర్తు తెలియని యువకులు గంజాయి సేవించి హల్చల్ సృష్టిం చారు. జమ్మికుంట మున్సిపల్ వాటర్ ట్యాంక్ సమీపంలో ముగ్గు రు గుర్తు తెలియని వ్యక్తులు బ్లూ కలర్ స్కూటీ మీద బాలుర వసతి గృహ సమీపంలో ఉన్న ఓ ఇంటిలో ఉన్న యువతిపై దాడి చేస్తుండడంతో ఆ యువతి బిగ్గరగా అరవడంతో అక్కడి నుండి జారుకున్నారు. విచ్చలవిడిగా రైల్వే స్టేషన్, కేశవాపురం శివారు తో పాటు పలు ప్రాంతాలలో సాయంత్రం వేళ కొంతమంది యువకులు ద్విచక్ర వాహనాలపై వచ్చి చిత్తుగా గంజాయి సేవించి హల్చల్ సృష్టిస్తున్నారు. గతంలో మున్సిపాలిటీలో పనిచేస్తున్న ఓ ఉద్యోగిపై దాడి సంఘ టన మరవకముందే జనావాసాలు ఎక్కువగా ఉన్న ప్రాంతంలో సాయంత్రం వేళ ఓ యువతిపై దాడి చేయడం పట్ల పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పోలీ సులు నిఘా వ్యవస్థను పెంచి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజ లు కోరుతున్నారు.




**అధికారులు అవగాహన కల్పించిన మారని తీరు...**

కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ అలం ఆదేశాల మేరకు హుజరాబాద్ ఏసిపి మాధవి ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన గంజాయి మత్తు పదార్థాలపై అవగాహన కల్పించినప్పటికీ కొంతమంది తీరు మారడం లేదు. పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినప్పటికీ దొంగ చాటుగా గంజాయిని తీసుకుని వచ్చి అభం శుభం తెలియని విద్యార్థులకు యువకులకు అమ్ముతూ వారి జీవితాలను నాశనం చేస్తున్నారు. రాత్రి సమయంలో పోలీసులు గస్తీ పెంచి ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటేనే గంజాయి బ్యాచ్ ముఠాకు భయం పడుతుందని పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## లంగ్డాపూర్‌లో తల్లిపాల వారోత్సవాలు

**బోధన్ ప్రతినిధి, ఆగస్టు 4:(నినాదం):** మండలంలోని లంగ్డాపూర్ అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా



సర్పంచ్ శోభారాణి గర్భిణీలు, తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. శిశువు జన్మించిన గంటలోపే తల్లిపాలు పట్టించాలని, దీంతో వ్యాధి నిరోధక శక్తి పెరగడంతోపాటు అంటువ్యాధులనుంచి రక్షణ లభిస్తుందని తెలిపారు. అనంతరం గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఏఎన్ఎం స్వరూపరాణి, ఆశా కార్యకర్త అక్కమ్మ, వార్డు సభ్యులు పద్మాకర్, పద్మ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో నిర్మించిన ప్రాజెక్టులతో రైతులకు ఎంతో మేలు

-బీఆర్ఎస్ ప్రభుత్వంలో కట్టిన ప్రాజెక్టులు కమిషన్‌ల కోసం...

జగిత్యాల, ఆగస్టు 4: కాంగ్రెస్ ప్రభుత్వంలో కట్టిన ప్రాజెక్టులు రైతులకు ఎంతో మేలు చేస్తున్నాయని బీఆర్ఎస్ ప్రభుత్వంలో కట్టిన ప్రాజెక్టులు కేవలం కమిషన్‌ల కోసమే కట్టారని జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ సంఘనబట్ల దినేష్ శర్మ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు లు అన్నారు. ఇటీవల బిఆర్ఎస్ నాయకులు మేడారం కోటి లింగాలను ప్రాజెక్టులను సందర్శించి కాలేశ్వరం ప్రాజెక్టు రివర్స్ పంపింగ్ ద్వారానే మేడారం కోటిలిం గాల ప్రాజెక్టులో నీరు నిల్వ ఉన్నాయని మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో



నిర్మించిన ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారానే మేడారం కోటిలింగాల మిడ్ మానేరుకు రివర్స్ పంపింగ్ ద్వారా నీటి సరఫరా జరుగుతుందన్నారు. గతంలో కొంతమంది ఎమ్మెల్యేలు మంత్రులు మిడ్ మానేరులో సందర్శించి అక్కడ క్రికెట్ ఆడారు కదా మరి ఇప్పుడు మిడ్ మానేరులో ఒకసారి క్రికెట్ ఆడి చూపించండి అని కోరారు. ఎండాకాలంలో నీరు లేని సమయంలో వెళ్లి క్రికెట్ ఆడటం కాదు మీరు ఇప్పుడు ఒకసారి ఆడి చూపిస్తే చూడాలని ఉందన్నారు కాంగ్రెస్ పార్టీపై ప్రతిక్షణం అవాక్కులు చేవాక్కులు మాట్లాడడం కాదు మీకు నిజంగా ప్రజలపై రైతులపై విశ్వాసం ఉంటే ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలి తప్ప లేనిపోని అపోహలతో ప్రజలను తప్పుదోవ పట్టించదని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు కూడా ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసమే కృషి చేస్తుందన్నారు. రైతు సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ సంగనభట్ల దినేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు కృష్ణారావు, కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్, మెట్పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్,మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కొంతం రాజం, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, వివిధ వివిధ గ్రామాల సర్పంచులు, పలువురు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం


## యాదిరెడ్డిపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి

### బిఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కొంగరి రామకృష్ణ



**తాడూరు మండలం ఆగస్టు 4 (నినాదం) :** నాగర్ కర్నూల్ జిల్లా తాడూరు మండలం యాదిరెడ్డిపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని బి ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కొంగరి రామకృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం బస్ డిపో ముందు బైఠాయించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ. యాదిరెడ్డిపల్లి గ్రామం నుంచి సుమారు 30 మంది విద్యార్థులు ప్రతిరోజు ఉదయం, సాయంత్రం నడుచుకుంటూ పాఠశాలకు వెళు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలం కావడంతో విద్యార్థులు వర్షంలో తడుచుకుంటూ వెళ్లాల్సి వస్తుందని సాయంత్రం వేళల్లో రోడ్ల పై విష పురుగులు కనిపిస్తున్నాయని భయాందోళనకు గురవుతున్నారని అన్నారు. గ్రామానికి బస్సు సౌకర్యాన్ని కల్పించాలని బస్సు సౌకర్యం కల్పిస్తే మరింత మంది విద్యార్థులు పాఠశాలలో ప్రవేశం పొందే అవకాశం ఉందని పాఠశాలకు వెళ్లేందుకు సరైన సదుపాయం లేనందున విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని అన్నారు. అనంతరం డిపో మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తాడూరు మండల నాయకులు జన్ను ఆంజనేయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అకౌంట్స్ డిపార్ట్మెంట్ సర్వీస్ రూల్స్‌కు సహకరించిన శ్రీనివాసరావుకి కృతజ్ఞతలు



**ఖమ్మం, ఆగస్టు 04(నినాదం ):** ట్రెజరీస్ అండ్ అకౌంట్స్ డిపార్ట్మెంట్ లో దీర్ఘకాలంగాపెండింగ్లో ఉన్న సర్వీసెస్ రూల్స్ కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉప ముఖ్యమంత్రి ఫైనాన్సు మినిస్టర్ భట్టి విక్రమార్క మల్లు ని పలుమార్లు కలిసి రిప్రజెంటేషన్ ఇచ్చి ఆమోదింప చేయడంలో జీవో రావడంలో నిరంతరం కృషి చేసిన గౌరవ ౧+ూ రాష్ట్ర అధ్యక్షులు మరియు+జుజీూజ రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి శ్యామ్ ని టీజీవో ఖమ్మం జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి ఆధ్వర్యంలో, ట్రెజరీస్ అండ్ అకౌంట్స్ గెజిటెడ్ సర్వీస్ అసోసియేషన్ అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రీనివాస రావు ట్రెజరీస్ అండ్ అకౌంట్స్ నాన్ గెజిటెడ్ సర్వీసెస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఉదయభాస్కర్ గారు మరియు వారి కార్యవర్గ సభ్యులు కలిసి కృతజ్ఞతలు తెలియజేసి ఘనంగా సన్మానించడం జరిగింది జరిగింది. ఈ సందర్భంగా డిపార్ట్మెంట్లో వివిధ కేటగిరీలలో ప్రమోషన్స్ ఇచ్చే విధంగా కృషి చేయమని అదే విధంగా ఫారిన్ సర్వీస్ పోస్టులు లలో ప్రమోషన్స్ వచ్చే విధంగా కృషి చేయమన ఏలూరు శ్రీనివాసరావు ని ట్రెజరీ అండ్ అకౌంట్స్ యూనియన్ బాధ్యులు కోరనైనది దానికి వారు సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, ఎన్వి కృష్ణారావు, ఏ టి ఓ ప్రసన్న కుమార్, మహబూబాబాద్ టీజీవో జిల్లా అధ్యక్షులు ఎస్.కె రఫీ, హజార్ షరీఫ్, అన్వర్ హుస్సేన్, జ్యోతిరావు, సదానందం, రాజగోపాల చారి, రవీంద్ర గౌడ్, శిరీష, లావణ్య, ఉదయ భాస్కర్, రాధా, బాలు , వినయ్, మహేష్, పర్వేజ్, ట్రెజరీ అకౌంట్స్ గెజిటెడ్ సర్వీసెస్ అసోసియేషన్ బాధ్యులు, నాన్ గెజిటెడ్ సర్వీసెస్ అసోసియేషన్ బాధ్యులు, వివిధ జిల్లాల నుండి వచ్చిన సబ్ ట్రెజరీ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు శిశువుకు సంపూర్ణ పోషకాహారం


### -సిడిపిఓ నందిని



**బోధన్ ప్రతినిధి, ఆగస్టు 4:(నినాదం):** తల్లిపాలు శిశువుకు సంపూర్ణ పోషకాహారమని బోధన్ సిడిపిఓ నందిని అన్నారు. బోధన్ మండలం లోని బెల్లాల్ గ్రామ అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిడిపిఓ గర్భిణీలు, తల్లులకు తల్లిపాల ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. శిశువు జన్మించిన గంటలోపే తల్లిపాలు పట్టించాలని సూచించారు. తొలి ఆరు నెలల వరకు తల్లిపాలు ఇవ్వడం ద్వారా చిన్నారులకు సంపూర్ణ పోషకాహారం అందడంతోపాటు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. తల్లిపాలు శిశు వు శారీరక, మానసిక ఎదుగుదలకు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నా రు. అనంతరం గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ అన్నపూర్ణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ గోపి లక్ష్మి, ఏఎన్ఎం సంధ్య, అంగన్వాడి టీచర్ సాయమ్మ, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## వీబీజీ రాంజీ ఉద్యోగుల పెన్‌డౌన్, షట్‌డౌన్

### -మండల ఏపీవో మల్లికార్జున్ విబిజి రాంజీ సిబ్బంది



**బిజినపల్లి, ఆగస్టు 4 (నినాదం) :** తమకు తక్షణమే పే స్కేల్ అమలు చేయాలనే ప్రధాన డిమాండ్‌తో బిజినపల్లి వి.బి.జి. రాంజీ (ఎదీ+ ఞుఎఱు) ఉద్యోగులు మంగళవారం నిరసన బాట పట్టారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, విధులు బహిష్కరిస్తూ 'పెన్‌డౌన్, షట్‌డౌన్' కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నాయకులు మాట్లాడుతూ... తమకు వెంటనే పే స్కేల్ వర్తింపజేయాలని, సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న తమ ఇతర సమస్యలను కూడా త్వరితగతిన పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పే స్కేల్ రాక ఉద్యోగులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలని కోరారు. మండల ఉద్యోగులు, ఏపీఓ మల్లికార్జున్, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ రామ్మోహన్ రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్లు ప్రవీణ్ కుమార్, రమేష్, ఏసీఓ పాల్గొన్నారు.

# మంత్రి రాజనర్సింహను కలిసిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



**మునుగోడు, ఆగస్టు 4 (నినాదం) :** మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా సబ్ సెంటర్లు పీహెచ్సీలు సిహెచ్సిలు ఏరియా ఆసుపత్రులను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి అవసరమయ్యే మౌలిక సదుపాయాలు, సిబ్బంది, సాంకేతిక పరికరాలు, కావలసిన నిధులకు సంబంధించిన వివరాలతో పాటు చేయాల్సిన అభివృద్ధి పై మంగళవారం హైదరాబాదులోని సెక్రటేరియట్లో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహతో పాటు ఆ శాఖ ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఈ సమావేశంలో మునుగోడు, నాంపల్లి, పిహెచ్సిల ఆధునీకరణతోపాటు 30 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయడం, మర్రిగూడ సిహెచ్సి ని 30 పడకల నుండి 50 పడకలకు పెంచడం సిబ్బంది నియామకం సాంకేతిక పరికరాల కల్పన పోస్టుమార్టం ఎగ్జామిన్ రూమ్,, చండూరు రెవిన్యూ కేంద్రంలో వంద పడకలతో ఏరియా ఆసుపత్రి మంజూరు నిర్మాణం, గట్టుపల్ పిహెచ్సికి సిబ్బంది నియామకం సాంకేతిక పరికరాల కల్పన, జాతీయ రహదారి 65 పై ప్రమాదాలు జరిగినప్పుడు గోల్డెన్ హావర్లో హైదరాబాదు తీసుకెళ్లలేకపోతున్నారని ఈలోపే చాలామంది మరణిస్తున్నారని.. చౌటుప్పల్ ప్రాంతంలో అత్యవసర చికిత్స కోసం ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు,, ట్రామా కేర్ సెంటర్ తో పాటు చౌటుప్పల్లో వంద పడకల ఏరియా ఆసుపత్రి ఆధునీక రణ సాంకేతిక పరికరాల కల్పన తో అభివృద్ధి చేయాలని కోరారు. ప్రస్తుతం గ్రామాలలో నిర్మించే ప్రాథమిక ఉప ఆరోగ్య కేంద్రాల బడ్జెట్ మారుతున్న పరిస్థితులు, పెరుగుతున్న ధరలు, అభివృద్ధి చెందిన సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా సరిపోవడం లేదని ,సబ్ సెంటర్లతో పాటు పిహెచ్సిలు సిహెచ్సీ లు, ఏరియా ఆసుపత్రుల బడ్జెట్ పెంపు విషయం పై కూడా చర్చించారు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి. ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధి చేయాలనీ చెప్పిన విషయాలన్నింటిని మంత్రి దామోదర రాజనర్సింహ నోట్ చేసుకొని మునుగోడు నియోజకవర్గంలో ప్రభుత్వ ఆస్పత్రుల అభివృద్ధికి హామీ ఇచ్చారు..వెంటనే వారం రోజుల్లో మునుగోడు నియోజకవర్గ ప్రభుత్వ ఆసుప త్రుల అభివృద్ధికి సంబంధించిన నివేదిక తీసుకోవాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులను ఆదేశిం చారు. చౌటుప్పల్ ఏరియా హాస్పిటల్ నిర్మాణ పనులను ఈ నెల చివరికల్లా పూర్తి చేయాలని, సెప్టెంబర్‌లో హాస్పిటల్ ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని అధికారులను, ఆదేశించారు.మునుగోడు నియోజకవర్గంలోని ప్రభుత్వ హాస్పిటళ్ల అభివృద్ధి, ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను మంత్రి దామోదర రాజనర్సింహ సమీక్షించారు. చౌటుప్పల్‌లో మదర్ అండ్ చైల్డ్ హెల్త్ సెంటర్,,ట్రామా కేర్ సెంటర్లను అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి వెల్లడించారు.నియోజకవర్గంలోని హాస్పిటళ్ల అన్నింటినీ పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు.ఈ సమావేశంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తో పాటు ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, డాక్టర్ క్రిస్టినా, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్, డాక్టర్ సంగీత సత్యనారాయణ, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్, డాక్టర్ వాణి, పబ్లిక్ హెల్త్ డైరెక్టర్, డాక్టర్ రవిందర్ నాయక్, నల్గొండ జిల్లా డీఎంహెచ్, డాక్టర్ రాహుల్, డి సి హెచ్ మాతృ నాయక్, యాదాద్రి భువనగిరి జిల్లా డి ఎం హెచ్ ఓ మనోహర్, డి సి హెచ్ సూర్య శ్రీ లు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి

### -ఇన్‌స్పెక్టర్ ఎ. సీతయ్య



**రాజేంద్రనగర్, ఆగస్టు 4 (నినాదం):** చింతల్ మెట్ ఎక్స్ రోడ్‌లోని గౌతమ్ మోడల్ స్కూల్ లో మంగళవారం రాజేంద్రనగర్ సబ్ డివిజన్, అత్తాపూర్ పోలీసుల ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అత్తాపూర్ సీఐ ఎ. సీతయ్య ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు, ఉపాధ్యాయులకు సైబర్ నేరాల పట్ల, వాటి నివారణ మార్గాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... డిజిటల్ యుగంలో సాంకేతికతతో ఎన్ని ఉపయోగాలు ఉన్నాయో, సరైన అవగాహన లేకపోతే అంతే ప్రమాదాలు ఉన్నాయని హెచ్చరించారు. అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే ఆఫర్లను నమ్మి మోసపోవద్దని సూచించారు. ఓటీపీ మోసాలు ఎట్టి పరిస్థితుల్లోనూ బ్యాంకు వివరాలు, ఓటీపీలను ఎవరితోనూ పంచుకోవద్దు. డిజిటల్ అరెస్ట్ పేరుతో బెదిరించే వారి పట్ల భయపడకూడదని, లోన్ యాప్‌ల వేధింపులకు గురికాకూడదని పేర్కొన్నారు. ఆన్‌లైన్ మోసాలు: పార్ట్ టైమ్ జాబ్ ఫ్రాడ్, ఐపీఎల్/ఇన్వెస్ట్‌మెంట్ మోసాలు, క్రెడిట్ కార్డ్ ఫ్రాడ్స్, ఆధార్-పాన్ కార్డ్ దుర్వినియోగం, అనుమానాస్పద ఏపీకే ఫైల్స్ డౌన్‌లోడ్ చేసుకోవడం వల్ల జరిగే నష్టాలను వివరించారు. ఏదైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేయాలని లేదా ఎఎవతీఎతీఅవ.ఛ్రశీజ.అఅ లో ఫిర్యాదు చేయాలని కోరారు. ఆన్‌లైన్ మోసాల పట్ల విద్యార్థులు 'సైబర్ వారియర్స్'గా మారి ఇతరులకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జయరాజ్, సైబర్ వారియర్లు, పి.వి. 1 సిబ్బంది, పాఠశాల యాజమాన్యం విద్యార్థులు పాల్గొన్నారు.

## భూముల రీసర్వేపై అవగాహన గ్రామసభలు



**కాటారం, ఆగస్టు 04( నినాదం):** మండలంలోని కాటారం, నల్లగుంట రెవెన్యూ గ్రామాలకు సంబంధించి కాటారం గ్రామపంచాయతీ కార్యాలయంలో, నస్తూర్‌పల్లి రెవెన్యూ గ్రామానికి సంబంధించి నస్తూర్‌పల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం భూముల రీసర్వేపై అవగాహన గ్రామసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు కాటారం ఆర్డీవో రవీందర్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, తహసిల్దార్ నాగరాజు హాజరై రీసర్వే ప్రక్రియ, భూ సరిహద్దుల నిర్ధారణ, రైతులు పాటించాల్సిన అంశాలపై వివరించారు. రీసర్వే ప్రక్రియలో ప్రతి రైతు సహకరించి, అవసరమైన పత్రాలతో అధికారులు సూచించిన విధంగా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాటారం డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్, ఆర్ఐ, జిపిఓ, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సంబంధిత గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, రైతులు పాల్గొన్నారు.

## విద్య వైద్యం పై ప్రత్యేక దృష్టి

### -1258 ఉచిత వైద్య శిబిరాలు

### -టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీనుబాబు



**మహాదేవపూర్ ఆగస్టు4,(నినాదం):** విద్య వైద్యం పై మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక దృష్టి సారించి లక్షలాది మంది యువత, ప్రజలకు వివిధ రకాల సహాయ సహకారాలు అందిస్తున్నారని రాష్ట్ర పీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు అన్నారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన క్యాన్సర్ వైద్య శిబిరానికి ఆయన హాజరయ్యారు ఈ సందర్భంగా శిబిరంలో అందుతున్న సేవలను పరిశీలించారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యతో పేదరికాన్ని జయించి ఉన్నతంగా ఎదగవచ్చని అన్నారు. ఈ క్రమంలో మంథని నియోజకవర్గాన్ని విద్యావంతుల నియోజక వర్గ ఏర్పాటుతో పాటు వైద్య పరంగా క్యాన్సర్ ఫ్రీ గా మార్చడానికి తన అత్తగారైన సువర్ణ వనమాల జ్ఞాపకార్థం క్యాన్సర్ శిబిరం నిర్వహిస్తున్నామని అన్నారు. మంథని ప్రజలకు రుణపడి ఉంటామని మంథని నియోజక వర్గ ప్రజలకు ఎంతచేసినా తక్కువే అని అన్నారు. ఇప్పటి వరకు 1258 వైద్య శిబిరాలు నిర్వహించామని 25750 క్యాటరాక్ట్ ఆపరేషను, 40వేల మందికి ఇంటర్నేషనల్ స్టాండ్ కళ్లద్దాలు అందించామని, 8వేల అమ్మాయిలకు అవసరమైన టెస్టులు, 40క్యాన్సర్ క్యాంపులు, 25 డెంటల్ క్యాంపులు 2 వేల మంది పిల్లలకు గుండె సంబంధిత వైద్య పరీక్షలు చేయించామని ఇలాంటి కార్యక్రమాలు ఏ నియోజకవర్గంలో జరగలేదని ఇది రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తుంటే వివిధ నియోజక వర్గాల్లో ఇలాగే తాము కూడా నిర్వహించాలనే ఆలోచనతో ఆయా ప్రాంతాలకు సంబంధించిననాయకుల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడంతో చాలా మంది ప్రజలకు వైద్యం అందుతుందని అన్నారు. ఇదే కాక మంథని నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధ పడుతున్న రోగులకు ముఖ్యమంత్రి సహాయ నిధి అందిస్తున్నామని అన్నారు.

# ఘనంగా తల్లిపాల వారోత్సవాలు




**చింతపల్లి, ఆగస్టు 4 (నినాదం):** మండలంలోని నసర్లపల్లి, కుర్మేడు గ్రామాల్లో మంగళవారం తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. నసర్లపల్లి గ్రామంలోని మూడవ అంగన్వాడీ కేంద్రం, కుర్మేడు గ్రామంలోని మొదటి అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గర్భిణులు, బాలింతలు, చిన్నారుల తల్లులు పాల్గొని తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన పొందారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సీడీపీఓ సక్కుబాయి మాట్లాడుతూ పుట్టిన వెంటనే శిశువుకు తొలి గంటలోనే తల్లిపాలు ఇవ్వడం వల్ల చిన్నారికి సంపూర్ణ పోషకాహారం అందడంతో పాటు రోగనిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. పుట్టిన తొలి ఆరు నెలల వరకు చిన్నారికి తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, నీరు లేదా ఇతర ఆహార పదార్థాలు ఇవ్వకూడదని సూచించారు. అనంతరం వయస్సుకు అనుగుణంగా పౌష్టికాహారంతో పాటు రెండేళ్లు లేదా అంతకంటే ఎక్కువ కాలం తల్లిపాలను కొనసాగించాలని అన్నారు. తల్లిపాలు శిశువు శారీరక, మానసిక ఎదుగుదలకు ఎంతో దోహదపడటమే కాకుండా, తల్లుల ఆరోగ్య పరిరక్షణకూఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం తల్లిపాల ప్రాముఖ్యతను గుర్తించి బాలింతలను ప్రోత్సహించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు అంజమ్మ, ప్రసన్న లక్ష్మి, అంగన్వాడీ ఉపాధ్యాయులు డి. భారతి, వడ్లకొండ యాదమ్మ, వెంకటమ్మ, దురేషా తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి జిల్లాలో ప్రతి ఎకరానికి సీతారామ జలాలు అందించాలి




**కొత్తగూడెం, ఆగస్టు 4(నినాదం):** సీతారామ ప్రాజెక్టు ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ప్రతి ఎకరానికి సాగునీరు అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొత్తగూడెంలోని తాటిపల్లి రెసిడెన్సీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జిల్లాలో 7.80 లక్షల ఎకరాల ఆయకట్టు ఉండగా ప్రస్తుతం కేవలం 2.40 లక్షల ఎకరాలకే నీరు అందుతోందని తెలిపారు. గ్రావిటీ కాలువల నిర్మాణంతో నిర్వాసితులు నష్టపోయినా పూర్తి స్థాయిలో సాగునీరు అందకపోవడం బాధాకరమన్నారు. ఇల్లందు, పినపాక, అశ్వారావుపేట, కొత్తగూడెం, భద్రాచలం నియోజకవర్గాల్లోని చెరువులను నింపేలా ఆయకట్టు విస్తరించాలని కోరారు. నిత్యావసర వస్తువులు, పెట్రోల్ ధరలను నియంత్రించాలని, పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధ హామీ కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక చట్టాల మార్పులను రద్దు చేసి, విద్య, ఉపాధిని రాజ్యాంగబద్ధ హక్కులుగా గుర్తించాలని అన్నారు. జిల్లాలో మిగిలిన 73 వేల ఎకరాల పోడు భూములకు వెంటనే పట్టాలు ఇవ్వాలని, కేటీపీఎస్ సమీపంలో కొత్త ప్లాంటు ఏర్పాటు చేయాలని, భద్రాచలం సమీపంలోని ఐదు గ్రామ పంచాయతీలను తెలంగాణలో విలీనం చేయాలని కోరారు. దేశవ్యాప్తంగా "బద్లావ్ జరూరీ హై" నినాదంతో ఆగస్టు 6 నుంచి 14 వరకు సీపీఐ ఆధ్వర్యంలో ప్రజాచైతన్య యాత్రలు నిర్వహిస్తామని, భద్రాద్రి జిల్లాలో ఏడూళ్ల బయ్యారం నుంచి అశ్వారావుపేట వరకు అన్ని మండలాలు, గ్రామాలను కలుపుతూ యాత్రలు చేపడతామని తెలిపారు. అలాగే సెప్టెంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, రాష్ట్ర సమితి సభ్యులు నరాటి ప్రసాద్, సలిగంటి శ్రీనివాస్, మేయర్ మూడ్ గణేష్, జిల్లా నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, వి. పూర్ణచందర్ రావు, కందుల భాస్కర్, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి పాల్గొన్నారు.

# వరంగల్, హనుమకొండ బస్టాండ్లలో ఎండీ నాగిరెడ్డి తనిఖీలు



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 4 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ( టి జి ఎస్ ఆర్ టి సి ) వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ వై. నాగిరెడ్డి వరంగల్, హనుమకొండ ప్రధాన బస్టాండ్లు, హనుమకొండ డిపోలో మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ప్రయాణికులకు అందుతున్న సేవలు, డిపో నిర్వహణ, మౌలిక సదుపాయాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వరంగల్ నగర ప్రజా రవాణాను మరింత బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వ( పీఎం ఈ బస్సు సేవా ) పథకం కింద మరో 100 కొత్త ఎలక్ట్రిక్ బస్సులను త్వరలో అందుబాటు లోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం వరం గల్ రీజియన్‌లో 112 ఎలక్ట్రిక్ బస్సులు విజయవం తంగా నడుస్తున్నాయని తెలిపారు. బస్టాండ్లలో పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం, మహిళా ప్రయాణికుల భద్రత, వెయిటింగ్ హాళ్ల నిర్వహణ, బస్సుల సమయపాలనపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం రీజినల్ మేనేజర్, డిపో మేనేజర్లు, డ్రైవర్లు, కండక్టర్లతో సమావేశమైన నాగిరెడ్డి బస్సు రూట్లు, ఆక్యుపెన్సీ నిష్పత్తి, ఉద్యోగుల సమస్యలపై సమీక్ష నిర్వహిం చారు. ఆర్టీసీపై ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ సురక్షితమైన, నాణ్యమైన ప్రయాణాన్ని అందించడమే సంస్థ ప్రధాన ధ్యేయమని ఎండీ నాగిరెడ్డి స్పష్టం చేశారు. ప్రయాణికులకు సేవలందించడంలో ఎలాంటి అలసత్వాన్ని సహించబోమని, ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. రాష్ట్రవ్యా ప్తంగా ప్రతిరోజూ 9 వేలకుపైగా బస్సుల ద్వారా సుమారు 60 లక్షల మంది ప్రయాణికులకు ఆర్టీసీ సేవలు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. రానున్న రోజుల్లో వరంగల్ ఉమ్మడి జిల్లాలో ప్రజా రవాణా సేవలను మరింత ఆధునీకరించి, ప్రయాణికులకు సురక్షితమైన, వేగవంతమైన, నాణ్యమైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం. రాజశేఖర్, చీఫ్ సివిల్ ఇంజినీర్ కవిత, వరంగల్ రీజినల్ మేనేజర్ భవానీ ప్రసాద్‌తో పాటు ఆర్టీసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం


## అల్ఫోర్స్ విద్యార్థులకు అథ్లెటిక్స్‌లో బంగారు పతకాల పంట

### -విద్యార్థులను అభినందించిన, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి



**కరీంనగర్, ఆగస్టు 4(నినాదం):** కరీంనగర్ ప్రాంతీయ క్రీడా పాఠశాలలో నిర్వహించిన తొలి కిడ్స్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో అల్ఫోర్స్ ఈ-టెక్నో పాఠశాల విద్యార్థులు అత్యధిక బంగారు పతకాలతో ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కొత్తపల్లిలోని పాఠశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి విజేతలను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అథ్లెటిక్స్ ప్రతి క్రీడకు మూలాధారమని, విద్యార్థుల్లో వేగం, బలం, ఓర్పు, చురుకుదనం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. పాఠశాల స్థాయి నుంచే అథ్లెటిక్స్‌కు ప్రోత్సాహం అందిస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తీర్చిదిద్దవచ్చని పేర్కొన్నారు. పోటీల్లో ఓ. ఆశ్రిత (60 మీటర్ల పరుగు), ఫైజాన్ (60 మీటర్లు, 400 మీటర్ల పరుగు), ఆరుష్ (స్టాండింగ్ లాంగ్ జంప్) బంగారు పతకాలు సాధించగా, సాకిబ్, మాన్విత, సిద్ధాంత్ రజత పతకాలు, ప్రణ్య, ప్రిధన్ కాంస్య పతకాలు గెలుచుకున్నారు. బంగారు పతక విజేతలు ఈ నెల 7న హనుమకొండలోని జె.ఎన్. స్టేడియంలో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొననున్నారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని, వారు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం విజేతలను పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు మానుకోవాలి

### -కేంద్ర మంత్రి హోదాకు తగ్గట్టుగా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని బండి సంజయ్‌కు సూచన

### -జిల్లా కాంగ్రెస్ చైర్మన్ మహమ్మద్ తాజొద్దీన్



**కరీంనగర్, ఆగస్టు 4(నినాదం):** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఇటీవల చేసిన వ్యాఖ్యలను జిల్లా కాంగ్రెస్ చైర్మన్ మహమ్మద్ తాజొద్దీన్ తీవ్రంగా ఖండించారు. కేంద్ర మంత్రి హోదాలో ఉన్న వ్యక్తి మతాల మధ్య విభేదాలు సృష్టించేలా కాకుండా బాధ్యతాయుతంగా మాట్లాడాలని సూచించారు. హైదరాబాద్‌లో బోనాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నిధుల కేటాయింపుపై బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు ప్రజల్లో అపోహలు కలిగించే విధంగా ఉన్నాయని ఆయన అన్నారు. మతపరమైన అంశాలను రాజకీయాలకు ముడిపెట్టడం సమాజానికి మంచిది కాదని పేర్కొన్నారు. హిందువులు, ముస్లింలు ఎన్నో ఏళ్లుగా సోదరభావంతో కలిసి జీవిస్తున్నారని, వారి మధ్య విభేదాలు సృష్టించే ప్రయత్నాలు చేయడం తగదన్నారు. ప్రజలను మతం, కులం పేరుతో విభజించే రాజకీయాల కంటే అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని సూచించారు. ప్రజలు మంచి పాలన, అభివృద్ధిని ఆధారంగా చేసుకుని నాయకులను ఆదరిస్తారని, విద్వేషపూరిత వ్యాఖ్యలు సమాజానికి మేలు చేయవని తాజొద్దీన్ పేర్కొన్నారు.

## మౌలిక వసతులు పూర్తయ్యాకే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ చేయాలి

### -డిప్యూటీ మేయర్, యాదగిరి సునీల్ రావు



**కరీంనగర్, ఆగస్టు 4(నినాదం):** కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని చింతకుంటలో నిర్మాణంలో ఉన్న 668 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు పరిశీలించారు. పేదలకు ఇళ్లు అందించాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని స్వాగతిస్తున్నప్పటికీ, అన్ని మౌలిక వసతులు పూర్తిచేసిన తర్వాతే లబ్ధిదారులకు ఇళ్లను కేటాయించాలని ఆయన కోరారు. ఇళ్ల సముదాయాల్లో రహదారులు, మురుగునీటి వ్యవస్థ, తాగునీరు, విద్యుత్, వీధిదీపాలు, లిఫ్టులు వంటి సదుపాయాలను పూర్తిస్థాయిలో కల్పించాలని సూచించారు. మౌలిక వసతుల పనులు పూర్తిచేయడానికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రూ.20 నుంచి రూ.25 కోట్ల నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి బ్లాక్‌లో 84 ఫ్లాట్లు ఉన్న నేపథ్యంలో ఒక్క లిఫ్ట్ సరిపోదని, తప్పనిసరిగా రెండు లిఫ్టులు ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే లిఫ్టులు, భవనాల నిర్వహణ కోసం ప్రభుత్వం లేదా నగరపాలక సంస్థ ప్రత్యేక కార్పస్ నిధి ఏర్పాటు చేసి, కనీసం ఐదేళ్ల పాటు నిర్వహణ బాధ్యతలు చూసేం దుకు ప్రత్యేక అధికారిని నియమించాలని కోరారు. హైదరాబాద్‌లో అమలు చేస్తు న్న అపార్ట్‌మెంట్ విధానాన్ని కరీంనగర్‌లోనూ అమలు చేసి, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న 30 వేల నుంచి 40 వేల మంది అర్హులకు ప్రభుత్వ స్థలాల్లో బహుళ అంతస్తుల గృహాలను నిర్మించి ఇవ్వాలన్నారు.

## దళితుల పేరుతో రాజకీయాలు మానాలి

### -స్థానిక దళితుల డిమాండ్



**కొత్తగూడెం, ఆగస్టు 4(నినాదం):** దళితుల పేరుతో రాజకీయాలు చేయడం మానేసి, వారి సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేయాలని కొత్తగూడెం నియోజకవర్గంలోని స్థానిక దళితులు డిమాండ్ చేశారు. పాత కొత్తగూడెం 11వ డివిజన్ సీపీఐ పార్టీ డివిజన్ కార్యదర్శి కుంపటి నాగరాజు మాదిగ మాట్లాడుతూ, చర్మకా రుల ఇళ్ల స్థలాలు, లిడ్‌క్యాప్ పథకాల పేరుతో ఎన్నో ఏళ్లుగా హామీలు ఇస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. అధికారంలో ఉన్నప్పుడు దళితుల సమస్యలను పట్టించుకోని కొందరు నాయకులు, ఇప్పుడు పార్టీలు మారి అదే అంశాలతో రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. రోడ్ల పక్కన చెప్పులు కుట్టుకుంటూ జీవనం సాగిస్తున్న నిజమైన చర్మకారుల సమస్యలను పరిష్కరించ కుండా, శిక్షణ పొందిన వారందరినీ చర్మకారుల పేరుతో చూపిస్తూ ప్రజలను తమ వెంట తిప్పుకునే ప్రయత్నం జరుగుతోందని అన్నారు. నిజంగా దళితుల అభ్యున్నతే లక్ష్యమైతే రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ప్రతి దళిత విద్యార్థికి అంబేద్కర్ అభ్యాసం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ఇందుకోసం రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. అలాగే పాత కొత్తగూడెం ఎస్సీ కాలనీలో ఇందిరమ్మ ఇళ్లకు మంజూరు అయినప్పటికీ, ఇప్పటి వరకు మొదటి బిల్లులు విడుదల కాలేదని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేశారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### -కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**కామారెడ్డిప్రతినిధి, ఆగస్టు 4(నినాదం)**
జిల్లాలో కొనసాగుతున్న భారీ వర్షాల పరిస్థితుల దృష్ట్యా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ రాజేష్ చంద్ర ఆధ్వర్యంలో సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలోని వర్షాల పరిస్థితి, చెరువులు, వాగులు, రహదారులు, వంతెనలు, పాత భవనాలు, లోతట్టు ప్రాంతాల పరిస్థితిని సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని చెరువులు, వాగులు, కాలువలు, నీటి ప్రవాహాల వద్దకు ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ వెళ్లరాదని సూచించారు. ముఖ్యంగా యువత, పిల్లలు సెల్ఫీలు తీసుకోవడం, ఈత కొట్టడం లేదా ఉధృతంగా ప్రవహిస్తున్న నీటిని దాటేందుకు ప్రయత్నించడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను అప్రమత్తంగా ఉంచి, ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లకుండా పర్యవేక్షించాలని కోరారు. భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న లింగంపేట మండలం లింగంపల్లి గ్రామ సమీపంలోని కేకేవై రహదారిపై కిలోమీటర్ 121/2-4 వద్ద చేపట్టిన పునరుద్ధరణ పనులు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. సంబంధిత శాఖలు యుద్ధ ప్రాతిపదికన చర్యలు



చేపట్టడంతో ఆ మార్గంలో రాకపోకలు పునరుద్ధరించబడినట్లు పేర్కొన్నారు. జిల్లాలోని చెరువుల కట్టలు, వంతెనలు, కల్వర్టులు, రహదారులు, పాత భవనాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా ప్రమాదకర పరిస్థితులు తలెత్తిన వెంటనే రక్షణ చర్యలు చేపట్టి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద చెరువు పూర్తిస్థాయిలో నిండి పొంగిపొర్లుతున్నందున, చెరువు పరివాహక ప్రాంతాలతో పాటు జీఆర్ కాలనీ ప్రజలు మరియు సమీప వార్డుల నివాసితులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అవసరం లేకుండా చెరువు పరిసర ప్రాంతాలకు వెళ్లవద్దని, అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. జిల్లాలో వర్షాల కారణంగా జరిగిన నష్టాలను కూడా సమీక్షించారు. ఇప్పటివరకు మొత్తం 171 గృహాలు దెబ్బతినగా, వాటిలో 167 గృహాలు పాక్షికంగా, 4 గృహాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. అదేవిధంగా 4 చెరువులు దెబ్బతినగా, 32 రహదారులు వివిధ ప్రాంతాల్లో దెబ్బతిన్నట్లు అధికారులు నివేదించారు. నష్టపరిహార అంచనా, పునరుద్ధరణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే జిల్లా యంత్రాంగానికి సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వై. గిరి, డిప్యూటీ శిక్షణ కలెక్టర్ రవితేజ, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. మోహన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ పర్వతాలు, ఆర్ అండ్ బి ఈఈ రమేష్‌తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## నలంద పాఠశాలలో ముందస్తు బోనాల సందడి

### - అలరించిన చిన్నారుల వేషధారణలు

**తొర్రూరు, నినాదం న్యూస్:**
తొర్రూరు పట్టణంలోని స్థానిక బీరప్ప నగర్ లో గల శ్రీ నలంద పాఠశాలలో మంగళవారం ముందస్తు బోనాల వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు పోతురాజు, బోనాల వేషధారణలో పాల్గొని ఉత్సాహపరిచారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ పాలడుగుల రవీందర్ మాట్లాడుతూ.... ఆషాడ మాసం తెలంగాణ ప్రజల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పవిత్రమైన మాసమని అన్నారు. బోనాలు అమ్మవారికి కృతజ్ఞతగా సమర్పించే నైవేద్యమని, బోనం అంటే భోజనం అని అర్థమని వివరించారు. మహిళలు కొత్త కుండలో అన్నం, పాలు, బెల్లంతో నైవేద్యం తయారుచేసి పసుపు, కుంకుమ, వేపాకులతో అలంకరించి అమ్మవారికి సమర్పించడం ఈ పండుగ ప్రత్యేకత అని



తెలిపారు. తెలంగాణ సంస్కృతిని భవితరాలకు పరిచయం చేయాలనే ఉద్దేశంతో పాఠశాలలో బోనాలునిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీధర్,డైరెక్టర్ శ్రీవిద్య, డీజీఎం చేతన్, ఏజీఎం పద్మాకర్, జెడ్ఎసి శివ,ప్రైమరీ కోఆర్డినేటర్ రజిని, ప్రీ ప్రైమరీ కోఆర్డినేటర్ సుధారాణి,అకాడమిక్ డీన్ వీరన్న, ప్రైమరీ, ప్రీ ప్రైమరీ ఇంచార్జులు, పీఈటీలు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**తొర్రూరు, నినాదం న్యూస్:**
పెద్దవంగర మండలం కొరిపెల్లి గ్రామ సర్పంచ్, పెద్దవంగర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రంగు మురళి తల్లి రంగు వినోద ఇటీవల అకాల మరణం చెందగా మంగళవారం పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా దివంగత రంగు వినోదకి నివాళులర్పించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, రంగు మురళి మరియు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని, కాంగ్రెస్ పార్టీ మరియు తాము ఎల్లప్పుడూ కుటుంబానికి అండగా ఉంటామని వారు భరోసా ఇచ్చారు. ఈ పరామర్శలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సిరిపాటి వేణుకు రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్ పదవీ ఇవ్వాలి

### -బేడబుడగ జంగం రాష్ట్ర అధ్యక్షుడు తూర్పాటి లింగయ్య

**జమ్మికుంట, ఆగస్టు 4 (నినాదం)**
బేడ బుడగ జంగం జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణుకు తెలంగాణ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలని బేడ బుడగ జంగం రాష్ట్ర గౌరవాధ్యక్షులు తూర్పాటి లింగయ్య డిమాండ్ చేశారు. మంగళవారం జమ్మికుంటలో బేడ బుడగ జంగం నాయకులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో బేడ బుడగ జంగం సమాజాభివృద్ధి కోసం నిరంతర కృషి చేస్తున్న రాష్ట్ర అధ్యక్షులు వేణుకు తెలంగాణ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ పదవిని కల్పించాలని జిల్లా కమిటీ ఏకగ్రీవంగా తీర్మానించినట్లు పేర్కొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి మా బేడ బుడగ జంగం సమాజం తరఫున గ్రామ మండల జిల్లాస్థాయిలో విస్తృత ప్రచారం నిర్వహించి పార్టీ విజయానికి తమ వంతు కృషి చేసినట్లు ఈ సందర్భంగా గుర్తు చేశారు. 2024 ఎస్సీ వర్గీకరణ అంశంపై సుప్రీంకోర్టు సానుకూల తీర్పు వెలుబడిన అనంతరం తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు అమలు చేయనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన వెంటనే రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు యుద్ధ ప్రతిపాదికన రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 26 జిల్లాల్లో విలేకరుల సమావేశాలు నిర్వహించి బేడ బుడగ జంగం



సమాజాన్ని మాల మాదిగలతో కలపకుండా ప్రత్యేక ఉపవర్గంగా గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఉద్యమాన్ని ముందుకు నడిపించారని తెలిపారు. ఈ విషయంపై రాష్ట్ర మంత్రులను పలుమార్లు కలిసి వినతి పత్రాలు సమర్పించి బేడ బుడగ జంగం సమాజానికి ప్రత్యేక గుర్తింపు కల్పించాలని విజ్ఞప్తి చేశారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ఏక సభ్యత కమిషన్ చైర్మన్గా జస్టిస్ షమీం అక్తర్ నో నియమించిన అనంతరం ఉమ్మడి పది జిల్లాల్లో సమావేశాలు ఏర్పాటు చేసి ప్రతి జిల్లాలో ఒకే డిమాండ్తో బేడ బుడగ జంగం సమాజాన్ని ప్రత్యేకంగా వర్గీకరించాలని వినతి పత్రాలు అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తూర్పాటి శంకర్ మోతే గంగయ్య రుద్రాక్ష పోచయ్య పర్వత మల్లయ్య తూర్పాటి సమ్మయ్య తూర్పాటి జంపయ్య తూర్పాటి సాయిలు తూర్పాటి సారయ్య పస్తతం సమ్మయ్య కొండపల్లి రవి వానరాశి వెంకటయ్య రాజు తూర్పాటి సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న పోలీసులు

### -బాధిత కుటుంబానికి భరోసా

### -దాతలు సహకరించాలని ఏసీపి మాధవి విజ్ఞప్తి



**జమ్మికుంట, ఆగస్టు 4 (నినాదం):** మానవ సంబంధాలు ఆర్థిక సంబంధాలుగా మారుతున్న నేటి తరుణంలో ప్రజలకు న్యాయం చేయడమే కాకుండా ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తం అందించి పోలీసులు తమ ఉదారతను చాటుకున్నారు. వీణవంక మండలంలోని మామిడాల పల్లి గ్రామానికి చెందిన రాజ్ కుమార్ ఇటీవల జరిగిన వీణవంక మండలం గన్ముకుల గ్రామంలో విద్యుత్ షాక్ తో ప్రమాదంలో తీవ్రంగా గాయపడి రెండు కాళ్లు ఒక చేతిని కోల్పోయాడు. కుటుంబానికి పెద్దదిక్కుగా ఉండే రాజ్ కుమార్ మంచాన బారిన పడటంతో కుటుంబ పోషణ భారంగా మారడంతో పాటు పిల్లల చదువులు తో ఆ కుటుంబం సతమతమవుతుంది. ఈ విషయాన్ని తెలుసుకున్న హుజురాబాద్ పోలీస్ సబ్ డివిజన్ అధికారులు బాధిత కుటుంబానికి అండగా నిలవాలనే సంకల్పంతో స్వచ్ఛందంగా విరాళాలు సేకరించి హుజరాబాద్ ఏసిపి మాధవి ఆధ్వర్యంలో ఆ కుటుంబానికి ఎస్బిఐ బ్యాంకులో ఇద్దరి పిల్లల పేరిట ఒక్కొక్కరికి 30000 చొప్పున 60000 ఫిక్స్డ్ డిపాజిట్ చేసి ఆ కుటుంబానికి డిపాజిట్ బాండ్లను అందజేశారు. పోలీసులు కష్టకాలంలో ఉన్న ఆ కుటుంబానికి సామాజిక బాధ్యతగా మానవతా దృక్పథాన్ని చూపి తమ వంతు సహాయ సహకారాలు అందజేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మానవత్వం పరిమళించిన దాతలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆ కుటుంబానికి అండగా ఉండి సహాయ సహకారాలు అందజేయాలని హుజరాబాద్ ఏసిపి మాధవి తో పాటు పలువురు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ పులి వెంకట్ ,ఎస్సై ఆవుల తిరుపతి శంకర పట్నం ఎస్సై శేఖర్ రెడ్డి, ఇల్లంతకుంట ఎస్సై క్రాంతి కుమార్ తో పాటు పలువురు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యతతో పనులు.. గడువులోగా పూర్తి చేయాలి

### కలెక్టర్ సత్యప్రసాద్

**మల్లాపూర్, ఆగస్టు 04 (నినాదం) :**
మల్లాపూర్ మండలంలోని పాత దాంరాజ్ పల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న గ్రామ పంచాయతీ భవన పనులను, వాల్గొండ గ్రామంలో చేపట్టనున్న అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మంగళవారం పరిశీలించారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో వేగంగా పూర్తి చేసి, నిర్ణీత గడువులోగా అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. వాల్గొండలో ఆర్అండ్‌బీ రహదారి నుంచి శ్రీ త్రికూట రామలింగేశ్వర స్వామి ఆలయం మీదుగా గోదావరి నది వరకు రూ.3 కోట్లతో రహదారి నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. రహదారి నిర్మాణంతో భక్తులు, రైతులు, గ్రామ ప్రజలకు రాకపోకలు సులభతరం కావడంతో పాటు పర్యాటక



అభివృద్ధికి దోహదపడుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి ఆర్డీవో నరసింహారావు, ఈఈ పీఆర్ లక్ష్మణ్‌రావు, తహసీల్దార్ రాంచందర్, ఎంపీడీవో శ్రీకాంత్, సంబంధిత శాఖల అధికారులు, ఇంజినీరింగ్ అధికారులు, గ్రామ పంచాయతీ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పరిమళ కాలనీలో ప్రత్యేక వైద్య శిబిరం

### -కాలనీ వాసులకు సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షలు

### -పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

### -అడిషనల్ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ సుధా రాజేంద్ర



**జమ్మికుంట, ఆగస్టు 5 (నినాదం):**
కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అడిషనల్ డి ఎం హెచ్ ఓ డాక్టర్ సుధా రాజేంద్ర ఆధ్వర్యంలో జమ్మికుంట మండలం తనుగుల గ్రామపంచాయతీ పరిధిలో ని పరిమళ కాలనీవాసులకు ప్రత్యేక వైద్య శిబిరం (సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షలు) నిర్వహించడం జరిగింది,ఈ క్యాంపులో లెప్రసీ విభాగం,ఐ సి టి సి విభాగం,ఎన్ టి ఈ పి విభాగం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది పాల్గొని హెచ్ఐవి,హెపటైటిస్ బి, సిఫిలిస్,టీ బి, బి పి, షుగరు వంటి పరీక్షలు చేసి వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది, ఈ శిబిరాన్ని డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ ప్రభుదాస్ సందర్శించడం జరిగింది, ఈ సందర్భంగా అడిషనల్ డి ఎం హెచ్ ఓ డాక్టర్ సుధా రాజేంద్ర మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలని సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షలు విధిగా ప్రతి ఒక్కరూ చేసుకోవాలని వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మలేరియా, డెంగ్యూ,చికెన్ గునియా మొదలగు వ్యాధులు వ్యాపించు విధానం తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వ్యక్తిగత పరిశుభ్రత,పరిసరాల పరిశుభ్రత,డ్రైడే ప్రత్యేకత గురించి వివరించడం జరిగింది.లెప్రసీ తో బాధపడుతున్న వ్యక్తులు వాడుతున్న మందులు వారి జీవన స్థితిగతులను పరిశీలించడం జరిగింది,లెప్రసీతో బాధపడుతున్న వ్యక్తులకు పాదరక్షలు పంపిణీ చేయడం జరిగింది,బీపీ,షుగర్ మందులు ప్రైవేట్ మందులు వాడేవారు ప్రభుత్వ మందులనే వాడాలని తద్వారా ఆర్థిక భారం తగ్గుతుందని ప్రభుత్వ మందులు సమర్థవంతంగా పనిచేస్తాయని వారికి వివరించారు,అనుకోకుండా ఎవరైనా అనారోగ్యం బారిన పడితే అందుబాటులో ఉన్న ప్రభుత్వ వైద్య సిబ్బందిని సంప్రదించాలని ప్రభుత్వ వైద్యాన్ని వినియోగించు కోవాలని వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ హెచ్‌పి డాక్టర్ కార్తీక్, డిపిఎంవోస్ కృపలాదేవి ప్రకాష్ రావు,సి హెచ్ ఓ సదానందం,హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్, ఏఎన్ఎంలు మనీ, రజిత,ఐ సి టి సి కౌన్సిలర్ మహిపాల్, ల్యాబ్ టెక్నీషియన్ ఇబ్రహీం,టీబీ స్క్రీనింగ్ శ్రీనివాస్ ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

బుధవారం, తెలంగాణ
05 ఆగస్టు 2026

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం


నిఖార్సైన జర్నలిజం

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన సర్పంచ్



**కొడంగల్, ఆగష్టు 04(నినాదం):** బొంరాస్పేట్ మండలంలోని బొట్లవాని తండా గ్రామ పంచాయతీకి చెందిన రమావత్ లక్ష్మీబాయి అనారోగ్యంతో మరణించడంతో, అంత్యక్రియలు నిర్వహించేందుకు స్థానిక సర్పంచ్ బాలు నాయక్ తన వంతు ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు నెహ్రూ తదితరులు సర్పంచ్ ను అభినందించారు.

## మూడు నెలల జీతాల కోసం స్పీకర్‌కు వినతిపత్రం అందజేసిన ఫీల్డ్ అసిస్టెంట్లు



**వికారాబాద్, ఆగస్టు 4(నినాదం ):** గత మూడు నెలలుగా జీతాలు అందక కుటుంబ పోషణ భారంగా మారిందని మోమిన్‌పేట మండలంలోని ఫీల్డ్ అసిస్టెంట్లు ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యను పరిష్కరించి పెండింగ్‌లో ఉన్న జీతాలను వెంటనే చెల్లించాలని కోరుతూ తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు మంగళవారం మోమిన్ పేటలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్లు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రభుత్వ అభివృద్ధి, ఉపాధి హామీ పనులతో పాటు తమకు అప్పగించిన విధులను నిరంతరం నిర్వహిస్తున్నామని తెలిపారు. అయితే మూడు నెలలుగా జీతాలు చెల్లించకపోవడంతో కుటుంబ అవసరాలు తీర్చుకోవడం, పిల్లల చదువులు, ఇతర ఖర్చులు భరించడం కష్టంగా మారిందని పేర్కొన్నారు. ప్రభుత్వం తమ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని పెండింగ్ జీతాలను వెంటనే విడుదల చేయడంతో పాటు ఇకపై జీతాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని స్పీకర్‌ను కోరారు. తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని స్పీకర్ హామీ ఇచ్చినట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు తెలిపారు.

## అంగన్వాడీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

### మున్సిపల్ చైర్మన్ పత్యనాయక్



**ఆమనగల్లు, ఆగస్టు 4(నినాదం):** అమనగల్లు మున్సిపాలిటీలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బాలామృత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ శాంతిరేఖతో కలిసి మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్ స్వయంగా చిన్నారులకు బాలామృతం తినిపించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అమనగల్ ఐసీడీఎస్ సిబ్బంది మరియు అంగన్వాడీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కష్టపడిన కార్యకర్తలకు గుర్తింపు::ఆచారి



**ఆమనగల్లు, ఆగస్టు 4(నినాదం):** భారతీయ జనతా పార్టీలో కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి పేర్కొన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఆమనగల్లులో బీజేపీ నూతన మోర్చా కమిటీలను ఎన్నుకున్నారు. బీజేవైఎం అధ్యక్షులు గోరటి భరత్, ఎస్టీ మోర్చా అధ్యక్షుడు నేనావత్ రఘునాయక్, మహిళా మోర్చా అధ్యక్షురాలు సునీత ప్రశాంత్ నాయక్, బీసీ మోర్చా అధ్యక్షుడు హరిబాబు, కిసాన్ మోర్చా అధ్యక్షుడు బన్నే నరసింహలను నియమించారు. నూతనంగా ఎన్నికైన వివిధ మోర్చా అధ్యక్షులను తల్లోజు ఆచారి ఘనంగా సన్మానించి మాట్లాడారు. పార్టీ బలోపేతం కోసం ప్రజల సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసంనూతన కమిటీలు పోరాటం చేయాలని, పార్టీ బలోపేతం బాధ్యత ప్రతీ కార్యకర్తపై ఉందన్నారు. బడుగు, బలహీన వర్గాల కోసం కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి పార్టీ వైపు ఆకర్షితులయ్యేలా చేయాలని, బీజేపీ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆమనగల్లు మాజీ జెడ్పీటీసి కంటి హరి ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోరటి నరసింహ, ఆమనగల్లు మున్సిపాలిటీ అధ్యక్షుడు కర్ణటి విక్రమ్ రెడ్డి, కౌన్సిలర్స్ సునీత ప్రశాంత్ నాయక్, మహేష్, వెంకటయ్య, మాజీ కౌన్సిలర్స్ కృష్ణ యాదవ్, చెన్నకేశవులు, శ్రీకాంత్ సింగ్, చెక్కల లక్ష్మణ్, కో ఆప్షన్ సభ్యులు అల్లాజి గౌడ్, పార్లమెంట్ బీజేవైఎం కో కన్వీనర్ రవి రాథోడ్, నాటు శివ, పద్మ ప్రశాంత్, శ్రీకాంత్ నాయక్, పాపయ్య, జంతుక రమేష్, రవి గౌడ్, శ్రీను, వెంకట్ నాయక్, నరసింహ బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# తిమ్మాపూర్‌లో డ్రై డే కార్యక్రమం

### డెంగ్యూ, చికున్‌గున్యా నివారణపై ప్రజలకు అవగాహన

### పాఠశాల విద్యార్థుల సమస్యలపై సర్పంచ్ గుర్రాల శ్రీనివాస్ సమీక్ష




**దుబ్బాక, ఆగస్టు 4 (నినాదం):** సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం తిమ్మాపూర్ గ్రామంలో మంగళవారం నిర్వహించిన డ్రై డే కార్యక్రమం సందర్భంగా గ్రామ ప్రజలకు పరిసరాల పరిశుభ్రత, దోమల నివారణ, సీజనల్ వ్యాధుల నియంత్రణపై విస్తృత అవగాహన కల్పించారు. ఇళ్లలో, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండే పాత్రలు, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, పనికిరాని వస్తువులు మరియు ఇతర వ్యర్థాలను వెంటనే తొలగించాలని సూచించారు. నీరు నిల్వ లేకుండా చూసుకోవడం ద్వారా డెంగ్యూ, చికున్‌గున్యా తదితర సీజనల్ వ్యాధులను నివారించవచ్చని గ్రామ సర్పంచ్ గుర్రాల శ్రీనివాస్ తెలిపారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన సర్పంచ్ విద్యార్థులు, ముఖ్యంగా విద్యార్థినులతో సమావేశమై వారి సమస్యలు, అవసరాలు తెలుసుకున్నారు. విద్య, పరిశుభ్రత, భద్రత, తాగునీరు, మరుగుదొడ్లు తదితర మౌలిక సదుపాయాలకు సంబంధించిన సమస్యలను ఓపికగా విని, వాటి పరిష్కారానికి గ్రామపంచాయతీ తరఫున అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పాఠశాలలో తెలుగు, సోషల్ సబ్జెక్టులకు ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందని పేర్కొంటూ, ఆ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ), జిల్లా కలెక్టర్‌ను సర్పంచ్ గుర్రాల శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా అవసరమైన బోధనా సిబ్బందిని నియమించాలని కోరారు. విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణ, సామాజిక బాధ్యతలను అలవర్చుకుని భవిష్యత్తుకు ఆదర్శంగా నిలవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. అలాగే ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల మరింత శ్రద్ధ చూపుతూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యాభ్యాసం కొనసాగించేలా సహకరించాలని కోరారు. ఇక గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా మిషన్ భగీరథ తాగునీటి సరఫరాలో ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల సహకారంతో అంగన్‌వాడీ కేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మిషన్ భగీరథ నీటి కనెక్షన్ అందించినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లారెడ్డి గోపాల్ రెడ్డి ఉపాధ్యాయుడు జయపాల్ రెడ్డి తీపిరెడ్డి , కవిత, బ్రహ్మకుమారి సేవా సంస్థ ట్రస్ట్ ప్రతినిధి కోలా అమరేందర్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దివ్య, గ్రామ కార్యదర్శి రంజిత్ కుమార్, ఉపసర్పంచ్ విజయ్, ఎంపీహెచ్ఏ పుష్ప, ఆశా వర్కర్లు విజయ, అనిత, వెలుగు సీఏ కనకరాజు, స్కోప్ ఎన్జీవో సూపర్వైజర్ ఎం. జ్యోతి, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**అల్వాల్, ఆగస్టు4(నినాదం):** అల్వాల్ పట్టణ సిపిఐ సమితి ఆధ్వర్యంలోకేంద్ర ప్రభుత్వంబిజెపి ప్రజా వ్యతిరేక పాలనను నిరసిస్తూ సెప్టెంబర్ ఒకటో తేదీన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జంతర్ మంతర్‌లో జరిగేనిరసనకార్యక్రమానికి లక్షలాది మంది పాల్గొని విజయవంతం అన్నారు. అల్వాల్ కార్యాలయంలో గోడ పత్రికను ఆవిష్కరించడం ఆవిష్కరించారు. ఆగస్టు 6 నుండి 14 వరకు జరిగే పాదయాత్రను విజయవంతం చేయాలని ప్రజలు అనునిత్యం ఎదుర్కొంటున్నట్టు సమస్యలను పరిష్కరించాలని నిరుపేదలకు ఇండ్లపట్టాలు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని నిత్యవసర వస్తువులను ధరల పెరుగుదలను తక్షణమే అరికట్టాలని ప్రతి యువకుడికి ఉద్యోగం కల్పించాలని మహిళా రిజర్వేషన్లు తక్షణమే అమలు చేయాలని పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలని కార్మికుల హక్కులను పరిరక్షించాలని దళిత ఆదివాసులపై ఆకృత్యాలను దాడులను నిలిపివేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ పట్టణ కార్యదర్శి అమరావతి బాబు. ఏఐటీయూసీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు కే రవిచంద్రన్. ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు సల్మాన్ భాయ్. అల్వాల్ మండల అధ్యక్షులు బి. నరేందర్. బి కే ఎమ్ యు జిల్లా అధ్యక్షుడు జంగయ్య ఏఐటీయూసీ జిల్లా కోశాధికారి తులసి. యాప్రాల్ శాఖ కార్యదర్శి వై వెంకటేష్. సహాయ కార్యదర్శి గణేష్. అమ్మంపేట్ కార్యదర్శి. ఎండి అక్రమ్. భరత్ నగర్ శాఖ కార్యదర్శి ఈ సదానంద బర్షాపేట్ శాఖ కార్యదర్శి ఆర్ కోమల లోతుకుంట శాఖ కార్యదర్శి ఏ స్వామి నాయకులు ఆర్ నర్సింగ్. ఏ. లక్ష్మి పి నరసమ్మ పి. మహేష్. దితరులు పాల్గొన్నారు.

## గడ్డి అన్నారం డివిజన్‌ను పరిశుభ్రంగా ఉంచడం ప్రతిఒక్కరి బాధ్యత

### మద్దెల సునీల్ బాబు



**ఎల్బీ నగర్, ఆగస్ట్ 4,(నినాదం):**గడ్డిఅన్నారం డివిజన్ ను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని గడ్డి అన్నారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మద్దెల సునీల్ బాబు అన్నారు. గడ్డి అన్నారం డివిజన్ లో పర్యటించిన సందర్భంగా సునీల్ బాబు పారిశుధ్య కార్మికులతో కలిసి వారి సమస్యలు, ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ డివిజన్‌ను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచేలా రోడ్లను క్రమం తప్పకుండా శుభ్రం చేయాలని, రోడ్ల పక్కన చెత్త పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. అలాగే డివిజన్ ప్రజలకు కూడా ఒక విజ్ఞప్తి చేస్తున్నట్లు వెల్లడించారు. తిన్న ఆహార పదార్థాల అవశేషాలు, ప్లాస్టిక్ కవర్లు, ఇతర వ్యర్థాలను రోడ్లపై వేయకుండా చెత్తబుట్టల్లో మాత్రమే వేయాలని, పరిశుభ్రమైన పరిసరాల కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా సహకరించాలని కోరారు. పరిశుభ్రమైన గడ్డి అన్నారం -- ఆరోగ్యకరమైన గడ్డి అన్నారం" అనే లక్ష్యంతో మనమందరం కలిసి పనిచేద్దాం అన్నారు.


## ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

### ఐటీడీపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు తాళికోట హరికృష్ణ



**ఎల్బీ నగర్, ఆగస్ట్ 4,(నినాదం):** ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఐటీడీపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు తాళికోట హరికృష్ణ అన్నారు. దిల్‌సుఖ్‌నగర్‌లోని శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయాన్ని దర్శించుకుని తాళి కోట హరికృష్ణ, ఐటీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెల్లం శ్రీనివాసరావు కలిసి బాబా వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు లక్ష్మణరావు, శ్రీనివాస్, రాణి ఐటీడీపీ రాష్ట్ర అధ్యక్షులు తాళికోట హరికృష్ణ తో పాటు హాజరైన ఐటీడీపీ నాయకులను ఘనంగా సత్కరించారు. సాయినాథుని ఆశీస్సులతో ప్రజాసేవలో మరింత నిబద్ధతతో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ, రాష్ట్ర ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు కలగాలని ప్రార్థించినట్లు తెలిపారు.

## గౌరీశెట్టి చంద్రశేఖర్‌కి శుభాకాంక్షలు తెలిపిన చిలుక ఉపేందర్ రెడ్డి దంపతులు



**ఎల్బీ నగర్, ఆగస్ట్ 4,(నినాదం):**వాసవి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్, అష్టలక్ష్మి దేవాలయం ఫౌండర్ చైర్మన్గౌరీశెట్టి చంద్రశేఖర్ జన్మదినం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన నివాసంలో జరిగిన వేడుకల్లో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చిలుక మధుర ఉపేందర్ రెడ్డి పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, జ్ఞాపికను అందించి, శాలువాతో ఘనంగా సత్కరించారు .

## గోరింటాకు సంబరాలు



**మహాదేవపూర్ ఆగస్టు 4, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల కేంద్రంలోని వాసవి నగర్ లో ఆషాడ మాసం గోరింటాకు సంబరాలను మహిళలు ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలోని పోల్సాని సునీత వంశవర్ధన్ రావు గృహంలో నగర మహిళలు అందరూ ఒకచోట చేరి అమ్మవారిని తయారుచేసి లలిత సహస్ర పారాయణం ఆలపించి గోరింటాకు సంబరాలను చేసుకున్నారు. ఆషాడ మాసం అమ్మవారి అనుగ్రహంతో అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు.

## బాధిత కుటుంబాలకు భీమా చెక్కులు అందజేత



**తోగుట, ఆగస్టు 4 (నినాదం) :** సిద్దిపేట జిల్లా తోగుట మండలం తోగుట గ్రామానికి చెందిన సిలివెరి మల్లేశం కల్లు గీత కార్మికుడు వృత్తి రీత్యా ఈత చెట్టు మీది నుండి పడి మరణించడం జరిగింది. తన భార్య ఐనా సిలివెరి లలిత నామిని గా ఉన్నందున 20.000.00 భీమా చెక్కును అందజేశారు. మరియు చందాపూర్ గ్రామం తోగుట మండలం కి చెందిన చంద నర్సయ్య వ్యవసాయం చేసేవారు తాను కరెంట్ షాక్ తో మరణించడం జరిగింది తన కుమారుడు చంద కృష్ణ నామిని గా ఉన్నందున 20.000.00 భీమా చెక్కును తెలంగాణ గ్రామీణ బ్యాంకు రీజినల్ హెడ్ రాజయ్య తెలంగాణ గ్రామీణ బ్యాంకు తొగుట మేనేజర్ జలంధర్ ఫీల్డ్ ఆఫీసర్ ప్రణీత్ క్యాషియర్ రవికుమార్ చందాపూర్ సర్పంచ్ చంద లావణ్య స్వామి ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ శ్రీకాంత్ కృష్ణ తోగుట సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్ ఏ శ్రీనివాస్ బి స్వామి సి హెచ్ రాజు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ఆమనగల్లు బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలిగా సునీత నియామకం




**ఆమనగల్లు, ఆగస్టు 4(నినాదం):** ఆమనగల్లు మున్సిపాలిటీ భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా అధ్యక్షురాలిగా సునీత ప్రశాంత్ నాయక్ నియమితులయ్యారు. ఈ నియామకాన్ని జాతీయ ఓబీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి అధికారికంగా ఖరారు చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. మహిళా సాధికారతకు, పార్టీ పటిష్టతకు ఆమె కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## చేర్యాల పెద్ద చెరువులో దూకి వ్యక్తి మృతి



**చేర్యాల ఆగస్టు 4( నినాదం):** చేర్యాల మండలం కొత్త దొమ్మాట గ్రామానికి చెందిన శెట్టి రామస్వామి (36) చేర్యాల పెద్ద చెరువులో పడి మరణించాడు మృతునికి ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు కలరు స్థానికులు పోలీసులకు సమాచారం అందించిన వెంటనే చెరువులో నుండి మృతుడిని బయటకు తీసి పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినారు.

## కేంద్ర ప్రభుత్వ దగా కోరు పాలనలో జనజీవనం అస్తవ్యస్తం

### బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడదాం




**జవహర్ నగర్, ఆగస్టు 4 (నినాదం):** కేంద్ర ప్రభుత్వ దగా కోరు పాలనలో జనజీవనం అస్తవ్యస్తమవుతుందని పేపర్ లీకేజీలు కార్మికుల హక్కులను పరిరక్షించడంలో అడుగడుగునా నిర్లక్ష్యం కనిపిస్తుందని సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యుడు తోటపల్లి శంకర్ దుయ్యబట్టారు. "బదలవ్ జురారీ హై" కార్యక్రమానికి పురస్కరించుకొని సిపిఐ కాప్రా మండల కార్యదర్శి యాదగిరి ఆధ్వర్యంలో మంగళవారం సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు తోటపల్లి శంకర్ సమక్షంలో చలో ఢిల్లీ గోడ పత్రికను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ దేశంలోని గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయం కుంటు పడుతుందని తీవ్ర సంక్షోభంలో రైతులు ఉన్నారని కనీస మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపు తేనే దేశంలో మార్పు వస్తుందన్నారు . అనంతరం మున్సిపల్ కార్యాలయం ముందు చలో ఢిల్లీ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈనెల 6 నుండి పాదయాత్రలు నిర్వహించి బిజెపి అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నరసింహ, వెంకటాచారి, స్వరూప్ నాయక్, ఎల్లయ్య, అశోక్ చారి, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

బుధవారం । తెలంగాణ
5 ఆగస్టు 2026
నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## సమస్యల నివారణకే భూ హద్దుల రీసర్వే

### – ఆర్డీవో రమణారెడ్డి



**వేములపల్లి, ఆగస్టు 4 (నినాదం):** భూ రీసర్వే పనులకు రైతులు తమ పూర్తిస్థాయి సహకారాన్ని అందించాలని ఆర్డీవో రమణారెడ్డి పిలుపునిచ్చారు. భూమికి సంబంధించిన వివాదాలను శాశ్వతంగా నివారించేందుకు వేములపల్లి మండలంలోని తిమ్మారెడ్డిగూడెం గ్రామంలో నిర్వహిస్తున్న రీసర్వే తీరుతెన్నులను మంగళవారం ఆయన స్వయంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో రమణారెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి సర్వే నంబర్ వారీగా పక్కాగా చేపడుతున్న ఈ ప్రక్రియతో భూముల సరిహద్దులు, పొజిషన్ ఖచ్చితంగా తేలి యజమానుల వివాదాలకు శాశ్వత ముగింపు లభిస్తుందని తెలియజేశారు. సర్వే చేపట్టే ప్రాంతాలు, సర్వే నంబర్ల వివరాలను ఒక రోజు ముందుగానే సంబంధిత రైతులకు అందజేస్తున్నామని తెలిపారు. అధికారులు ఇచ్చే పూర్వ సమాచారం మేరకు రైతు సోదరులు తమ పొలాల వద్ద సిద్ధంగా ఉంటే సకాలంలో సరిహద్దుల నిర్ధారణ పూర్తయి సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం అవుతుందని కోరారు. కావున ప్రతి ఒక్కరూ సర్వే సిబ్బందికి సహకరించి తమ భూ సమస్యలను పరిష్కరించుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హేమలత, సర్పంచ్ దేశిరెడ్డి శ్రీనివాసరెడ్డి, జీపీవో తేజ, సర్వేయర్లు ఇందిరా, లింగారెడ్డి, జానకిరాములు, ఇమ్రాన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు తక్కువ నీటి వినియోగచర్యలు చేపట్టాలి



**కమలాపూర్, ఆగస్టు 4 (నినాదం):** రైతులు వర్ష అనుకూల ప్రత్యామ్నాయ పంటలు వేసితక్కువ నీటి వినియోగ చర్యలు చేపట్టాలని జిల్లా వ్యవసాయ అధికారి విజయచంద్ర అన్నారు. మంగళవారం జిల్లా వ్యవసాయ అధికారి విజయ చంద్ర వంగపల్లిరైతువేదికను సందర్శించి స్థానిక రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రస్తుత పర్యావరణ పరిస్థితుల ప్రభావం, సాగుకు సంబంధించిన ప్రస్తుత సమస్యలు గురించివివరించారు. తక్షణం రైతులు అనుసరించవలసిన ప్రత్యామ్నాయ చర్యలనుసూచిం చారు. వర్షపరంగా అనుకూలమైన, ప్రాంతానుకూల విత్తనాలను వినియోగించాలనితెలిపారు. డ్రిప్, మైక్రో ఇరిగేషన్ వంటి నీటి ఆదా పద్ధతుల అమలుపరిచి,నీటి వినియోగాన్నితగ్గించే చర్యలు చేపట్టాలనిసూచించారు. వాతావరణఅనుగుణ ంగా ఎరువుల వినియోగం,మల్చింగ్, సముచిత సోయిల్ టెస్టింగ్ ద్వారాపర్యావరణానుకూల జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఎ రువుల అమ్మకం దారులు ఎరువుల ధరలకు అమ్మకుండా ప్రభుత్వమార్గదర్శ కాలనుఖచ్చితంగా పాటించాలని లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటాం అనితెలిపారు. తప్పుడు , తక్కువ ప్రమాణపు ఉత్పత్తుల విక్రయంపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వినియోగదారులకు సరైన ప్యాకింగ్ బిల్లులు ఇవ్వాలనిఎరువుల వ్యాపారును ఆదేశించా రు. ఎరువుల సరఫరా లో సమస్యలు కనిపిస్తే వెంటనే పరిష్కారం చేయాలని స్థానికవ్యవ సాయ అధికారులను ఆదేశించారు. అదే విదంగా వరంగల్ వ్యవసాయ కళాశాలవిద్యా ర్థులతో సమావేశమై తాజా పర్యావరణ పరిస్థితులు, ఫీచర్ చేయవలసినపరిశోధన అంశాలు, విద్యార్థుల ద్వారా రైతులకు అందించగల సాంకేతిక సహాయంపైచర్చిం చా రు. విద్యార్థులు తమ ప్రాజెక్టులు, శాతం పరిశీలనలు ,ప్రాక్టికల్ సూచనలను చేశారు. విద్యార్థుల ప్రాక్టికల్ ఫీల్డ్ రిసెర్చ్‌కు ప్రోత్సాహంకల్పించి రైతులతో కలిసి ప్రాంతీయ పరిష్కారాల పై పనిచేయాలన్నారు. ఈసమావేశంలో మండల వ్యవసాయ అధికారి వేణు,గ్రామ సర్పంచ్ నకీర్త రాజు, వలిగేసాం బారావు,వ్యవసాయ విస్తరణ అధికారులు జయప్రకాష్, ప్రశాంత్ ,తిరుపతి, రహీంప్రతాప్ , పంగిడిపల్లి, వంగపల్లి, రైతులు పాల్గొన్నారు.



## బలమైన భవిష్యత్తుకు తల్లిపాలే పునాది!

### మరిపెడలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

### మరిపెడ ఐసిడిఎస్ ప్రాజెక్టు ఎ సి డి పి ఓ తేజ కళ్యాణి, కౌన్సిలర్ సురేష్.

**డోర్నకల్ /మరిపెడ ఆగస్టు 04(నినాదం):** బలమైన భవిష్యత్తుకు తల్లిపాలే పునాది లాంటివని మరిపెడ ఐసిడిఎస్ప్రాజెక్టు ఏసీడీపీఓ తేజ కళ్యాణి,పట్టణ 14 వ కౌన్సిలర్ జాటోత సురేష్అన్నారు. మంగళవారంమరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో సేవా నగర్, బ్యాంక్‌కాలనీ,రాము తండా,గ్యామాతండ,హౌసింగ్ బోర్డు,మైనార్టీ కాలనీ, అంగన్వాడి కేంద్రాలలో సంయుక్తంగా ప్రపంచతల్లిపాలవారోత్సవాలను ఘనంగానిర్వహించారు. ఈకార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా హాజరై చిన్న పిల్లలకుఅన్నప్రసన్న ,అక్షరాభ్యాసాలు ఘనంగా నిర్వహించారు. అనంతరంగర్భిణీలకు,బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతపై పూర్తిస్థాయిలో అవగాహనకల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ప్రతి తల్లి తన బిడ్డకుజన్మనిచ్చిన గంటలోపే ముర్రుపాలుత్రాగించా లన్నారు. తల్లిపాలు శిశువుకుఅమృతం లాంటివన్నారు. తల్లిపాలు శ్రేష్ఠకరమైన పోషక విలువలుకలిగినవన్నారు. పిల్లలు బలవంతంగాఎదగడానికి తల్లిపాలే బలమైన పోషకాహారమనితెలిపారు. పుట్టిన బిడ్డకు కనీసం ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమేతాగించాలని సూచించారు. తల్లిపాలు పొందడం ప్రతి శిశువు హక్కు అని, ప్రతిబిడ్డ తన మాతృత్వాన్ని,బాధ్యతను గుర్తించి పిల్లలకు తల్లిపాలుఅందించా లన్నారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి తల్లిపాలు ఎంతో కీలకమనిపేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వి. రాజ్యలక్ష్మి, అంగన్వాడి టీచర్లు విజయలక్ష్మి, కే. శ్రీమతి, రజిని, ఉమారాణి, శారద, అలీమా, హెల్పర్ సునీత,గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.











# శ్రమజీవులపై కేంద్రం కక్ష సాధింపు

### కార్మికులను రోడ్డున పడేస్తున్న లేబర్ కోడ్‌లు..సీఐటీయూ



**దమ్మపేట, ఆగస్టు 4(నినాదం):** మోడీ ప్రభుత్వం దేశంలోని శ్రమజీవులపై దాడిని తీవ్రం చేసిందని, ప్రజలకు అందుతున్న కొద్దిపాటి సబ్సిడీలను కూడా పూర్తిగా రద్దు చేస్తూ స్వదేశీ, విదేశీ కార్పొరేట్ పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసమే పనిచేస్తోందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ తీవ్రంగా విమర్శించారు. దమ్మపేట, పట్వారిగూడెం ఆరోగ్య కేంద్రాల్లో మంగళవారం ఆశా వర్కర్ల సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాత కార్మిక చట్టాలను తుంగలో తొక్కి కేంద్రం తెచ్చిన కొత్త లేబర్ కోడ్‌ల వల్ల కార్పొరేట్ కంపెనీల లాభాలు రెట్టింపవుతుంటే, కార్మికులు మాత్రం కుటుంబాలను పోషించలేక ఆర్థికంగా చితికిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల విధానాలపై మండిపడ్డ ఆయన.. ఆశా వర్కర్లు, అంగన్‌వాడీలు లాంటి స్కీం వర్కర్లను వెంటనే ప్రభుత్వ కార్మికులుగా గుర్తించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా వారికి నెలకు కనీస వేతనం రూ. 42 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే చట్టబద్ధమైన 8 గంటల పని దినాన్ని ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. కార్మిక, రైతు వ్యతిరేక దేశ ప్రయోజనాలకు విరుద్ధమైన ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఇందులో భాగంగానే ఈనెల 10న జరిగే ప్రభుత్వ కార్యాలయాల దిగ్బంధనం, జైలుభరో కార్యక్రమాలను కార్మికులందరూ కదంతొక్కి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ మురహరి రఘు, రామకృష్ణ, సునీత, శ్రీలత, సరోజినీ, రాధ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# మేళ్లచెరువు రైస్ మిల్లులో భారీ అక్రమాలు బట్టబయలు

### రూ.53.66 కోట్ల ప్రభుత్వ ధాన్యం, బకాయిలపై అధికారుల ప్రాథమిక నిర్ధారణ

**హుజుర్నగర్ (మేళ్లచెరువు), ఆగస్టు 04(నినాదం ):** సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండల పరిధిలోని శ్రీ శ్రీనివాస సాయి శివాయ రైస్ ఇండస్ట్రీస్‌లో మంగళవారం ఉదయం రీజినల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీం, నల్గొండ అధికారులు, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులతో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ప్రభుత్వ ధాన్యం నిల్వలకు సంబంధించి భారీ అవకతవకలు వెలుగులోకి వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. అధికారులు రబీ 2022-23, రబీ 2023-24, ఖరీఫ్ 2024-25, రబీ 2024-25 సీజన్లకు సంబంధించిన ధాన్యం నిల్వలను పరిశీలించగా, ఆన్‌లైన్ రికార్డులు, స్టాక్ వివరాలు, మిల్లులో భౌతికంగా ఉన్న నిల్వల మధ్య గణనీయమైన వ్యత్యాసాలు ఉన్నట్లు గుర్తించారు. ప్రాథమిక పరిశీలనలో ఆక్షన్ ధాన్యాన్ని మినహాయించి 19,843.429 మెట్రిక్ టన్నుల ప్రభుత్వ ధాన్యం అందుబాటులో లేకపోవడం బయటపడినట్లు అధికారులు తెలిపారు. అదేవిధంగా, రబీ 2022-23 సీజన్‌కు సంబంధించి ప్రభుత్వానికి చెల్లించాల్సిన రూ. 5.66 కోట్ల బకాయిలు ఇంకా పెండింగ్‌లో ఉన్నట్లు గుర్తించారు. అలాగే రబీ 2023-24, ఖరీఫ్ 2024-25, రబీ 2024-25 సీజన్లకు సంబంధించిన 19,843.429 మెట్రిక్ టన్నుల ప్రభుత్వ ధాన్యం మాయమైనట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ ధాన్యం విలువ సుమారు రూ. 48 కోట్లుగా అంచనా వేశారు. ప్రభుత్వ ధాన్యం విలువతో పాటు బకాయిలను కలిపి సుమారు రూ. 53.66 కోట్ల మేర ప్రభుత్వానికి నష్టం సంభవించినట్లు అధికారుల బృందం ప్రాథమికంగా నిర్ధారించింది. పూర్తి స్థాయి విచారణ అనంతరం తుది నివేదికను ప్రభుత్వానికి సమర్పించి, నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ తనిఖీల్లో రీజినల్ విజిలెన్స్ అధికారి ప్రతాప్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గౌస్, జిల్లా పౌర సరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది, టెక్నికల్ అసిస్టెంట్లు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా పౌర సరఫరాల అధికారి మాట్లాడుతూ, ప్రభుత్వ ధాన్యాన్ని అక్రమంగా మాయం చేయడం, దుర్వినియోగం చేయడం లేదా ప్రభుత్వ ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరించడం వంటి చర్యలను ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని స్పష్టం చేశారు. ఇటువంటి అక్రమాలకు పాల్పడిన వారిపై సంబంధిత చట్టాలు, ప్రభుత్వ ఉత్తర్వులు, అమలులో ఉన్న నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.





# చిన్న వ్యాపారులకు తొలి ప్రాధాన్యత కల్పించాలి

### కొండ హరీష్ గౌడ్





**హుజుర్నగర్ ఆగస్టు 04 (నినాదం ):** హుజూర్‌నగర్ పట్టణ ప్రధాన రహదారిపై కోర్టు ఎదురుగా ఆర్ అండ్ బి మరియు నీటిపారుదల శాఖ వారి ఆధ్వర్యంలో నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్‌లో గత 30,40 సంవత్సరాలుగా స్థానికంగా నివసిస్తూ చేతివృత్తులు, చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్న వారికి షాపుల కేటాయింపులో మొదటి ప్రాధాన్యత కల్పించాలని కోరుతూ బాధితులు హుజూర్‌నగర్ బిజెపి పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ ను కలిసి తమ సమస్యను వివరించారు. బాధితుల విజ్ఞప్తికి స్పందించిన కొండ హరీష్ గౌడ్ బిజెపి పట్టణ నాయకులతో కలిసి మున్సిపల్ కమిషనర్ మరియు మున్సిపల్ చైర్మన్‌లను కలిసి బాధితుల తరపున వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ మాట్లాడుతూ, దశాబ్దాలుగా ఇదే ప్రాంతంలో చేతివృత్తులు, చిన్న వ్యాపారాలు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్న వారిని విస్మరించడం సమంజసం కాదన్నారు. కొత్తగా నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్‌లోని షాపుల కేటాయింపులో స్థానిక బాధితులకు తొలి ప్రాధాన్యత కల్పించి వారి జీవనోపాధికి భరోసా కల్పించాలని కోరారు. అలాగే స్థానిక ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పారదర్శకంగా షాపులను కేటాయించాలని, నిజమైన అర్హులకు న్యాయం జరిగేలా మున్సిపల్ యంత్రాంగం చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బాధితులందరికి న్యాయం జరిగే వరకు బిజెపి అండగా ఉంటుందని భరోసానిస్తూ, ఒకవేళ వారికి ఏమైనా అన్యాయం జరిగితే బాధితుల తరపున ప్రజాస్వామ్యబద్ధంగా పోరాడేందుకు బిజెపి సిద్ధంగా ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ తో పాటు బిజెపి లీగల్ సెల్ నాయకులు పిడమర్తి చంద్రయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శులు గుండా గోపి, రాళ్లబండి రామారావు, మేళ్లచెరువు లక్ష్మణ్, పట్టణ ఉపాధ్యక్షులు పైడిమర్రి విజయ్, యువ మోర్చా అధ్యక్షుడు బలవంత్ సింగ్, పులి నరసింహ, వెంకట్ రెడ్డి, అరుణ్ నాయక్ మరియు బాధితులతో పాటు తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ఆగస్టు 10న జరిగే "జైల్ భరో" కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ & ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ)

### మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యాక్షులు ఎన్ శ్రీనివాస్

### జైల్ భరో కరపత్రం ఆవిష్కరణ....



**మల్కాజిగిరి, ఆగష్టు 4 (నినాదం):** క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తిని రగిలిస్తూ, దేశాన్ని, రైతాంగ, కార్మిక హక్కులను కాపాడుకోవడానికి 2026 ఆగస్టు 10వ తేదీన జరిగే కార్యక్రమం సీఐటీయూ కార్యాలయం నుండి ఈసీఐఎల్ చౌరస్తా వరకు జరిగే ర్యాలీలో మున్సిపల్ కార్మికులు అధిక సంఖ్య లో పాల్గొని జయప్రదం చేయాలనీ సీఐటీయూ యూనియన్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ శ్రీనివాస్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కే ఉన్నికృష్ణలు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మల్కాజిగిరిలో మున్సిపల్ వర్కర్స్ సమావేశంలో మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్పొరేట్ అనుకూల, రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా, బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా సాగిన స్వాతంత్ర్య పోరాటం తరహాలోనే, నేడు దేశ సార్వభౌమత్వాన్ని మరియు రంగాలను కార్పొరేట్ శక్తులకు తాకట్టు పెడుతున్న కేంద్ర విధానాలపై ప్రజలందరూ ఉద్యమించాల్సిన అవసరం ఉందని సంఘాల నాయకులు స్పష్టం చేశారు. బిజెపి ప్రభుత్వం నూతన ఉదారీకరణ విధానాలను తీవ్రంగా అమలు చేస్తూ కార్మికులు దశాబ్దాల తరబడి పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దు చేసింది. దీని స్థానంలో 4 లేబర్ కోడ్‌లను తీసుకొచ్చి కార్మికుల హక్కులను పూర్తిగా కాలరాసింది. ఈ నూతన కోడ్‌ల ద్వారా రోజువారీ పని గంటలను 8 నుండి 12 గంటలకు పెంచడం, యాజమాన్యాలకు పూర్తి స్వేచ్ఛనిస్తూ ఎప్పుడైనా ఉద్యోగులను తొలగించే "హైర్ అండ్ ఫైర్" విధానాన్ని అమలులోకి తేవడం తీవ్ర ఆందోళనకరం. అలాగే కార్మిక సంఘాల గుర్తింపు, తనిఖీ వ్యవస్థలను దెబ్బతీశారు. అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన పథకం, ఐకేపీ వీఓఏ, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఆరోగ్య శాఖ పరిధిలోని కోట్లాది మంది స్కీమ్ వర్కర్లకు కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించకపోగా, పిఎఫ్, ఈఎస్ఐ మరియు సంక్షేమ బోర్డులను పూర్తిగా నిర్వీర్యం చేశారని ఆరోపించారు. గ్రామీణ పేదలకు కొండంత అండగా ఉన్న 'మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం-2005' ను ప్రభుత్వం క్రమంగా నిర్వీర్యం చేస్తోంది. ఈ చట్టానికి "వికసిత్ భారత్ గ్రామ్ జీ" అని పేరు మార్చడమే కాకుండా, కేంద్ర-రాష్ట్రాల నిధుల వాటాను 90:10 నుండి 60:40కి మారుస్తూ నిధుల్లో కోతలు విధిస్తోంది. వేతనాలను పెంచకపోవడం, ఉపాధి రోజులను తగ్గించడంతో పాటు ఉపాధి హామీకి నిధుల కేటాయింపును క్రమంగా ఎత్తివేసే కుట్ర జరుగుతోంది. అంతేకాకుండా ఆహార భద్రతా చట్టంలో సవరణలు చేస్తూ పేదలకు అందే ఉచిత బియ్యం కోటాపై కోతలు విధిస్తూ నిరుపేదల ఆహార భద్రతను దెబ్బతీస్తున్నారని, రాజ్యాంగం ప్రకారం విద్యుత్ అనేది ఉమ్మడి జాబితాలో ఉన్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం "విద్యుత్ సవరణ బిల్లు-2025" ద్వారా విద్యుత్ రంగాన్ని పూర్తిగా తన గుప్పెట్లోకి తీసుకొని ప్రైవేట్ సంస్థలకు అప్పగించే ప్రయత్నం చేస్తోందని, దీనివల్ల రైతులకు అందుతున్న ఉచిత విద్యుత్ విధానానికి మంగళం పాడే ప్రమాదం ఉంది. స్మార్ట్ మీటర్లు, ప్రీపెయిడ్ మీటర్లు బిగించి సామాన్య ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారాన్ని మోపేందుకు సిద్ధమవుతున్నారు. తెలంగాణ వంటి రాష్ట్రాల్లో ఉచిత విద్యుత్ విధానం అమలవుతున్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వ ఒత్తిళ్లు మరియు విధానాల వల్ల భవిష్యత్తులో డిస్కంలు మరిన్ని కష్టాల్లోకి వెళ్లి ప్రైవేటీకరణకు మార్గం సుగుమం అవుతుందని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, పారిశ్రామిక రంగాలు మరియు ప్రజాస్వామ్యవాదులందరూ ఐక్యంగా పోరాడాల్సిన సమయం వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాల్లో అవగాహన ర్యాలీలు



**కోదాడ,ఆగస్టు 4(నినాదం):** అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా అనంతగిరి మండలంలోని శాంతినగర్, బొజ్జగూడెం తండా అంగన్‌వాడీ కేంద్రాల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. బొజ్జగూడెం తండాలో అంగన్‌వాడీ టీచర్లు భువన, వీరమ్మ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించి తల్లిపాల ప్రాముఖ్యతపై నినాదాలు చేశారు. శాంతినగర్ అంగన్‌వాడీ కేంద్రంలో ఆరు నెలలు నిండిన చిన్నారులకు సామూహిక అన్నప్రాసన నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రజిని మాట్లాడుతూ, ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలే ఇవ్వాలని, అనంతరం అనుబంధ పోషకాహారం అందించాలని సూచించారు. తల్లిపాలే బిడ్డకు తొలి టీకా అని, పిల్లల ఆరోగ్యకర ఎదుగుదలకు తల్లిపాలు ఎంతో అవసరమని అంగన్‌వాడీ సిబ్బంది అవగాహన కల్పించారు. కార్యక్రమాల్లో సర్పంచ్ వాడకొప్పుల ఉమ, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## పే స్కేలు అమలు చేయాలి

### 3వ రోజు కొనసాగుతున్న

### వీబీజీ రామ్‌జీ ఉద్యోగుల నిరసన



**హుజుర్నగర్ (మఠంపల్లి)ఆగస్టు 04 (నినాదం ):** ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న గ్రామీణాభివృద్ధి శాఖ (వీబీజీ రామ్‌జీ) ఉద్యోగుల నిరసనలు మూడో రోజుకు చేరుకున్నాయి. రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు మండలంలోని వీబీజీ రామ్‌జీ కార్యాలయం వద్ద ఉద్యోగులు పెన్‌డౌన్, షట్‌డౌన్ నిర్వహిస్తూ విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామీణ ప్రజలకు చేరవేయడంలో తాము కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, ఇప్పటికీ తమకు తగిన పే స్కేలు, బేసిక్ పే స్కేలు అమలు చేయకపోవడం బాధాకరమన్నారు. ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వ సేవలను నిబద్ధతతో అందిస్తున్న తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తమ ప్రధాన డిమాండ్లలో భాగంగా వెంటనే పే స్కేలు అమలు చేయాలని, గత 20 సంవత్సరాలుగా అవుట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న ఉద్యోగులను ఫిక్స్‌డ్ టెన్యూర్ ఎంప్లాయిస్ లుగా (ఎఫ్ టి ఈ)లు కన్వర్ట్ చేయాలని కోరారు. ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకుని తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చే వరకు రాష్ట్ర జేఏసీ ఆదేశాల మేరకు పెన్‌డౌన్, షట్‌డౌన్ నిరసనలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ ఉమ, ఈసీ సందీప్, టీఏలు, సిఓస్ వీబీజీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలతోనే శిశువుకు సంపూర్ణ పోషణ

### – నిపుణుల సూచన



**పెబ్బేరు , ఆగస్టు 04 (నినాదం):** పెబ్బేరు మండలం కంచిరావుపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారుల తల్లులకు తల్లిపాల వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలపై అధికారులు, అంగన్వాడీ సిబ్బంది వివరించారు. నవజాత శిశువుకు పుట్టిన వెంటనే తల్లిపాలు అందించడం అత్యంత అవసరమని, పుట్టిన తొలి ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. తల్లిపాలు శిశువు ఎదుగుదలకు అవసరమైన అన్ని పోషకాలను అందించడమే కాకుండా, రోగనిరోధక శక్తిని పెంపొందిస్తాయని తెలిపారు. తల్లిపాలు ఇవ్వడం ద్వారా తల్లి, బిడ్డ ఇద్దరి ఆరోగ్యానికి మేలు చేకూరుతుందని వివరించారు. అనంతరం ఆరు నెలలు పూర్తి చేసుకున్న చిన్నారులకు గ్రామ సర్పంచ్ ఆరుణమ్మ చేతుల మీదుగా సంప్రదాయబద్ధంగా అన్నప్రాశన కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నారులకు మొదటి సారిగా ఘనాహారం అందిస్తూ వారి ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు ఆకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆరుణమ్మ, పంచాయతీ కార్యదర్శి, ఏసీడీపీఓ, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఆశా కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు, చిన్నారుల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి కోసం ప్రశ్నిస్తే దాడుల!

### అభివృద్ధిలో భాగం పంచుకోవాలనే

### రాజకీయంలోకి చేరాను..

### వార్డ్ మెంబర్ బాధవత్ జనార్దన్




**డోర్నకల్ /మరిపెడ ఆగష్టు 04(నినాదం):** ఉన్నంత విద్యలు చదివి గ్రామ అభివృద్ధిలో భాగం పంచుకోవాలనే ఉద్దేశంతో రాజకీయాల్లోకి వచ్చానని 7 వ వార్డ్ మెంబర్ బాధవత్ జనార్దన్ మీడియాతో మాట్లాడారు. మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం గిరిపురం గ్రామపంచాయతీలో జరుగుతున్న అవినీతి పై గ్రామసభల్లో ప్రశ్నించి నందుకు నాపై భౌతిక దాడికి దిగారన్నారు. ఆరు నెలల వ్యవధిలోనే 10 లక్షల రూపాయల సొమ్మును గ్రామపంచాయతీ కోసం ఖర్చు చేసినట్టు లెక్కలు చూపించారు. అందులో బ్లీచింగ్ పౌడర్ కోసంరెండు నెలల వ్యవధిలోనే 80 వేల రూపాయల పైబడి ఖర్చు చేసినట్టు ఆధా రాలుఉన్నాయని వార్డు మెంబర్ తన ఆవేదనని వ్యక్తం చేశారు. నిజాయితీగా పనిచేసి గ్రామ అభివృద్ధిలో భాగం పంచుకోవాలనేదే ముఖ్య ఉద్దేశమన్నారు. గ్రామసభజరు గుతుండగా అందరి సమక్షంలో నా పై దాడికి వచ్చారనితెలి పారు. కార్యదర్శి,గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్‌లను గ్రామపంచా యతీ లెక్కలను అడగగా,ఎలాంటి సమాచారం ఇవ్వకుండా దాడికి దిగారన్నారు. గ్రామ పార్టీ అధ్య క్షులు లెక్కల విషయంలో తప్పు పట్టిస్తూ నన్ను బెదిరి స్తున్నారన్నారు.

బుధవారం । తెలంగాణ
5 ఆగస్టు 2026
# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## కురవి వీరభద్రుడి హుండీ రూ.53,97,671 లక్షల ఆదాయం



**డోర్నకల్ /కురవి ఆగస్టు 04(నినాదం):** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కురవి శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానంలో భక్తులుతమ భక్తిని మరోసారి చాటుకున్నారు. ఆలయ అధికారుల పర్యవేక్షణలో మంగళవారంహుండీల లెక్కింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆలయ ఈవో నారాయణ మీడియాతోమాట్లాడారు..కురవి ఆలయ హుండీలను తెరిచి నోట్లు,నాణేలను వేరు చేసి అనంతరంగంటల తరబడి లెక్కింపు చేపట్టారు. లెక్కింపు అనంతరం అధికారులు వెల్లడించినవివరాల ప్రకారం,శ్రీ భద్రకాళి అమ్మవారి హుండీ ద్వారా రూ. 13,43,970 ఆదాయంవచ్చింది. అదేవిధంగా శ్రీ వీరభద్ర స్వామివారి ప్రధాన హుండీకి రూ. 40,53,701కానుకలు సమర్పించారు. ఈ రెండు హుండీల ద్వారా మొత్తంగా రూ. 53,97,671ఆదాయంఆలయానికి సమకూరిం దన్నారు. అలాగే భక్తులు సమర్పించిన వెండి, బంగారంకానుకలను తిరిగి ఉండిలో వేయడం జరిగిందన్నారు. కొన్ని దేశాల కరెన్సీ కూడాకురివి వీరభద్రునికి సమర్పించుకున్నారని వాటిని పైసలుగా మార్చుకోవడంజరిగిందన్నారు. ఇటీవల ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చి మొక్కులుచెల్లించుకోవడం,ప్రత్యేక పూజలు చేయించుకోవడంతో ఈ స్థాయిలో ఆదాయంవచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. భక్తులు సమర్పించిన కానుకలను బ్యాంకులో జమ చేయనున్నట్లు ఈవో పేర్కొన్నారు. వచ్చిన ఆదాయాన్ని ఆలయఅభివృద్ధి పనులకు,భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి ఉపయోగిస్తామని అన్నారు. లెక్కింపు చేసిన సొమ్మును బ్యాంక్ లో వేయడంజరిగిం దన్నారు. కురవి వీరభద్ర స్వామి ఆలయం తెలంగాణలోనే ప్రసిద్ధి చెందినశైవ క్షేత్రం. ప్రతి సంవత్సరం వేలాది మంది భక్తులు ఇక్కడికి వచ్చిస్వామివారిని దర్శించుకుంటారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ చైర్మన్‌రవీందర్ రెడ్డి, కమిటీ మెంబర్లు, పరిశీలికులు,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల్లో న్యాయ అవగాహనకు మొబైల్ వ్యాన్

### ఉచిత న్యాయ సహాయంపై ప్రజలకు అవగాహన





**మహాముత్తారం/కాటారం, ఆగస్టు 4(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మొబైల్ లీగల్ అవేర్‌నెస్ వ్యాన్ ద్వారా కాటారం కేంద్రంతో పాటు కాటారం గ్రామపంచాయతీ, ఇబ్రహీంపల్లి, చింతకాని, గొర్లకుంట, మాదారం, మహాముత్తారం గ్రామాల్లో మంగళవారం న్యాయ అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పుప్పాల శ్రీనివాస్ మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందుల కారణంగా న్యాయ సహాయం పొందలేని వారు, కోర్టు కేసుల్లో చిక్కుకున్న బాధితులు, కుటుంబ, సివిల్, ప్రామిసరీ నోట్ తదితర వివాదాల్లో ఉన్న వారు జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించి ఉచిత న్యాయ సహాయం పొందాలని సూచించారు. డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కే. అక్షయ, ప్యానెల్ లాయర్ పారానంది సురేందర్, సూపరింటెండెంట్ రఘురామ్ మాట్లాడుతూ కేసులను రాజీ మార్గంలో పరిష్కరించుకోవడం వల్ల సమయం, ధనం ఆదా అవుతాయని, పరస్పర అవగాహనతో వివాదాలకు ముగింపు పలికి సోదరభావంతో జీవించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాటారం ఆర్డీఓ రవీందర్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ జీ. నవీన్ రెడ్డి, కాటారం సర్పంచ్ పంతకాని సడవలి, ఇబ్రహీంపల్లి సర్పంచ్ సరోజన, చింతకాని సర్పంచ్ పద్మ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది అంబాల దేవేందర్, కే. వెంకటేష్, ఎం. రాజ్‌కుమార్, పారా లీగల్ వాలంటీర్లు లింగమల్ల రమాదేవి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## 10న జరుగు జైల్ భరో ను జయప్రదం చేయండి.




**అమరచింత, అగస్టు 4,( నినాదం):** ఆగస్టు పదిన జరిగే జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘం వనపర్తి జిల్లాఅధ్యక్షులు యస్ అజయ్. ప్రధాన కార్యదర్శి మేకల ఆంజనేయులు పిలుపునిచ్చారు. వనపర్తి జిల్లా కేంద్రం లోమంగళవారం సి ఐ టి యు కార్యాలయం లో జరిగిన జిల్లా కమిటీ సమావేశం అనంతరం విలేకరుల సమావేశం లో మాట్లాడుతు. 1942ఆగష్టు 9ఆనాటి బ్రిటిష్ వారికీ వ్యతిరేకం గా జరిగిన క్విట్ ఇండియా ఉద్యమం స్ఫూర్తి తో ఆగష్టు 10న వ్యవసాయ. కార్మిక. రైతు సంఘాల సంయుక్తశీ గా జైల్ భరో కార్యక్రమం ను దేశవ్యాప్తంగా 550జిల్లాలో చేయనున్నట్లు వివరించారు మహాత్మాగాంధీ ఉపాధి హామీ పతకం పేరు మర్చి కేంద్రం భరించే 90%నిధులను 60%కి తగ్గించి రాష్ట్రలు భరించే 10%ను 40%కి పెంచడం సరికాదని విమర్శించారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు వ్యవసాయ పెట్టుబడికి అయ్యే ఖర్చుకు అదనంగా 50% కలిపి వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులు గతంలో ఢిల్లీలో చేపట్టిన ఆందోళన నేపథ్యంలో రైతులకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇచ్చిన కనీస మద్దతు ధర. రైతు ఉద్యమంలో మరణించిన కుటుంబాలకు ఆర్థిక సహాయం. అక్రమంగా పెట్టిన కేసులను డిమాండ్ చేశారు. 26 కార్మిక చట్టాలను మార్చి 4 లేబర్ కోడ్ లు గా తేవడం సరికాదని తీయబడ్డారు. కార్మికుల కనీస వేతనం పిఎఫ్. గ్రాట్యూటీ ఇన్సూరెన్స్ లాంటి కనీస ప్రమాణాలను అమలు చేయాలని సూచించారు. నీట్ పేపర్ లీకు పై ఆందోళన లు చేపట్టిన విద్యార్థియువకులపై అక్రమంగా పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. నీట్ పేపరు లీకల వల్ల దేశంలో 21 మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని బట్టి విద్యార్థి ప్రతి ఒక్కరికి కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాలని కోరారు. 10న జరిగే కార్యక్రమానికి రైతులు వ్యవసాయకూలీలురైతులు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ దేవన్న,ఎం వెంకటయ్య, సహాయ కార్యదర్శి ,మండ్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పెన్నా సిమెంట్ (అదానీ గ్రూప్)కు వ్యతిరేకంగా హైకోర్టులో ప్రజా న్యాయ పోరాటం



**పాలకవీడు ఆగస్టు 4( నినాదం):** పాలకవీడు మండలం శూన్యపహాడ్ గ్రామం నుండి గణేష్ పహాడ్ గ్రామానికి వెళుతున్న 3కిలోమీటరుల ప్రజా బిటి రోడ్డును రక్షించాలని మంగళవారం హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసినట్లు నక్క శ్రీనివాస్, సైదా నాయక్, అశోక్ నాయక్, నరి నాయక్, రామావత్ భాస్కర్ నాయక్ లు తెలిపారు. పిటిషనర్స్ తరపున హైకోర్టు న్యాయవాది నక్క నవీన్ వాదనలు వినిపిస్తారని అన్నారు. పెన్నా సిమెంట్స్ (అదానీ గ్రూప్స్) మైనింగ్ కోసం ప్రజా రహదారిని మళ్లించే ప్రయత్నం చేస్తున్నారు అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా ధనంతో నిర్మించిన రహదారిని కాపాడాలని,మిషన్ భగీరథ పైప్‌లైన్‌తో పాటు ప్రజా మౌలిక సదుపాయాలకు రక్షణ కల్పించాలి అని, రహదారినిమూసివేయకుండా యథాతథ స్థితిగా కొనసాగించాలని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశామని తెలిపారు. రాజ్యాంగంలోని ఆర్టికల్స్14,19(1)(స),21ఉల్లంఘున జరిగిందని పిటిషన్ దాఖలు చేశామనికేసు గురువారం విచారణ జరిగే అవకాశం ఉందని వారు తెలిపారు.

# విద్యా రంగ సమస్యలను ప్రభుత్వము వెంటనే పరిష్కరించాలి

### టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంగళరావు






**పాలేరు ఆగస్టు 04(నినాదం):** ఉపాధ్యాయ సమస్యలన్నీ విద్యారంగ సమస్యలేనని,వాటి పరిష్కారం పట్ల రాష్ట్ర ప్రభుత్వం,విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. విద్యా శాఖ అధికారుల వైఖరి వల్ల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు క్రమంగా మూతపడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యా రంగానికి 15% నిధుల కేటాయింపు హామీని విస్మరించారని, నాణ్యమైన విద్య పేరుతో పాఠశాలల కుదింపుకు ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభిస్తున్నామని ఘనంగా ప్రకటించినప్పటికీ కేవలం యుకెజి కే పరిమితం చేశారని, ప్రీప్రైమరీ తరగతులను మధ్యాహ్నం 12.00 గంటల వరకే నడపాలన్నారు కానీ ప్రైవేటు పాఠశాలల్లో సాయంత్రం 4.00 వరకు ప్రీప్రైమరీ తరగతులు నడుస్తున్నాయని, ప్రభుత్వ పాఠశాలలకు పంపితే మధ్యాహ్నం 12.00 తర్వాత పసి పిల్లలను ఎవరు చూసుకుంటారని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారని అన్నారు. ప్రాథమిక విద్యకు నష్టదాయకమైన జిఒ 25 ను సవరించాలని కోరుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదని, ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఇద్దరు టీచర్లు,50 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలో తరగతికి ఒక టీచర్ ను నియమించాలని డిమాండ్ చేశారు. నూతన జిల్లాలకు డిఈఒ,రెవెన్యూ డివిజన్ కు ఒక డిప్యూటీ ఇఒ,అన్ని మండలాలకు ఎంఈఒ పోస్టులు మంజూరు చేయాలని, పిఒ 2018 కి అనుగుణంగా సర్వీసు నిబంధనలు రూపొందించి పర్యవేక్షణ అధికారుల పోస్టులు భర్తీ చేయాలని కోరుతున్నా పట్టించుకోవడంలేదని యుయస్పిసి నాయకులు విమర్శించారు. ఆగస్టు 15లోగా బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ చేపట్టాలని, టెట్ లో సర్వీసు వెయిటేజ్ ఇవ్వాలని, స్పెషల్ టెట్ ను సబ్జెక్టు వారీ పేపర్లతో నిర్వహించాలని, సిపిఎస్ రద్దు చేయాలని, మెమో 57 ప్రకారం 2003 డియస్సీ టీచర్లకు పాత పెన్షన్ వర్తింపజేయాలని, విద్యా శాఖ లో బిసి, గిరిజన గురుకులాల టైంటేబుల్ మార్చాలని, మోడల్ స్కూల్స్ ను, ఎయిడెడ్ స్కూల్స్ ను విద్యాశాఖలో విలీనం చేయాలని, కెజిబివి, యుఆర్ఎస్, సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు చేయాలని, జిఒ 317 బాధితులకు న్యాయం చేయాలని, జిఒ 190 అమలు చేయాలని, 5 వాయిదాల కరువు భత్యం (డిఎ) ను వెంటనే ప్రకటించాలని, పిఆర్సీ నివేదికను వెంటనే తెప్పించుకుని అమలు చేయాలని, పెండింగ్ బిల్లులను ప్రతినెల రూ 2000 కోట్ల చొప్పున విడుదల చేయాలని, హెల్త్ కార్డులు పూర్తి స్థాయిలో ఉపాధ్యాయ ఉద్యోగస్తులకు ఆరోగ్య భద్రత కల్పించే విధంగా ఉండాలని ఆయన కోరారు. ఆమేరకు ఆగస్టు 7న నల్ల బ్యాడ్జీలతో పాఠశాలల్లో భోజన విరామ సమయంలో నిరసనలు, ఆనాటి నుండి పిఆర్సీ ప్రకటించేదాకా ప్రతిరోజూ నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు కావాలని యుయస్పిసి పిలుపునిచ్చింది. ఆగస్టు 12,13 తేదీల్లో మండల కేంద్రాల్లో నిరసన ప్రదర్శనలు, తహసీల్దార్లకు మెమోరాండంలు, ఆగస్టు 19 నాడు జిల్లా కేంద్రాల్లో ధర్నాలు నిర్వహించాలని, ఆగస్టు 29న హైదరాబాద్ లో రాష్ట్ర స్థాయి మహాధర్నా నిర్వహించాలని నిర్ణయించారు. అప్పటికీ ప్రభుత్వం స్పందించకుంటే సెప్టెంబర్ లో అసెంబ్లీ సమావేశాల సందర్భంగా చలో అసెంబ్లీ కార్యక్రమం ఉంటుం దని,అన్ని సంఘాలు ఐక్య పోరాటాలకు కలిసి రావాలని, ఉపాధ్యాయులు అందరూ సంఘాలకు అతీతంగా సమస్యల పరిష్కారం కోసం ఈ పోరాటంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. మండల సభ్యత్వ క్యాంపైన్ లో భాగంగా నేలకొండపల్లి మండలం నందు,మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి రామారావు పి గోవిందరావు మండల సబ్ కమిటీ సభ్యులు జై జై ప్రధానోపాధ్యాయులు టి కమలాకర్ రవి,గణేష్, భాగ్యలక్ష్మి, చీనా వెంకన్న, శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వైద్య కళాశాలకు పెద్ది పేరు పెట్టాలి

### తెలంగాణ ఉద్యమకారుల ఫోరం డిమాండ్.. పెద్ది కుటుంబాన్నిపరామర్శించిన రాష్ట్ర నాయకులు.



**నల్లబెల్లి, ఆగస్టు 4 (నినాదం):** తెలంగాణ ఉద్యమంలో విశిష్ట సేవలందించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పేరును నర్సంపేట వైద్య కళాశాలకు నామకరణం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్, ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ చీమ శ్రీనివాసరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. పెద్ది సుదర్శన్ రెడ్డి ఐదో రోజు కర్మ సందర్భంగా నల్లబెల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో ఎనిమిది జిల్లాల నుంచి వచ్చిన 400 మందికి పైగా ఉద్యమకారులతో కలిసి ఆయన పెద్ది చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ చీమ శ్రీనివాసరా వుమాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరగని పోరాటం చేసిన పెద్ది సుదర్శన్ రెడ్డి ఉద్యమ ఆణిముత్యంగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. రాష్ట్ర ఆవిర్భావం అనంతరం నర్సంపేట ప్రాంత అభివృద్ధికి ఆయన చేసిన సేవలు మరువలేనివనికొనియాడారు. రామప్ప లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా దేవాదుల జలాలను రంగయ్య చెరువు, మాదన్నపేట చెరువు, పాకాల సరస్సుకు మళ్లించి వేలాది ఎకరాలకు సాగునీరు అందించారని, నర్సంపేటకు మెడికల్ కళాశాల మంజూరులో కీలక పాత్ర పోషించారని చెప్పారు. నల్లబెల్లి మండలానికి వ్యవసాయ పరిశోధనా కేంద్రం ఏర్పాటు, మిషన్ భగీరథ ద్వారా సురక్షిత తాగునీటి సరఫరా, రహదారులు, చెక్‌డ్యాంల నిర్మాణం వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలను పెద్ది సుదర్శన్ రెడ్డి ముందుండి సాధించారని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేసిన నాయకుడిని కోల్పోవడం రాష్ట్రానికే తీరని లోటని అన్నారు. అనంతరం డాక్టర్ చీమ శ్రీనివాసరావు, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర నాయకులు పెద్ది సతీమణి స్వప్న, కుమారుడు నిదర్శన్ రెడ్డిని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మనోధైర్యం కల్పించారు. పెద్ది ఆశయాలను కొనసాగించాలని, ఆయన సేవలను భావితరాలకు చాటిచెప్పాలనిఉద్యమకారులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల సాంబరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ నందగిరి రజినీకాంత్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షులు చల్లా వెంకటేశ్వర్లు, వివిధ జిల్లాల అధ్యక్షులు, రాష్ట్ర నాయకులు, మహిళా ప్రతినిధులు,ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ధరల పెరుగుదల, ఎంబీఎస్పీపై కేంద్రం వైఫల్యం

### నేలకొండపల్లిలో సిపిఐ నిరసన పోస్టర్ ఆవిష్కరణ.



**పాలేరు ఆగస్టు 04(నినాదం):** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) సమరశంఖం పూరించింది. "బదలావ్ జరూరీ హై - మార్పు కావాలి" అనే నినాదంతో చేపడుతున్న విస్తృత నిరసన ప్రచార కార్యక్రమ పాదయాత్రల పోస్టరను మండల కేంద్రంలోని కర్నాటి కృష్ణయ్య భవనం వద్ద సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ. దేశంలో నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని మండిపడ్డారు. రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర ( ఎం.ఎస్.పి)కు చట్టబద్ధత కల్పించడంలో మరియు కార్మికుల సత్వర హక్కులను పరిరక్షించడంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఈ నిరంకుశ, ప్రజా వ్యతిరేక పాలనకు నిరసనగా ఆగస్టు 6 నుండి 14 వరకు మండలంలోని పలు గ్రామాల్లో ప్రజా చైతన్య పాదయాత్రలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ యాత్రల ద్వారా కేంద్ర ప్రభుత్వ వినాశకర విధానాలను ప్రజల్లో ఎండగడతామని, అనంతరం సెప్టెంబర్ 1న నిర్వహించే 'చలో ఢిల్లీ' కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై పోరాడేందుకు నిర్వహిస్తున్న ఈ పాదయాత్రలు మరియు 'చలో ఢిల్లీ' పిలుపులో నేలకొండపల్లి మండల ప్రజలు, రైతులు, కార్మికులు, యువత విశేషంగా పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కనకబండి సీతారాములు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్, సిపిఐ కౌన్సిల్ సభ్యులు కాశబోయన అయోధ్య, అనంతు పుల్లయ్య, వాసంశెట్టి వేంకటేశ్వర్లు, నాగయ్య స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# పోలీసింగ్ మరింత పటిష్టం చేయండి... ఎస్పీ

### మెట్‌పల్లిలో ఎస్పీ ఆకస్మిక తనిఖీ..

### రాత్రి గస్తీ, వాహన తనిఖీలు పెంచాలని సూచన




**మెట్‌పల్లి, ఆగస్టు 4: ( నినాదం ):** నేరాల నియంత్రణలో అప్రమత్తంగా వ్యవహరిస్తూ ప్రజల కు భరోసా కల్పించేలా పోలీసింగ్‌ను మరింత పటిష్టం చేయాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ (ఐపీఎస్) సూచించారు. మంగళవారం మెట్‌పల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన స్టేషన్ పనితీరు, పెండింగ్ కేసుల దర్యాప్తు, రికార్డుల నిర్వహణ, బీట్ వ్యవస్థ అమలు, రౌడీషీటర్లు, హిస్టరీషీటర్ల పర్యవేక్షణ, సిబ్బంది హాజరు తదితర అంశాలను సమీక్షించారు. స్టేషన్ పరిసరాల పరిశుభ్రతతో పాటు ప్రజలకు అందుతున్న సేవలపై కూడా ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను ఎలాంటి జాప్యం లేకుండా పరిష్కరించాలని, స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విజిబుల్ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయడంతో పాటు గ్రామాల వారీగా సమాచార వ్యవస్థను పటిష్టం చేయాలని సూచించారు. నేరాలను ముందుగానే అరికట్టేందుకు రాత్రి గస్తీ, వాహనాల తనిఖీలు, అనుమానితులపై నిఘా, బీట్ వ్యవస్థను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని ఎస్పీ స్పష్టం చేశారు. రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లు, జైలు నుంచి విడుదలైన నేరస్థుల కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, సీసీ కెమెరాల వినియోగాన్ని విస్తృతంగా ఉపయోగించాలని సూచించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలపై జీరో టాలరెన్స్ విధానాన్ని కొనసాగించాలని, యువతలో డ్రగ్స్‌పై అవగాహన కల్పించాలని ఆదేశించారు. అలాగే సైబర్ నేరాలపై ప్రజలను అప్రమత్తం చేసేందుకు గ్రామాలు, విద్యా సంస్థలు, వ్యాపార సంస్థల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఓటీపీ, కేవైసీ, ఫేక్ ఇన్వెస్ట్‌మెంట్ యాప్‌లు, డిజిటల్ అరెస్ట్ వంటి మోసాలపై ప్రత్యేక ప్రచారం చేపట్టాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగంపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని, మైనర్ల వాహనాల వినియోగం, ప్రమాదకర డ్రైవింగ్, మోడిఫైడ్ సైలెన్సర్లపై కఠిన చర్యలు కొనసాగించాలని ఆదేశించారు. తనిఖీలో డీఎస్పీ రాములు, ఎస్ఐ కిరణ్ కుమార్, రాజు నాయక్‌తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్నారి శ్రేష్టకు ఆశీస్సులు అందించిన మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్



**వైరా, ఆగస్టు 4 (నినాదం ):** వైరా మున్సిపాలిటీ పరిధిలోని బస్టాండ్ ఎదురుగా పాత కూరగాయల మార్కెట్ రోడ్‌లో బాలు, ప్రశాంతి దంపతుల కుమార్తె శ్రేష్ట తొలి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ హాజరై చిన్నారి శ్రేష్టను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దోసపాటి రవి, రాయపూడి వెంకటేష్, రంగా సత్యనారాయణతో పాటు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొని చిన్నారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఆసుపత్రి నైట్ వాచ్‌మెన్ ముజీబ్ మృతికి నివాళి



**పెబ్బేరు, ఆగస్టు 04 (నినాదం):** పెబ్బేరు మున్సిపల్ పరిధిలోని 11వ వార్డుకు చెందిన ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నైట్ వాచ్‌మెన్ ముజీబ్ ఆకస్మిక మృతితో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. గత రెండు దశాబ్దాలుగా ప్రభుత్వ ఆసుపత్రిలో నైట్ వాచ్‌మెన్‌గా విధులు నిర్వహిస్తూ సేవలందించిన ముజీబ్ సోమవారం రాత్రి విధుల్లో ఉండగా గుండెపోటుకు గురై, మంగళవారం ఉదయం ఆసుపత్రిలోనే కన్నుమూశారు. ముజీబ్ మృతి విషయం తెలుసుకున్న మండల వైద్యాధికారి డాక్టర్ రాకేష్ రెడ్డి, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, గతంలో ఇదే ఆసుపత్రిలో పనిచేసిన వైద్యులు ఆయన స్వగృహానికి చేరుకుని పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మానవతా దృక్పథంతో స్పందించిన ప్రస్తుత, మాజీ వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది స్వచ్ఛందంగా విరాళాలు సేకరించి మొత్తం రూ. 36 వేల నగదు ఆర్థిక సాయాన్ని ముజీబ్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ రాకేష్ రెడ్డి మాట్లాడుతూ, ముజీబ్ ఆసుపత్రికి అందించిన సేవలు చిరస్మరణీయమైనవి. ఆయన కుటుంబం అత్యంత నిరుపేదది. కుటుంబాన్ని పోషించే వ్యక్తిని కోల్పోవడం వారికి తీరని లోటు. ప్రభుత్వం కూడా స్పందించి బాధిత కుటుంబానికి తగిన ఆర్థిక సహాయం, ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా అండగా నిలవాలి అని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, ఆశా కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, స్థానికులు పాల్గొని ముజీబ్‌కు నివాళులర్పించారు. ఆయన కుటుంబానికి ధైర్యం చెప్పి, భవిష్యత్తులో కూడా తమ వంతు సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు.

## తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం



**మహాదేవపూర్ ఆగస్టు 4, (నినాదం);** అప్పుడే పుట్టిన శిశువుకు తల్లిపాలు పట్టించడం శ్రేయస్కరమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ అంగన్వాడి సూపర్వైజర్ రమాదేవి అన్నారు. మహాదేవపూర్ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని సూరారం అంగన్వాడి కేంద్రంలో ప్రాజెక్టు అధికారిని అయిత రాధికా రెడ్డి ఆదేశాల మేరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్వైజర్ రమాదేవి మాట్లాడుతూ పిల్లలు పుట్టిన గంటలోపే శిశువుకు తల్లిపాలు పట్టించడం అత్యం త ముఖ్యమని తెలిపారు . శిశువు పుట్టిన వెంటనే తల్లికి వచ్చే పసుపు రంగు పాలు శిశువుకు తొలి టీకాలాగా పనిచేసి రోగ నిరో ధక శక్తిని పెంచుతాయని పేర్కొన్నారు. మొదటి ఆరు నెలలు తల్లి పాలు మాత్రమే శిశువుకు అందించాలని నీరు తేనే లేదా ఆహారం ఇవ్వకూడదని సూచించారు. ఆరు నెలలు దాటిన తర్వాత ఇంట్లో తయారుచేసిన పౌష్టికాహారాన్ని అందిస్తూ తల్లిపాలు రెండు సంవ త్సరాల వరకు పట్టించాలని సూచించారు. అనంతరం అంగ న్వాడీలో అన్నప్రాసన అక్షరాభ్యాసం నిర్వహిం చారు. ఈ కార్యక్ర మంలో సర్పంచ్ మేకల శంకరమ్మ ఉప సర్పంచ్ చల్ల చిన్నన్న హై స్కూల్ ఇన్చార్జి హెచ్‌ఎం రవీందర్ పాఠశాల ఉపాధ్యాయులు అంగన్వాడి టీచర్ చంద్రిక శాంత అంజలి గర్భిణీలు బాలింతలు పిల్లతల్లులు పాల్గొన్నారు.

### పూర్వ విద్యార్థిని సన్మానించిన పాఠశాల యజమాన్యం

**మహాదేవపూర్ ఆగస్టు 4, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్‌మండల కేంద్రంలోని గ్రీన్ వుడ్ పాఠశాలలో విద్యనభ్యసించి నీట్ లో 649ర్యాంక్ సాధించిన పాఠశాల పూర్వ విద్యార్థి దాసరి అశ్వితను పాఠశాలయజమాన్యం ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యా యుడుచల్ల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మండల కేంద్రానికి చెందిన అశ్విత తమపాఠశాలలో ప్రాథమిక విద్యను అభ్యసిం చిందని,నీటిలో ర్యాంక్ సాధించడంఅభినందనీయమని అన్నారు. భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆయనఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఆకుతోట రాజ్ కుమార్ ,విద్యార్థిని తండ్రి దాసరి తోపాటు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బుధవారం । తెలంగాణ
5 ఆగస్టు 2026
# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## సంక్షేమ హాస్టళ్ల సమస్యలపై ఎస్ఎఫ్ఐ సమరభేరి

**శిథిల భవనాలు, నాసిరకం భోజనం, తాగునీటి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని**

**ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తారా సింగ్ డిమాండ్**



**బిజినపల్లి ఆగస్టు 4 నినాదం:** బిజినపల్లి మండలంలోని సంక్షేమ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తారా సింగ్ ఆరోపించారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమరభేరి జీపీ యాత్ర బిజినపల్లి మండలంలో కొనసాగింది. ఈ సందర్భంగా పాలెం గ్రామంలోని సంక్షేమ హాస్టల్‌తో పాటు బిజినపల్లి మండల కేంద్రంలోని ఎస్సీ గురుకుల పాఠశాల, కేజీబీవీ హాస్టల్‌లను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తారా సింగ్ మాట్లాడుతూ పాలెం సంక్షేమ హాస్టల్ భవనం శిథిలావస్థకు చేరుకుందని, విద్యార్థుల భద్రత దృష్ట్యా వెంటనే నూతన భవనాల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. బిజినపల్లి గురుకుల పాఠశాలలో ప్రభుత్వం నిర్దేశించిన మెనూను సక్రమంగా అమలు చేయడం లేదని, నాణ్యతలేని భోజనం అందిస్తున్నారని ఆరోపించారు. విద్యార్థులకు సరిపడా ఆహారం అందించడం లేదని పేర్కొంటూ బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. కేజీబీవీ హాస్టల్‌లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. హాస్టళ్లలో మెనూ అమలు, మౌలిక సదుపాయాల కల్పన, తాగునీటి సమస్య పరిష్కారానికి అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కార్తీక్, నాయకులు హేమంత్, శివకుమార్, భాను ప్రకాష్, నందిని తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ప్రజా వ్యతిరేక పాలనను నిరసించండి

**సిపిఐ జిల్లా కార్యదర్శి కె. విజయ రాములు**



**అమరచింత, ఆగస్టు 4, (నినాదం):** కేంద్రంలోని బిజెపి ప్రజా వ్యతిరేక పరిపాలనను నిర్మూలించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కె. విజయరాములు పిలుపునిచ్చారు. మంగళవారం అమరచింతలోని సిపిఐ కార్యాలయంలో బద్లావ్ జరూరి హై మార్పు కావాలి అనే అంశంపై నియోజకవర్గస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విజయరాములు హాజరై మాట్లాడుతూ బిజెపి ప్రజా వ్యతిరేక పరిపాలనను నిరసిస్తూ ఆగస్టు 6 నుండి 14 వరకు పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ధరల పెరుగుదలను తక్షణమే అరికట్టాలని ప్రతి యువకుడికి ఉద్యోగం కల్పించాలని, పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మిక హక్కులను పరిరక్షించాలని బ్యాలెట్ పేపర్ తో ఎన్నికలను పునరుద్ధరించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులకు కావలసింది తక్కువ వడ్డీకి రుణాలు నీటిపారుదల వసతులు కల్పించినప్పుడే వ్యవసాయ రంగం అభివృద్ధి చెందుతుందన్నారు. గత దశబ్ద కాలంపైగా నరేంద్ర మోడీ ప్రభుత్వం అపూర్వమైన ప్రగతిని సాధించినట్లు ఒక చిత్రాన్ని ప్రాజెక్ట్ చేస్తుందని ఆరోపించారు. కోట్లాదిమంది ప్రజల జీవితాన్నిభవాలు మాత్రం ఇందుకు భిన్నమైన కథనాలు చెబుతున్నాయని నరేంద్ర మోడీ పరిపాలనలో దళిత బలహీన ఆదివాసి వర్గాలు పూర్తిగా కృషించి పోయాయని ఆరోపించారు. దళిత ఆదివాసీలపై ప్రకృతి దాడులు నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ రాజకీయ ప్రచారం పాదయాత్రకు పిలుపునిచ్చినట్టు తెలిపారు. పాదయాత్రలు 2026, సెప్టెంబర్ 1న న్యూఢిల్లీ లోని రామ్ లీలా మైదానంలో జరగబో యేబద్లావ్ జరూరిహై ర్యాలీతో ముగుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మక్తల్ అసెంబ్లీ కన్వీనర్ ఈ శ్రీహరి కోకన్వీనర్ టి నరసింహ, లక్ష్మీ శెట్టి శ్యాంసుందర్ అబ్రహం భాస్కర్ మోష నాగరాజు లక్ష్మీనారాయణ అంజి తో పాటు సిపిఐ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్లాట్లు అమ్మి రిజిస్ట్రేషన్ చేయకుండా మోసం

**మాజీ ఎంపీపీ బంగారు శ్రీనివాసులు పై బాధితుల ఆరోపణ**

**న్యాయం చేయాలంటూ తహసిల్దారును ఆశ్రయించిన బాధితులు**



**అమరచింత, ఆగస్టు 4, (నినాదం):** పిన్నంచర్ల గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ బంగారు శ్రీనివాసులు పిన్నంచర్ల గ్రామ శివారులోని సర్వేనెంబర్ 128లో 4:04 గుంటల భూమిని 81 ప్లాట్లుగా చేసి ప్రజలకు 1997 సంవత్సరంలో విక్రయించారని బాధితులు ఆరోపిం చారు. మోసంపై ఆత్మకూర్ తహసిల్దార్ జె కే మోహన్ ను ఆశ్రయించారు. ఈరోజు, రేపు, ఎల్లుండి అని చెప్పుకుంటూ 30 సంవత్సరాలుగా రిజిస్ట్రేషన్ చేయకుండా ప్లాట్లు కొన్న వ్యక్తులను మోసం చేసుకుంటూ వస్తున్నాడు. ఆ భూమి వ్యవసాయ భూమిగా పెట్టుకొని, రైతుబంధు, రైతు భరోసా డబ్బులు తీసుకుంటూ, వ్యవసాయ భూమిని, నాలా గా మార్చ కుండా ప్రభుత్వ సొమ్మును ( రైతుబంధు, రైతు భరోసా డబ్బులను) యదేచ్చగా దోచుకుంటున్నాడనీ బాధితులు ఆరోపించారు. అదే భూమిని 1996 సంవత్సరం లో పిన్నంచర్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రామస్వామి గౌడ్ కి ప్లాట్లు చేయకముందే అమ్మడం జరిగింది. అక్కడ రామస్వామి దగ్గర డబ్బులు తీసుకుని ప్లాట్ల కొన్న వ్యక్తుల దగ్గర డబ్బులు తీసుకుని, అంటే ఇక్కడ ఇద్దరు (ప్లాట్లు కొన్న వ్యక్తులు, రామస్వామి గౌడ్) దగ్గర డబ్బులు తీసుకొని రెండు విధాలుగా లబ్ధి పొంది పై వ్యక్తులను మోసం చేశాడని ఆరోపించారు. ఈ విషయమై ఎన్నోసార్లు ఊర్లో పంచాయతీ పెట్టిన ఫలితం దక్కలేదు. గత నెల రోజుల కింద పెద్ద ఎత్తున ఊర్లో పంచాయతీ పెడితే, ఎమ్మార్వో దగ్గరికి పోదాము రిజిస్ట్రేషన్ చేస్తానని చెప్పి, ఎమ్మార్వో దగ్గరికి వచ్చేసరికి నాకు ఒక నెల సమయం ఇవ్వండి అని చెప్పి జూన్ నెల 12 తారీకు, నుండి అంటే జూలై 12 తారీకు వరకు, ఆరు నూరైనా ఆరోజు మీకు రిజిస్ట్రేషన్ చేస్తానని చెప్పి, తహసిల్దార్ సాక్షిగా, మాజీ వైస్ ఎంపీపీ కోటేశ్వర్ సాక్షిగా ఒప్పుకొని, నెలరోజులు దాటిన ఇంతవరకు రిజిస్ట్రేషన్ చేయకుండా ప్లాట్లు కొన్న వ్యక్తులను మోసం చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ఎంపీపీ బంగారు శ్రీనివాసులు పై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ కు బాధితులు వినతి పత్రాన్ని అందజేశారు.

## కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జన్ను విజయ్ కుమార్



**మహాదేవపూర్ ఆగస్టు 4, (నినాదం);** జయశంకర్ భూపాలపల్లి జిల్లామహాదేవపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2026--27 విద్యా సంవత్సరానికి గాను దోస్త్ ప్రత్యేక రెండో విడత డిగ్రీ లో ప్రవేశాల కోసం ఈ నెల 6 నుంచి 11వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగుతుందని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జన్ను విజయ్ కుమార్ తెలిపారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న విద్యార్థిని, విద్యార్థులు డిగ్రీ ప్రవేశాల కొరకు దోస్త్ వెబ్‌సైట్ ద్వారా 400 రూపాయలు రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. అలాగే, గత విడతలో ప్రవేశం పొందిన విద్యార్థులకు తమ కోర్సు లేదా మార్చుకునేందుకు ఈ నెల 20, 21 తేదీల్లో ప్రత్యేక అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నాణ్యమైన విద్య, అనుభవజ్ఞులైన అధ్యాపకులు, ప్రభుత్వ సౌకర్యాలతో అందుబాటులో ఉన్న మహాదేవపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో చేరి తమ ఉన్నత విద్యను కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు.

# రోడ్డుపైనే ప్రయాణికుల నిరీక్షణ..

**మరుగుదొడ్లు, తాగునీరు, షెల్టర్, లైటింగ్ వంటి కనీస సౌకర్యాలు కూడా కరువు - వెంటనే బస్టాండ్ నిర్మించాలని ప్రజల డిమాండ్.**

**గుండాల, ఆగస్టు 04 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండల కేంద్రంలో శాశ్వత ఆర్టీసీ బస్టాండ్ లేకపోవడంతో ప్రతిరోజూ వందలాది మంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాష్ట్రంలోని పలు మండల కేంద్రాల్లో ఆధునిక బస్టాండ్లు, ప్రయాణికులకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వచ్చినప్పటికీ, గుండాల మండల కేంద్రంలో మాత్రం నేటికీ బస్టాండ్ నిర్మాణం కలగానే మిగిలిపోయిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని పలు గ్రామాల ప్రజలకు గుండాల ప్రధాన రవాణా కేంద్రంగా ఉన్నప్పటికీ, కనీస ప్రయాణికుల వసతులు లేకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ప్రజలు విమర్శిస్తున్నారు.






**ప్రతిరోజూ వందలాది మంది ప్రయాణికుల రాకపోకలు**

గుండాల మండలంలోని అనేక గ్రామాల ప్రజలు ఉద్యోగాలు, విద్య, వైద్య సేవలు, ప్రభుత్వ కార్యాలయాల పనులు, వ్యాపార అవసరాల కోసం ప్రతిరోజూ గుండాలకు చేరుకుంటున్నారు. ఇక్కడి నుంచి ఇల్లందు, మణుగూరు, హన్మకొండ డిపోలకు చెందిన ఆర్టీసీ బస్సులు నిత్యం రాకపోకలు సాగిస్తున్నాయి. ఉదయం నుంచి రాత్రి వరకు ప్రయాణికుల రద్దీ అధికంగానే ఉన్నప్పటికీ, వారికి వేచి ఉండేందుకు సరైన బస్టాండ్ లేక రహదారి పక్కనే నిలబడాల్సిన పరిస్థితి నెలకొంది.

**ఎండలో మండుతున్న..వర్షంలో తడుస్తున్న ప్రయాణికులు**

వేసవిలో మండే ఎండ, వర్షాకాలంలో కుండపోత వర్షం, చలికాలంలో చలి.. ఏ కాలమైనా ప్రయాణికులకు ఆశ్రయం కల్పించే షెల్టర్ లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చిన్నారులతో వచ్చిన మహిళలు, వృద్ధులు, అనారోగ్యంతో ఆస్పత్రులకు వెళ్లే రోగులు గంటల తరబడి రోడ్డుపైనే నిలబడి బస్సుల కోసం ఎదురుచూడాల్సి వస్తోంది. వర్షం కురిసే సమయంలో చెట్ల కింద లేదా సమీప దుకాణాల వద్ద తలదాచుకోవడం తప్ప మరో మార్గం లేదని ప్రయాణికులు వాపోతున్నారు.

**మహిళలకు మరింత ఇబ్బందికర పరిస్థితి**

మండల కేంద్రంలో ప్రజలకు ఉపయోగపడే మరుగుదొడ్లు లేకపోవడం మహిళలకు తీవ్ర అసౌకర్యంగా మారింది. చిన్నారులతో ప్రయాణించే కుటుంబాలు, వృద్ధులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాగునీటి సౌకర్యం లేకపోవడంతో ప్రయాణికులు ప్రైవేట్ దుకాణాలపై ఆధారపడాల్సి వస్తోంది. ప్రభుత్వం ప్రయాణికుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ప్రకటిస్తున్నప్పటికీ, గుండాలలో మాత్రం ఆ పరిస్థితి కనిపించడం లేదని స్థానికులు అంటున్నారు.

**రాత్రి వేళల్లో భద్రతపై ఆందోళన**

బస్టాండ్ లేకపోవడంతో రాత్రి సమయంలో ప్రయాణికులు రహదారి పక్కనే బస్సుల కోసం వేచి ఉండాల్సి వస్తోంది. సరైన వీధి దీపాలు, లైటింగ్ లేకపోవడంతో మహిళలు, విద్యార్థులు, వృద్ధులు భయాందోళనలకు గురవుతున్నారు. వేగంగా వెళ్లే వాహనాల మధ్య రహదారి పక్కనే నిలబడటం ప్రమాదకరంగా మారుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**ఏళ్లుగా హామీలే.. ఆచరణ మాత్రం శూన్యం**

గుండాల మండలానికి బస్టాండ్ నిర్మించాలని స్థానికులు పలుమార్లు ప్రజాప్రతినిధులు, ఆర్టీసీ అధికారులు, జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటి వరకు స్పష్టమైన చర్యలు కనిపించలేదని ప్రజలు చెబుతున్నారు. ప్రతి ఎన్నికల సమయంలో బస్టాండ్ నిర్మాణ హామీలు వినిపించినప్పటికీ, ఎన్నికలు ముగిసిన తర్వాత సమస్య మళ్లీ మరుగున పడిపోతోందని విమర్శిస్తున్నారు.

**అభివృద్ధి చెందుతున్న మండలానికి బస్టాండ్ అత్యవసరం**

గుండాల మండలం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్న నేపథ్యంలో రవాణా సదుపాయాల విస్తరణ కూడా అత్యవసరంగా మారింది. మండల కేంద్రానికి వచ్చే ప్రజల సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్నందున ఆధునిక బస్టాండ్ నిర్మాణం అవసరమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. వేచి ఉండేందుకు విశాలమైన షెల్టర్, మరుగుదొడ్లు, స్వచ్ఛమైన తాగునీటి వసతి, విద్యుత్ దీపాలు, కూర్చునే బెంచీలు, పార్కింగ్ సౌకర్యం వంటి మౌలిక వసతులు కల్పించాలని కోరుతున్నారు.

**ప్రజల డిమాండ్ ఇదే**

గుండాల మండల కేంద్రంలో శాశ్వత ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణానికి వెంటనే స్థలాన్ని ఖరారు చేసి, అవసరమైన నిధులు మంజూరు చేయాలని స్థానిక ప్రజలు, ప్రజా సంఘాల ప్రతినిధులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. బస్టాండ్ నిర్మాణంతో వేలాది మంది ప్రయాణికులకు ఉపశమనం లభించడంతో పాటు మండల కేంద్రానికి మరింత అభివృద్ధి చేకూరుతుందని వారు అభిప్రాయపడుతున్నారు. అధికారులు ఇకనైనా స్పందించి బస్టాండ్ నిర్మాణానికి చర్యలు ప్రారంభించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



## స్కూల్ బస్సు డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన

**120 మంది డ్రైవర్లకు శిక్షణ.. భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచన**





**మెట్‌పల్లి, ఆగస్టు 4: ( నినాదం):** విద్యార్థుల సురక్షిత ప్రయాణానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని కోరుతూ జగిత్యాల జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో మెట్‌పల్లిలో మంగళవారం స్కూల్ బస్సు డ్రైవర్లు, పాఠశాల యాజమాన్యాలకు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా రవాణా అధికారి సందాని మహమ్మద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మెట్‌పల్లి డీఎస్పీ రాములు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఎస్పీ రాములు మాట్లాడుతూ విద్యార్థుల ప్రాణ భద్రత విషయంలో డ్రైవర్లు ఏమాత్రం నిర్లక్ష్యం ప్రదర్శించవద్దని సూచించారు. రవాణా నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ అప్రమత్తంగా వాహనాలు నడపాలని అన్నారు. జిల్లా రవాణా అధికారి సందాని మహమ్మద్ మాట్లాడుతూ ప్రతి స్కూల్ బస్సులో అటెండెంట్ తప్పనిసరిగా ఉండాలని, బస్సు నడిపే డ్రైవర్‌కు కనీసం ఐదేళ్ల అనుభవం ఉండాలని తెలిపారు. ప్రతిరోజూ ప్రయాణానికి ముందు టైర్లు, బ్రేకులు, స్టీరింగ్‌తో పాటు ఇతర యాంత్రిక వ్యవస్థలను పరిశీలించిన తర్వాతే బస్సులను రోడ్డుపైకి తీసుకురావాలని సూచించారు. అనంతరం ఏఎంవీఐలు జి. శ్రీనివాసరావు, ఎం. సాయిచరణ్, షేక్ రియాజ్‌లు డిఫెన్సివ్ డ్రైవింగ్ విధానాలపై డ్రైవర్లకు అవగాహన కల్పించారు. గతంలో జరిగిన స్కూల్ బస్సు ప్రమాదాలను ఉదాహరణగా వివరిస్తూ, ప్రమాదాలకు దారితీసే కారణాలు, అత్యవసర పరిస్థితుల్లో అనుసరించాల్సిన చర్యలను వివరించారు. ఈ అవగాహన సదస్సులో మెట్‌పల్లి పరిసర ప్రాంతాలకు చెందిన సుమారు 120 మంది స్కూల్ బస్సు డ్రైవర్లు, వివిధ పాఠశాలల యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు. విద్యార్థుల భద్రతకు తొలి ప్రాధాన్యం ఇస్తూ రవాణా శాఖ సూచించిన నిబంధనలను కచ్చితంగా అమలు చేస్తామని వారు ప్రతిజ్ఞ చేశారు.

## ప్రతీ ఇంటా ఇంకుడుగుంత ఉండాల్సిందే..

**ప్రతీ నీటి చుక్కను ఒడిసిపట్టేందుకు చర్యలు..**

**పాలేరు ఆగస్టు 04( నినాదం):** ప్రతీ ఇంటా ఇంకుడు గుంత ఉండాల్సిందేనని నేలకొండపల్లి ఎంపీడీఓ యం. యర్రయ్య సూచించారు. నేలకొండపల్లి మండలం లోని బుద్ధారం,ఆజయ్ తండా, తిరుమలాపురం పంచాయతీ లలో మంగళవారం పర్యటించారు. ఇంకుడు గుంతల పై అవగాహన కల్పించారు. నూతనంగా నిర్మించనున్న గ్రామ సమాఖ్య భవనాల పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నేలకొండపల్లి మండలంలో ప్రతీ నీటి చుక్క ను ఒడిసిపట్టేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రానున్న కాలం నీటి సమస్య తీవ్రంగా ఉండనున్నట్లు తెలిపారు. ఆ సమస్య ను ఎదుర్కునేందుకు జలసిరి కార్యక్రమం ను చేపట్టినట్లు తెలిపారు. మండలం లో 2.368 మంది ఐదు ఎకరాల లోపు రైతులు గుర్తించినట్లు తెలిపారు. వీరిలో అర్హత కలిగిన వారికి పంట కుంటలను మంజూరు చేస్తామని చెప్పారు. అదే విధంగా మండల వ్యాప్తంగా 1630 మంది వ్యక్తిగత ఇంకుడు గుంతలు అవసరమని గుర్తించామని పేర్కొన్నారు. కమ్యూనిటీ ఇంకుడు గుంతలను 109 చోట్ల, డ్రెయినేజీ ముగింపు దగ్గర ఇంకుడు గుంతలకు 44 ప్రాంతాలను ఎంపిక చేసినట్లు తెలిపారు. క్షేత్ర స్థాయిలో సర్వే పూర్తి చేసిన తరువాత రైతుల నుంచి అంగీకార పత్రాలను తీసుకోవాలని సూచించారు. రానున్న వేసవి ని దృష్టిలో ఉంచుకుని జలసిరి పథకం లో నీటిని ఒడిసిపట్టేందుకు అవసరమైన చర్యలు తీసు కుంటున్నట్లు తెలిపారు. అదే విధంగా గ్రామ సమాఖ్య భవనాలను శర వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి యం. శ్రీనివాసరావు, పంచాయతీ సర్పంచ్ లు మేళ్లచెరువు సత్యం, తేజావత్ శివాజీ, క మదన ప్రవీణ్, రాయగూడెం సర్పంచ్ బోయిన వేణు, సొసైటీ మాజీ చైర్మన్ ఆరెకట్ల గురవయ్య, పంచాయతీరాజ్ ఏఈ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు యం. వెంకటేశ్వర్లు, బైరం దినేష్కుమార్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.





## కాకతీయ శివాలయానికి గుర్తింపు తేవాలి

**రిటైర్డ్ ఐఏఎస్ ఛత్రత్ సూచన.. జిల్లా కలెక్టర్, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని హామీ**

**నల్లబెల్లి, ఆగస్టు 4(నినాదం):** నల్లబెల్లి మండలం శనిగరం గ్రామపంచాయతీ రెవెన్యూ పరిధిలోని కాకతీయుల కాలం నాటి ప్రాచీన శివాలయాన్ని హర్యానా క్యాడర్‌కు చెందిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఛత్రత్ మంగళవారంసందర్శించారు. ఆలయ చారిత్రక విశిష్టత, పురాతన నిర్మాణ శైలి, సాంస్కృతిక ప్రాధాన్యతపై గ్రామ సర్పంచ్ ఉట్కూరి అశోక్ ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి, పరిరక్షణ కోసం గతంలో గ్రామపంచాయతీ తరఫున వరంగల్ పురావస్తు శాఖ అధికారులకు, నల్లబెల్లి మండల తహసీల్దార్‌కు లేఖలు పంపిన విషయాన్ని సర్పంచ్ తెలిపారు. ఆలయానికి సంబంధించిన మాన్యం భూములను గుర్తించి సంరక్షించాల్సిన అవసరాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. వివరాలు విన్న రిటైర్డ్ ఐఏఎస్ ఛత్రత్ స్పందిస్తూ, కాకతీయుల చారిత్రక వారసత్వానికి ప్రతీకగా నిలిచిన ఈ శివాలయానికి తగిన గుర్తింపు కల్పించడం అత్యంత అవసరమని అన్నారు. ఆలయంతో పాటు దాని మాన్యం భూములను వెలుగులోకి తీసుకువచ్చి పరిరక్షించేలా జిల్లా కలెక్టర్‌తో పాటు రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఇటువంటి చారిత్రక కట్టడాలను సంరక్షించడం ద్వారా భావితరాలకువారసత్వాన్ని అందించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉట్కూరి అశోక్, పంచాయతీ కార్యదర్శి బి. మధు, జీపీఓ పైడయ్య, గొల్లపల్లి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



## డీప్ సైడ్ 2 బొగ్గు బ్లాక్ సింగరేణికే

**ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం**

**సంబరాల్లో బీజేపీ నాయకులు**



**లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 4 (నినాదం):** మణుగూరు ఓసీ-×× డీప్ సైడ్ బొగ్గు బ్లాక్‌ను సింగరేణి సంస్థకు కేటాయించడంపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీజేపీ అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మణుగూరు పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర బొగ్గు శాఖ మంత్రి కిషన్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, మణుగూరు ఏరియాలోని బొగ్గు బ్లాక్ వేలంపాటలో సింగరేణి సంస్థ, జెన్‌కో మధ్య పోటీ నెలకొన్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో ఆ బొగ్గు బ్లాక్ సింగరేణికే దక్కడం రాష్ట్రంలోని బొగ్గు కార్మికులకు, ఈ ప్రాంత ప్రజలకు శుభపరిణామమని పేర్కొన్నారు. సింగరేణి అభివృద్ధి, కార్మికుల ఉపాధి భద్రత, తెలంగాణ పారిశ్రామిక ప్రగతిని దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని నినాదాలు చేస్తూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## పీహెచ్‌సీని తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో

**కాటారం, ఆగస్టు 04( నినాదం):** జిల్లా వైద్య మరియు ఆరోగ్యాధికారి(డీఎంహెచ్‌వో) డాక్టర్ మధుసూదన్ మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమికఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోనిఓపీ రిజిస్టర్, హాజరు రిజిస్టర్లను పరిశీలించి, వైద్య సేవల నిర్వహణపై ఆరాతీశారు. అనంతరం ల్యాబ్, ఫార్మసీ, ఇన్‌పేషెంట్ (ఐపీ) వార్డు, ఎక్స్‌రేగదిని సందర్శించి అక్కడి సౌకర్యాలను పరిశీలించారు. వర్షాకాల సన్నద్ధతలో భాగంగా కాలానుగుణ వ్యాధులను సమర్థవంతంగాఎదుర్కొనేందుకు అవసరమైన టెస్ట్ కిట్లు, మందులు ఎల్లప్పుడూ తగినంత నిల్వలో ఉండేలా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. గర్భిణీలు,చిన్నారులు, సాధారణ రోగులకు సకాలంలో నాణ్యమైన వైద్య సేవలు అందించాలని,ఆస్పత్రికి వచ్చే ప్రతి రోగిని బాధ్యతతో పరీక్షించి చికిత్స అందించాలనిఆదేశించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ వైద్యాధికారులు డాక్టర్ మౌనిక,డాక్టర్ హారిక, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు తెగిపోయిన రోడ్డు

**మహదేవపూర్ ఆగస్టు 4, (నినాదం);** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెలమండలంలోఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలోని కామన్ పల్లి ముకునూర్గ్రామాల మధ్య రోడ్డు తెగిపోయి రాకపోకలు నిలిచిపోయాయి. దింతో ఆయా గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రెండు గ్రామాల మధ్య తెగిపోయిన రోడ్డునుసంబంధిత అధికారులు మరమ్మత్తులు చేసి ఆయా గ్రామాలకు రవాణా సౌకర్యం మెరుగు

బుధవారం, తెలంగాణ
5 ఆగస్టు 2026
# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## ముందే 9 లక్షలు నిధులు మంజూరు

సంవత్సరాలు గడుస్తున్న వికలాంగుల భవనం



**వెల్పూర్,ఆగస్టు 4(నినాదం):** మాసాయిపేట మండల కేంద్రంలో గత సంవత్సరాల తరబడి నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వికలాంగుల విద్యా భవనం పనులు చేసి మధ్యలో అపారు అనంతరం ముందుగానే నిధులు తొమ్మిది లక్షలు జిల్లా అధికారులు మంజూరు చేసినారు. సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యానికి ఇప్పటికీ భవనం పూర్తి కాకపోవడంతో వికలాంగుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అదేవిధంగా భవనం చుట్టూ ఎలాంటి పరిశుభ్రత పాటించకపోవడం ఉపాధ్యాయుల నిర్లక్ష్యం కనబడుతుంది ఇప్పటికైనా మాసాయిపేట మండలం అభివృద్ధి విషయంలో ఎంతో మంది ప్రజా ప్రతినిధులు మాట్లాడుతారు అని అన్నారు అనంతరం వికలాంగుల భవనం నిధులు కూడా ముందే మంజూరు చేయడం ఆచార్యానికి గురిచేస్తుంది కానీ ఎందుకు నిధులు ఉన్న భవనం పూర్తి చేయకపోవడం అంతర్యమేమిటి అని గుసగుసలు వినబడుతున్నాయి జిల్లా అధికారులు కాంట్రాక్టర్లను వివరాలు అడిగి ఎందుకు నత్త నడక పనులు నడుస్తున్నాయని వికలాంగుల తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు వికలాంగుల విద్యాభ్యాస భవనం నూతన మధ్యలో నిలిపివేశారు

## ప్రపంచ ఆదివాసి దినోత్సవ కరపత్రాలు ఆవిష్కరించిన ఎమ్మెల్యే జారె

కొత్తగూడెం భారీ ర్యాలీని విజయవంతం చేయండి..

ఆదివాసీ సంఘాలు పిలుపు..



**దమ్మపేట, ఆగస్టు 4(నినాదం):** ఈ నెల 9న నిర్వహించనున్న ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలోని ఎమ్మెల్యే కార్యాలయం నందు ప్రత్యేక కరపత్రాలను స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర కోశాధికారి మాట్లాడుతూ.. ప్రపంచ ఆదివాసి దినోత్సవం నాడు ప్రతి గూడెంలోనూ ఆదివాసి జెండాను ఎగురవేసి, జాతి ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. ఆదివాసీల హక్కులను, చట్టాలను రక్షించుకోవడానికి ఐక్యంగా ఉద్యమాలు నిర్మించే దిశగా యువత అడుగులు వేయాలని ఆకాంక్షించారు. ఆగస్టు 9న జిల్లా ప్రధాన కేంద్రమైన కొత్తగూడెంలో ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో భారీ సాంస్కృతిక ర్యాలీ, బహిరంగ సభను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్క ఆదివాసి సోదరుడు హాజరై, సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో జాతీయ నాయకులు తెల్లం రామారావు దొర, ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర నాయకులు తెల్లం వెంకటేశ్వరరావు, ఆదివాసి యువ నాయకులు కాకా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

సర్పంచ్‌లతో టీఎస్ఎన్‌పీడీసీఎల్ డీఈ హర్జీ నాయక్ సమీక్ష.



**నల్లబెల్లి,ఆగస్టు 4 (నినాదం):** వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని టీఎస్ఎన్‌పీడీసీఎల్ డివిజనల్ ఇంజనీర్ (డీఈ) జాటోత్ హర్జీ నాయక్ సూచించారు. మంగళవారం నల్లబెల్లి ఎంపీడీఓ కార్యాలయంలో మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని గ్రామాల్లో విద్యుత్‌కు సంబంధించిన సమస్యలను ఒక్కో సర్పంచ్‌ను అడిగి తెలుసుకున్న ఆయన, ట్రాన్స్‌ఫార్మర్ల లోపాలు, విద్యుత్ లైన్లు, స్తంభాల మరమ్మతులు, లో–వోల్టేజ్ వంటి సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని తక్షణమే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. వర్షాలు, గాలుల కారణంగా ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి లోపాలు తలెత్తినా వెంటనే స్పందించి ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా అందించేలా చర్యలు తీసుకోవాలనిసూచించారు. గ్రామాల్లో ఉన్న విద్యుత్ సమస్యల పరిష్కారానికి శాఖ పూర్తి స్థాయిలో కృషి చేస్తుందని డీఈ హామీ ఇచ్చారు. ప్రజలు కూడా విద్యుత్ భద్రతా నియమాలను పాటిస్తూ, ప్రమాదకర పరిస్థితులు కనిపించిన వెంటనే విద్యుత్ శాఖకు సమాచారం అందించాలనిసూచించారు.
సమావేశంలో విద్యుత్ శాఖ అధికారులు, మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## అటవీ జంతువుల వేట కేసులో ఇద్దరు నిందితుల అరెస్ట్



**తల్లాడ, ఆగస్టు 4(నినాదం ):** తల్లాడ ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని కల్లూరు సెక్షన్‌లో ఇటీవల అక్రమంగా విద్యుత్ తీగలు ఏర్పాటు చేసి ఎలుగుబంటిని హతమార్చిన కేసులో పరారీలో ఉన్న మరో ఇద్దరు నిందితులను అటవీ శాఖ అధికారులు సోమవారం మధ్యాహ్నం చాకచక్యంగా అరెస్టు చేశారు. ఈ కేసులో ఇప్పటికే ముగ్గురు నిందితులను అరెస్టు చేసి సత్తుపల్లి న్యాయస్థానంలో హాజరుపరచగా, న్యాయస్థానం వారిని 15 రోజుల జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపించిన విషయం విదితమే. ఈ కేసులో పరారీలో ఉన్న అజ్మీర కృష్ణ (కొత్తబోడు మల్లె గ్రామం) ఏనుగంటి రామకృష్ణ (లోకారం గ్రామం) కోసం తల్లాడ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ జి ఉమా ఆధ్వర్యంలో ప్రత్యేక రెక్కినిర్వహించి,మంగళవారం ఉదయం వారిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని సత్తుపల్లి న్యాయస్థానంలో హాజరుపరచగా, న్యాయస్థానం 11 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించడంతో ఖమ్మం జిల్లా కారాగారానికి తరలించారు. ఈ సందర్భంగా తల్లాడ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ జి ఉమా మాట్లాడుతూ, అటవీ నేరాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, అటవీ మరియు వన్యప్రాణి సంరక్షణ చట్టాల ప్రకారం నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అడవుల్లో అక్రమ వేట, విద్యుత్ తీగల ఏర్పాటు వంటి నేరాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి. సురేష్ కుమార్, డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, రమేష్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ (కోర్టు డ్యూటీ), నక్క రమేష్, అజమ్ ఆలీ (ఫారెస్ట్ బీట్ ఆఫీసర్), తెనాలి శీను, తేజాద్ కృష్ణ, అంజద్ పాషా, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పెద్ది సేవలకు శాశ్వత గుర్తింపు ఇవ్వాలి

కేయూజేఏసీ నేతల డిమాండ్



**నల్లబెల్లి, ఆగస్టు 4(నినాదం):** తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ పెద్ది సుదర్శన్ రెడ్డి సేవలకు రాష్ట్రప్రభుత్వం తగిన గుర్తింపు ఇవ్వాలని కాకతీయ విశ్వవిద్యాలయ జేఏసీ (కేయూ జేఏసీ) నాయకులు డిమాండ్ చేశారు. పెద్ది సుదర్శన్ రెడ్డి ఐదో రోజు సంతాప కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించిన అనంతరం కేయూజేఏసీ చైర్మన్ డా. సాదు రాజేష్, ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా. సయ్యద్ వలీ ఉల్లా ఖాద్రీ, కేయూ పాలక మండలి సభ్యులు డా. చిర్రా రాజు, జేఏసీ నాయకుడు జోరిక రమేష్ మీడియాతో మాట్లాడారు. వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలోనే కాకుండా ప్రజాప్రతినిధిగా నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధికి పెద్ది సుదర్శన్ రెడ్డి విశేష కృషి చేశారనికొనియాడారు. ఉద్యమ స్ఫూర్తితో ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసిన ఆయన సేవలను ప్రభుత్వం అధికారికంగా గుర్తించాలని కోరారు. నర్సంపేటలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వవైద్య కళాశాలకు పెద్ది సుదర్శన్ రెడ్డి పేరు నామకరణం చేయాలని, వరంగల్‌లో ప్రతిపాదిత నూతన విమానాశ్రయానికి కూడా ఆయన పేరును పెట్టాలని డిమాండ్ చేశారు. పాకాల చెరువు బండ్‌పై పెద్ది సుదర్శన్ రెడ్డి కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసి, తెలంగాణ ఉద్యమానికి ఆయన చేసిన సేవలను చిరస్థాయిగా నిలిపే చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. పెద్ది కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటూ రూ. 10 కోట్ల ప్రత్యేక ఆర్థిక సహాయాన్ని ప్రకటించాలని, ఈ అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకుని వెంటనే అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డా. ఫిరోజ్ పాషా, డా. వి.ఎస్. యాకుబ్ రెడ్డి, నలిగంటి శరత్, డా. భైరపాక ప్రశాంత్, లంక రాజగోపాల్, రామూర్తి, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# నీటిపన్ను వసూలు నిలిపివేయాలని కోరుతూ ధర్నా

మూడేళ్ల పెండింగ్ నీటి బిల్లు వసూలు చేస్తున్న వైరా మున్సిపల్ సిబ్బంది

కౌన్సిల్ సమావేశం లేకుండా. ఆన్లైన్ బిల్లులు ఇవ్వకుండా మాన్యువల్ బిల్లు ఇవ్వడం పై ధర్నాలో

పాల్గొన్న కౌన్సిలర్లు, బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు



**వైరా, ఆగస్టు 4 (నినాదం):** వైరా మున్సిపాలిటీ పరిధిలో గత కొంతకాలంగా వసూలు చేస్తున్న మంచినీటి పన్నుల బకాయిలు ఎలాంటి తీర్మానం లేకుండా సిబ్బంది ఇష్టారాజ్యంగా వసూలు చేస్తున్నారని ఆరోపిస్తూ భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.. ఈ సందర్భంగా మున్సిపల్ బిఆర్ఎస్, సిపిఐ, సిపిఎం కౌన్సిలర్లు కట్టా స్వరూప రాణి, తిరుపతి శివకుమారి, చిలక చిన్న కోటయ్య, కిన్నెర కృష్ణ, మాదినేని సునీత దుర్గాప్రసాద్, నల్లమోతు శైలజ, జిల్లా నాయకులు కట్టా కృష్ణార్జున రావు, బాణాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మున్సిపాలిటీ ఏర్పడిన దగ్గర్నుండి సుమారు 8 సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మంచినీటి పన్నుల వసూళ్లు జరగలేదని, వైరా మున్సిపాలిటీ పరిధిలో సిబ్బంది మూడు సంవత్సరాల బిల్లును ఒకేసారి వసూలు చేస్తూ సామాన్య ప్రజలపై అధిక భారం మోపుతున్నారని దీన్ని అరికట్టేందుకు మున్సిపల్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎలాంటి ఆన్లైన్ బిల్లులు లేకుండా కేవలం ఆఫ్ లైన్ బిల్లుల ద్వారా బిల్లులు వసూలు చేయటంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కనీసం కౌన్సిల్ తీర్మానం లేకుండా త్రాగునీటి బిల్లులు ఎలా వసూలు చేస్తారని కమిషనర్ను ప్రశ్నించారు. దీనికి కమిషనర్ స్పందిస్తూ ఆన్లైన్ బిల్లులు వచ్చేవరకు సిబ్బంది తాగునీటి బిల్లులు వసూలు తాత్కాలికంగా నిలిపివేస్తామని హామీ ఇచ్చారు. వారం రోజుల్లో కౌన్సిల్ సమావేశం నిర్వహించి తీర్మానం ప్రతిపాదిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ మాజీ అధ్యక్షులు మద్దెల రవి, అప్పం సురేష్, మహిళా మాజీ అధ్యక్షురాలు బానోత్ సక్కుబాయి, నాయకులు మాదినేని దుర్గాప్రసాద్, నూకల వాసు, పుల్లయ్య, పాసంగులపాటి శివ, బత్తులరాజు, కొత్త నరసింహారావు, మాచర్ల శంకర్, నరసింహారావు, కట్ట నాగేశ్వరరావు, వేముల శివకృష్ణ, రంజాన్, వజినేపల్లి చక్రవర్తి, గుగులోతు బాలు, వీరన్న, రేచర్ల సైదులు, వల్లెపు రాము తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను అడ్డుపెట్టి తప్పుడు కేసులు పెట్టడం సరికాదు

– బీఆర్ఎస్ నాయకులు



**గుండాల, ఆగస్టు 4 (నినాదం):** మహిళలను అడ్డుపెట్టి రాజకీయ ప్రత్యర్థులపై కేసులు నమోదు చేయించడం నీచమైన రాజకీయ సంస్కృతికి నిదర్శనమని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తెల్లం భాస్కర్, మండల నాయకులు గడ్డం వీరన్న విమర్శించారు. మంగళవారం గుండాల మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావుపై అక్రమ కేసు నమోదు చేయడం సమంజసం కాదన్నారు. ఒక మహిళను అడ్డుపెట్టి గిరిజన నాయకుడిపై తప్పుడు కేసులు బనాయించడం రాజకీయ దురుద్దేశంతో కూడుకున్న చర్య అని ఆరోపించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో, ముఖ్యంగా పినపాక నియోజకవర్గంలో రేగా కాంతారావుకు, బీఆర్ఎస్ పార్టీకి పెరుగుతున్న ప్రజాదరణను చూసి ఓర్వలేకనే రాజకీయ ప్రత్యర్థులు తప్పుడు కేసుల్లో ఇరికించే ప్రయత్నం చేస్తున్నారని వారు పేర్కొన్నారు. మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు బీఆర్ఎస్ నాయకులపై తప్పుడు కేసులు నమోదు చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, అయితే ఇలాంటి చర్యలకు పార్టీ నాయకులు భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. తప్పుడు కేసులతో రాజకీయాలు చేయడం మానుకుని ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని అధికార పక్షాన్ని కోరారు. రానున్న రోజుల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందనే భయంతోనే పార్టీ నాయకులను కేసుల్లో ఇరికించి ప్రజల్లో తప్పుడు సంకేతాలు పంపే ప్రయత్నం జరుగుతోందని వారు ఆరోపించారు. ఇటువంటి రాజకీయ ధోరణిని వెంటనే విరమించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు మొకాళ్ల వీరస్వామి, పార్టీ అధికార ప్రతినిధి టి. రాము, ఎస్సీ సెల్ అధ్యక్షులు నిట్ట రాములు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు గొగ్గేల లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ బుచ్చి రాములు, పార్టీ నాయకులు రాంబాబు, ప్రమోద్, రమేష్, కిరణ్, ఆగయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపును పారదర్శకంగా చేయాలి

సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వై పుల్లయ్య డిమాండ్





**తల్లాడ, ఆగస్టు 4(నినాదం ):** తెలంగాణ ప్రభుత్వం రేవంత్ రెడ్డి మూడు సంవత్సరాల క్రితం ఇచ్చిన వాగ్దానం ప్రకారం వృద్ధాప్య వితంతు తదితర పెన్షన్లు వెంటనే పెంచాలని అలాగే,వ్యవసాయ కార్మికులకు, ఆటో కార్మికులకు ఇస్తానన్న పెన్షన్లు వెంటనే అమలు చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి సివై పుల్లయ్య డిమాండ్ చేశారు. మంగళవారం తల్లాడ మండల కేంద్రంలో ఏనుకూర్ తల్లాడ సంయుక్త మండల కమిటీ సమావేశం ఎస్కే జానీ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథి గా పాల్గొని మాట్లాడుతూ,కేంద్ర ప్రభుత్వం జంతర్ మంతర్లో, దేశంలోని ఇతర ప్రాంతాలలో ఉద్యమంలో పాల్గొన్న వారిపై కేసులు పెట్టడం, అరెస్టులకు పూనుకోవటం దుర్మార్గమైన చర్యని ఆయన విమర్శించారు. కేసులన్ని ఎత్తివేస్తామని ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కేసులను ఉపసంహరించుకోవాలని, అక్రమ అరెస్టులను ఆపాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే, ఉద్యమకారులపై విచక్షణారహితంగా చేసిన అమానుషకాండపై స్వతంత్ర న్యాయమూర్తుల బృందంతో విచారణ జరిపించాలని ఆయన కోరారు. రాష్ట్రంలో ఫీజు రియామెంబర్స్ తక్షణమే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బకాయిలు ఇవ్వకుండా విద్యార్థుల జీవితాలతో, కళాశాల కవితవ్యంతో ఆడుకోవడం సరైనది కాదని పాత బకాయిలు ఇస్తూనే ఫీజు రియంబర్స్ మెంట్ ఏ ఏడాది కా ఏడాది ఇచ్చే విధానం పకడ్బందీగా అమలులోకి తీసుకురావాలని ఆయన కోరారు. రాష్ట్రంలో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించకపోవడం విద్యా శాఖపై ఉన్న నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆయన అన్నారు. యూనివర్సిటీల నుంచి ప్రభుత్వ బడుల దాకా తీవ్ర నిధుల కొరత సమస్యలతో సతమతమవుతున్నాయని, సౌకర్యాలు లేక శిథిల మవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే వేల బడులు మూసివేసారని విద్యాశాఖను ముఖ్యమైన భాగంగా తీసుకుని తగిన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపును పారదర్శకంగా చేయాలని, పైరవీలకు తావివ్వరాదని, అలాగే, ఉద్యమకారులను ఏబీసీడీలుగా వర్గీకరరించి, వారికి ప్రభుత్వ పథకాలని వర్తింపజేయాలని, తక్షణమే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లాలో మిగిలిన పోడు భూములన్నింటికీ పట్టాలు ఇవ్వాలని, అలాగే, గోదావరి జలాలను పాలేరు వరకు మళ్లించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ సంవత్సరం వ్యవసాయ సీజన్లో వర్షాభావ పరిస్థితులు ఏర్పడినందున, పంటలు ఆలస్యంగా ప్రారంభమైనాయని వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి 7500 మరియు 20 కిలోల బియ్యం తదితర జీవన భృతి సౌకర్యాలు కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి రామయ్య, పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి ఎస్కే లాల్ మియా, డివిజన్ నాయకులు ఎలదండి బాబు, పాశం అప్పారావు, డి శ్రీనివాసరావు, ఏనుకూరు తల్లాడ సంయుక్త మండలాల కార్యదర్శి కొండే వెంకటేశ్వర్లు, మండల నాయకులు గడ్డం లింకులు, ఎస్కే జానీ, గొడ్ల పుల్లమ్మ,డి రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్యాబినెట్ ప్రమాణ స్వీకార కార్యక్రమం



**అల్వాల్, ఆగస్టు 4 (నినాదం):** అల్వాల్ నారాయణ పాఠశాలలో క్యాబినెట్ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా ఏజీఎం పురుషోత్తంరెడ్డి, ఎస్సై చంద్రశేఖర్, ప్రిన్సిపాల్ ఉమా, హై స్కూల్ కోఆర్డినేటర్ కిరణ్, హై స్కూల్ అకాడమిక్ డీన్ శైలజ, రజిత, ఈ ఛాన్స్ వైస్ ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి, ఈ కిడ్స్ వైస్ ప్రిన్సిపాల్ హర్షిత, మల్లికార్జున్ ఏవో, పీఈటీలువం శీకృష్ణ, అఖిల్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ప్రార్థనతో ప్రారంభమైంది, ప్రిన్సిపల్ ఉమా విద్యార్థి నాయకులకుతో ప్రమాణ స్వీకారం చేయించి వారి బాధ్యతలను వివరించారు. క్యాబినెట్ సభ్యులకు పాఠశాల క్రమశిక్షణ, పరిశుభ్రత, అభివృద్ధి, కోసం కృషి చేస్తామని క్యాబినెట్ విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు.

## భవన నిర్మాణ పనులను పరిశీలించిన ఎంపీడీవో

మహాదేవపూర్ ఆగస్టు 4, (నినాదం); జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం రాపల్లి కోటలో నిర్మిస్తున్న గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులను రవీంద్రనాథ్ పరిశీలించారు. సందర్భంగా మాట్లాడుతూ నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, నిర్మాణ పనులను సరిత గతిన పూర్తి చేయాలని సూచించారు. అనంతరం గ్రామంలో ఉన్న పూరి గుడిసెలను పరిశీలించి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కళ్ళ గట్టయ్య, పంచాయతీ సెక్రటరీ ప్రసాద్ తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మహిళల సాధికారతకు అవగాహనే మార్గం

సర్పంచ్ బాల్యల రేఖ సుదర్శన్



**బిక్కనూరు, ఆగస్టు 4 (నినాదం):** బిక్కనూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మహిళా సభలో బాల్య వివాహాల నివారణ, మహిళల హక్కులు, మహిళల అవసరాలు, గ్రామ పరిశుభ్రత, చెత్త నిర్వహణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రేఖా సుదర్శన్ మాట్లాడుతూ మహిళల సాధికారతకు అవగాహనే ప్రధాన మార్గమని అన్నారు. బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, మహిళలు తమ హక్కులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అలాగే గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి కుటుంబం చెత్తను సక్రమంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మోహన్ రెడ్డి, ఈఓ మహేష్‌గౌడ్, వార్డు సభ్యులు సురేష్‌గౌడ్, పంచాక్షరి, వేణు, రవి, సుజాత, సిద్దవ్వ, మాధురి, ఐకేపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలే శిశువుకు తొలి రక్షణ కవచం:

కౌన్సిలర్ కట్టా స్వరూప రాణి



**వైరా, ఆగస్టు 4( నినాదం ):** ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా వైరా మున్సిపాలిటీ 5వ వార్డులో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కట్టా స్వరూప రాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కట్టా స్వరూప రాణి మాట్లాడుతూ ప్రతి శిశువుకు తల్లిపాలే సంపూర్ణ ఆహారమని పేర్కొన్నారు. శిశువు పుట్టిన తొలి గంటలోపే ముర్రుపాలు ఇవ్వడం, తొలి ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే అందించడం అత్యంత అవసరమని తెలిపారు. అనంతరం రెండేళ్లు లేదా అంతకంటే ఎక్కువ కాలం ఆహారంతో పాటు తల్లిపాలను కొనసాగించాలని సూచించారు. తల్లిపాలు శిశువులో రోగనిరోధక శక్తిని పెంచి ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు దోహదపడటమే కాకుండా, తల్లికి కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయని చెప్పారు. తల్లిపాలపై ఉన్న అపోహలను తొలగించి, ప్రతి కుటుంబం శిశు ఆరోగ్య పరిరక్షణలో తమ బాధ్యతను గుర్తించి తల్లిపాల ప్రాముఖ్యతను ప్రోత్సహించాలని స్వరూప రాణి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయి నిఖిత, ఏఎన్ఎం లలితా కుమారి , అంగన్వాడి ఉపాధ్యాయురాలు శ్రీదేవి, ఆశా వర్కర్ రేణుక, ప్రమీల,మహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా వార్షికోత్సవాలు



**మల్హర్, ఆగస్ట్ 04 (నినాదం):** మల్హర్ మండలంలోని మల్లారం అంగన్‌వాడీ కేంద్రంలో వార్షికోత్సవాలు, చిన్నారుల అన్నప్రాశన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు సంప్రదాయబద్ధంగా అన్నప్రాశన నిర్వహించి, వారి ఆరోగ్యం, ఆయురారోగ్యాలతో పాటు ఉజ్వల భవిష్యత్తు కలగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో. గ్రామ సర్పంచ్ మేకల రాజయ్య, ఉప సర్పంచ్ అవేర్నని పురుషోత్తం రావు, వార్డు సభ్యులు బాలింతలు, చిన్నారుల తల్లులకు పోషకాహారం, పరిశుభ్రత, పిల్లల ఆరోగ్య సంరక్షణ, సమతుల్య ఆహారం యొక్క ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. అనంతరం చిన్నారులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేసి, వారితో కలిసి వార్షికోత్సవ వేడుకలను ఆనందంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళలు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

పే స్కేల్ అమలు చేయాలంటూ

## ఉద్యోగుల పెన్‌డౌన్, షట్‌డౌన్

కార్యక్రమంలో మండల ఏపీవో

మల్లికార్జున్ విబిజి రాంజీ సిబ్బంది



**బిజినపల్లి ఆగస్టు 4 నినాదం:** తమకు తక్షణమే పే స్కేల్ అమలు చేయాలనే ప్రధాన డిమాండ్‌తో బిజినపల్లి వి.బి.జి. రాంజీ (VBG Ramji) ఉద్యోగులు మంగళవారం నిరసన బాట పట్టారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి (MPDO) కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, విధులు బహిష్కరిస్తూ 'పెన్‌డౌన్, షట్‌డౌన్' కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నాయకులు మాట్లాడుతూ... తమకు వెంటనే పే స్కేల్ వర్తింపజేయాలని, సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న తమ ఇతర సమస్యలను కూడా త్వరితగతిన పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పే స్కేల్ రాక ఉద్యోగులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో మండల ఉద్యోగులు, ఏపీఓ (APO) మల్లికార్జున్, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ రామ్మోహన్ రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్లు ప్రవీణ్ కుమార్, రమేష్, ఏసీఓ నాగరాజు, వెంకటేష్‌లతో పాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు. పే స్కేల్ కోసం ఉద్యమించిన బిజినపల్లి వీబీజీ రాంజీ ఉద్యోగులు: ఎంపీడీవో ఆఫీస్ వద్ద పెన్‌డౌన్, షట్‌డౌన్‌వెంటనే పే స్కేల్ అమలు చేయాలి: బిజినపల్లి ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన బాట పట్టిన సిబ్బందిబిజినపల్లిలో వీబీజీ రాంజీ ఉద్యోగుల ధర్నా: పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం
5 ఆగస్టు
2026


## విద్యార్థులకు ఉచితంగా రోబోటిక్స్ శిక్షణ

# అందించే ఏకైక కళాశాల 'స్ఫూర్తి'

**నారాయణపేట ప్రతినిధి, ఆగస్టు 4, (నినాదం):** ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉచితంగా అందించేందుకు గాను, డిగ్రీ విద్యార్థులను శిక్షకులుగా తీర్చిదిద్దే బృహత్తర కార్యక్రమాన్ని 'సోహం అకాడమీ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్' విజయవంతంగా నిర్వహించింది. స్థానిక స్ఫూర్తి డిగ్రీ కళాశాలలో అకాడమీకి చెందిన 'విద్యలో రోబోటిక్స్' విభాగం ఆధ్వర్యంలో, 'ఏఎండి' సహకారంతో "శిక్షకులకు శిక్షణ" కార్యక్రమం ముగిసింది. ఈ ప్రత్యేక కార్యక్రమంలో మొత్తం 53 మంది విద్యార్థులు పాల్గొనగా, వారిలో 42 మంది విద్యార్థినులు, 11 మంది విద్యార్థులు ఉన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించే ప్రత్యక్ష శిక్షణా తరగతుల్లో వీరు శిక్షకులుగా వ్యవహరించ నున్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రోబోటిక్స్, ఎలక్ట్రానిక్స్, కొత్త ఆలోచనలు, ప్రయోగాలను సమర్థవంతంగా బోధించేందుకు వీరిని సిద్ధం చేశారు. నారాయణపేటలో డిగ్రీ విద్యార్థులకు చదువుతో పాటు జీవిత నైపుణ్యాలను నేర్పించే లక్ష్యంతో ఉచితంగా రోబోటిక్స్ శిక్షణను అందిస్తున్న ఏకైక సంస్థగా స్ఫూర్తి డిగ్రీ కళాశాల నిలిచింది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు రోబోటిక్స్ ప్రాథమికాంశాలు, ఎలక్ట్రానిక్స్, సెన్సార్లు, రకరకాల నమూనాల రూపకల్పన, ఇన్నోవేషన్ సవాళ్లతో పాటు సమర్థవంతమైన సంభాషణ నైపుణ్యాలు, వేదికలపై విషయ ప్రదర్శన, బోధనా పద్ధతులు, చిన్నారులను



ఆకట్టుకునే విధానాలపై ఆచరణాత్మక శిక్షణ ఇచ్చారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో పాల్గొని బోధనా బాధ్యతలు స్వీకరించేందుకు సిద్ధమయ్యారు. కళాశాల ప్రిన్సిపాల్ బి. పద్మ అధ్యాపక బృందం ఈ కార్యక్రమ విజయానికి పూర్తి సహకారం అందించారు. నేటి విద్యార్థులే రేపటి మార్గదర్శకులని సోహం అకాడమీ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ శిక్షణ ద్వారా తయారైన యువ నాయకులు ప్రభుత్వ పాఠశాలల్లోని వేలాది మంది విద్యార్థులకు సాంకేతిక విద్యను ఉచితంగా చేరువ చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. సహదేవ్



కొమరగిరి స్థాపించిన సోహం అకాడమీ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ స్వచ్ఛంద సంస్థ, ఇప్పటికే తెలంగాణలోని 33 జిల్లాల్లో దాదాపు లక్ష మందికి పైగా విద్యార్థులకు ఉచితంగా సాంకేతిక శిక్షణను అందించింది. దీంతో పాటు సోహం లీడర్‌షిప్, సోహం యోగా, సోహం సుస్వర వంటి ఇతర సామాజిక వికాస కార్యక్రమాలను కూడా సమ్మిళితంగా నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమానికి సహకరించిన 'ఏఎండి' సంస్థకు, ప్రిన్సిపాల్ బి. పద్మ కు, అధ్యాపకులకు, శిక్షణ అందించిన వారికి సోహం ప్రతినిధులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఆక్రమణదారుల ఆగడాలు..

# రూ.3.5 లక్షల పంట నష్టం

### జోగి దుర్గాప్రసాద్ ఆవేదన



**ములకలపల్లి ఆగస్టు 04 ( నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం తమ భూమిని ఆక్రమించుకునేందుకు కొందరు వ్యక్తులు యత్నిస్తూ, నిబంధనలకు విరుద్ధంగా పంటలను ధ్వంసం చేశారని ములకులపల్లి మండలం కమలాపురం గ్రామానికి చెందిన అనగా జోగి దుర్గాప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుడి కథనం ప్రకారం ?కమలాపురం రెవెన్యూ గ్రామంలోని సర్వే నంబర్ 50/1/17లో ఉన్న 10 ఎకరాల పట్టా భూమి తమ తాత నరసింహం ద్వారా సంక్రమించింది. గత 20 సంవత్సరాలుగా ఈ భూమిని సాగు చేసుకుంటూ జీవిస్తున్నట్లు తెలిపారు. కాగా, గత రెండు నెలలుగా తమ గ్రామానికి చెందిన శారీరి వెంకన్న తండ్రి: అర్జున్, పాలెం సిద్ధు, పాలెం భద్రు తండ్రి: వెంకన్న అనే వ్యక్తులు తమ భూమిపై గొడవలకు దిగుతున్నారని తెలిపారు. ?ఈ విషయమై స్థానిక తహసీల్దార్ పోలీసులకు రక్షణ కల్పించాలని ఆదేశించినప్పటికీ, పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని బాధితుడు ఆరోపించారు. ఈ క్రమంలో ఈ నెల 27న సదరు వ్యక్తులు, వారి అనుచరులతో కలిసి తాము సాగు చేసిన పత్తి పంటను,జామాయిల్ తోటలను ధ్వంసం చేశారని పేర్కొన్నారు. పత్తి మొక్కలను, జామాయిల్ మొక్కలను పీకివేసి తగులబెట్టడంతో సుమారు ?3,50,000 (మూడు లక్షల యాభై వేల రూపాయలు) మేర ఆర్థిక నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. ?అంతేకాకుండా, దౌర్జన్యంగా భూమిని లాక్కుంటామని తమను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని దుర్గాప్రసాద్ తెలిపారు. పత్రికల ద్వారా తమకు న్యాయం జరిగి, తగిన రక్షణ లభించేలా సహాయపడాలని బాధితుడు విజ్ఞప్తి చేశారు.

## ఫీచరలో నూతనంగా నిర్మించిన ఎస్ ఎస్ జి(వి వో) భవనం ప్రారంభోత్సవం





**లక్ష్మణ్ చందా, ఆగస్టు 4 ( నినాదం ):** లక్ష్మణచందా మండలం పీచర గ్రామం లో రూ. 10 లక్షలతో నూతనంగా నిర్మించిన మహిళా స్వయం సహాయక సంఘాల (S.H.G.) వి.ఓ. (Villa ge Organi zation) భవనాన్ని బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ, మహిళా సంఘా ల బలోపేతం, గ్రామీణ మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇలాంటి మౌలిక సదుపాయాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. మహిళల సాధికారతకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, స్వయం సహాయక సంఘాలను మరింత బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తిప్పని రాజేశ్వర్, మండల నాయకులు ముత్యం రెడ్డి, మాజీ ఎంపీపీ అడ్వాల రమేష్, మాజీ సర్పంచ్ ముత్యం రెడ్డి, ఓస రాజు, జీవన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, మహిళా సమైక్య సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కాపు కాస్తున్న మృత్యువు

### మిషన్ భగీరథ అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల ఆందోళన

**చింతలమానేపల్లి, ఆగస్టు 4(నినాదం ):** చింతలమానేపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయానికి వెళ్లే ప్రధాన రహదారి పక్కన ఉన్న మిషన్ భగీరథ వాటర్ సప్లై గేట్ వాల్ వద్ద ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంవత్సరాల క్రితం గేట్ వాల్ చుట్టూ సిమెంట్ గోడలు నిర్మించినప్పటికీ, దానిపై కప్పు ఏర్పాటు చేయకపోవడంతో అది లోతైన గుంతలా మారింది. ప్రధాన రహదారి కావడంతో నిత్యం వాహనాల రాకపోకలు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా వర్షాకాలంలో వాహనాలు అదుపుతప్పి ఆ గుంతలో పడే ప్రమాదం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు. ఇదే ప్రాంతంలో సుమారు ఆరు నెలల క్రితం జరిగిన ద్విచక్ర వాహన ప్రమాదంలో ఓ యువకుడికి రెండు చేతులు విరిగిన ఘటనను గుర్తుచేస్తూ, మరోసారి ఇలాంటి ప్రమా



దాలు జరగక ముందే అధికా రులు స్పందిం చాలని కోరుతు న్నారు. అదేవిధ ంగా, ప్రతి బుధ వారం మండల కేంద్రంలో వారసంత నిర్వహించబడుతుండటంతో ఈ మార్గంలో రద్దీ మరింత పెరుగుతుందని, గ్రామపంచాయతీ కార్యాలయానికి వెళ్లే ప్రధాన దారి కూడా ఇదే కావడంతో ప్రజల రాకపోకలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. అందువల్ల ప్రమాదాలు జరగకముందే మిషన్ భగీరథ అధికారులు వెంటనే స్పందించి గేట్ వాల్‌పై రక్షణ కప్పు ఏర్పాటు చేయాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# సేవా కార్యక్రమాలతో డా. ఇ. ప్రసాదరావు జన్మదిన వేడుకలు

### అనాథ, వృద్ధాశ్రమాలకు నిత్యావసర సరుకులు, రూ.50 వేల ఆర్థిక సహాయం అందజేసిన పారమిత విద్యార్థులు

**కరీంనగర్, ఆగస్టు 4(నినాదం):** పారమిత విద్యాసంస్థల అధినేత డా. ఇ. ప్రసాదరావు జన్మదినాన్ని పురస్కరించుకుని పారమిత ఫిలాంత్రఫీ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అనాథ, వృద్ధాశ్రమాలకు నిత్యావసర సరుకులు, ఆర్థిక సహాయం అందజేసి సేవా స్ఫూర్తిని చాటారు. రామడుగు మండలం వెలిచాల గ్రామంలోని స్పందన అనాథ, వృద్ధుల ఆశ్రమంతో పాటు జమ్మికుంటలోని స్పందన స్వచ్ఛంద సేవా సంస్థకు 8 క్వింటాళ్ల బియ్యం, 17 కిలోల చింతపండు, 60 కిలోల పప్పుధాన్యాలు, 35 లీటర్ల వంటనూనె అందించారు. అదనంగా పారమిత విద్యాసంస్థల యాజమాన్యం తరఫున రూ. 50 వేల నగదు సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డా. ఇ. ప్రసాదరావు మాట్లాడుతూ, విద్యార్థుల్లో చిన్నప్పటి నుంచే దానగుణం, సేవాభావం, సామాజిక బాధ్యత పెంపొందించాలనే లక్ష్యంతో ఫిలాంత్రఫీ ట్రస్ట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమాజంలోని



అవసరమైన వారికి అండగా నిలవడం ద్వారా మానవతా విలువలను అలవర్చే కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని పేర్కొన్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, రశ్మిత, రాకేశ్, ప్రాచీ, అనుకర్‌రావు, వినోదరావు, వి.యు.ఎం. ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాషాయాన్ని వదిలి గులాబీ కండువా కప్పుకున్న సర్పంచులు

### ఇల్లందకుంట మండలంలో బిజెపికి భారీ షాక్

### కేటీఆర్ సమక్షంలో పార్టీలో చేరిన ప్రజా ప్రతినిధులు



**ఇల్లందకుంట, ఆగస్టు 4 (నినాదం):** హుజూరాబాద్ నియోజకవర్గం లోని ఇల్లంతకుంట మండలం లో బీజేపీకి పార్టీ కి మాజీమంత్రి మల్కాజిగిరి ఎంపీ బిజెపి నేత ఈటల రాజేందర్ కు భారీ షాక్ తగిలింది. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో బిజెపి గుర్తుపై ఈటెల మద్దతుతో గెలుపొందిన ముగ్గురు సర్పంచులు మంగళవారం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో గులాబీ కండువా కప్పుకున్నారు.

**బీఆర్ఎస్‌లోకి ముగ్గురు సర్పంచ్‌లు..**

హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆధ్వర్యంలో కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. ఇల్లంతకుంట మండలానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు బీఆర్ఎస్ పార్టీ వైపు అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగా హైదరాబాద్ లో నందినగర్ నివాసం లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గారు గంగుల కమలాకర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో సిరిసేడు సర్పంచ్ కుమార్ –శ్యామల వంతడుపుల సర్పంచ్ రాజేష్ – మాధవి టేకుర్తి సర్పంచ్ శ్రీనివాస్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సర్పంచ్ లు మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం సాధించిన అభివృద్ధి, సంక్షేమం ప్రజల మనసుల్లో ఇప్పటికీ చెక్కుచెదరలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. బీజేపీ కూడా ప్రజా సమస్యలను పట్టించుకోకుండా రాజకీయాలకే పరిమితమైందని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పాలనలపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొందని, గ్రామస్థాయిలో ఆ రెండు పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ వైపు చూస్తున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో మరింత మంది నాయకులు, ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని వెల్లడించారు. హుజూరాబాద్‌లో బీఆర్ఎస్ బలం రోజురోజుకూ పెరుగుతోందని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్, బీజేపీల నుంచి మరిన్ని చేరికలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ మాజీ ఎంపీపీ వెంకటేష్ పాల్గొన్నారు.

## ప్రజల రాకపోకలకు అంతరాయం లేకుండా తాత్కాలిక వంతెన పునరుద్ధరణ పనులను వేగంగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్





**కామారెడ్డిప్రతినిధి, ఆగస్టు 4(నినాదం):** లింగం పేట మండలం లింగంపల్లి కుర్దు గ్రామం వద్ద ఇటీవల కురిసి న భారీ వర్షాలు, వరదల కారణ ంగా దెబ్బతిన్న తాత్కాలి క వంతెన పునరుద్ధరణ పనులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వంతెన పునరుద్ధరణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత ఇంజ నీరింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. పనుల నిర్వహణలో నాణ్యతకు ఎలాంటి రాజీ పడకూడదని, భవిష్యత్తులో కూడా ప్రజలకు ఇబ్బం దులు కలగకుండా బలమైన నిర్మాణ ప్రమాణాలను పాటించాలని సూచిం చారు. వంతెన మరమ్మతు పనులు పూర్తయ్యే వరకు గ్రామస్తుల రాకపోకలకు అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గా లు, అవసరమైన భద్రతా చర్యలు ఏర్పాటు చేయాల ని రెవెన్యూ, పోలీసు మరియు సంబం ధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజల ప్రాణ భద్రత కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, వరద ప్రభావిత ప్రాంతాల్లో నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని తెలిపారు. వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమ త్తంగా ఉండి ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తూ ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమ ంలో జిల్లా పోలీసు సూపరింటెండెంట్, రాజేశ్ చంద్ర ఎల్లారెడ్డి రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్‌డీ ఓ) సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సీ.ఎం.ఆర్ ధాన్యం బియ్యం నిర్వహణలో పారదర్శకతను పాటించాలి

### సీ.ఎం.ఆర్ రైస్ మిల్లులలో నమోదైన కేసులపై సీపీ సాయిచైతన్య సమీక్ష

**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 4 (నినాదం) :** సీ.ఎం. ఆర్ ధాన్యం, బియ్యం నిర్వహణలో పారదర్శకతను పాటించాలని, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు. మంగళవారం పోలీసు కమిషనరేట్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సీపీ సీ.ఎం.ఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) రైస్ మిల్లులలో చోటుచేసుకున్న అవకతవకల నేపథ్యంలో ఇప్పటివరకు నమోదైన కేసుల పురోగతిపై



సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నమోదైన కేసుల దర్యాప్తు పురోగతి, స్వాధీనం చేసుకున్న ధాన్యం, బియ్యం, సంబంధిత రికార్డుల పరిశీలన, నిందితులపై తీసుకుంటున్న చట్టపరమైన చర్యలు, మిగిలిన కేసుల విచారణ వేగవంతం చేయడం తదితర అంశాలపై సీపీ సమగ్రంగా సమీక్షించారు. సివిల్ సప్లై శాఖ అధికారులు, పోలీసు అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించా రు. భవిష్యత్తులో ఇటువంటి అవకతవకలు పునరావృతం కాకుండా నిరంతర తనిఖీలు నిర్వహించి, నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు డీసీపీ (అడ్మిన్) శుభం ప్రకాష్, జిల్లా సివిల్ సప్లై అధికారి శ్రీకాంత్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్స్ శ్రీధర్ రెడ్డి, మల్లేష్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ అంజయ్య, జిల్లా సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ ప్రవీణ్, జిల్లా అసిస్టెంట్ సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ అరవింద్ రెడ్డి, రైస్ మిల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దయానంద్ గుప్తా, రాష్ట్ర రైస్ మిల్ అసోసియేషన్ సెక్రటరీ వడ్డీ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## నేడు మంథనిలో గంగమ్మ తల్లి బోనాల జాతర

**మంథని, ఆగస్టు 4 (నినాదం):** గంగపుత్రుల కుల దైవమైన గంగమ్మ తల్లి బోనాల జాతరను మంథని గంగపుత్ర (బెస్త) సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించనున్నట్లు గంగపుత్ర బోనాల జాతర నిర్వహణ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంథని మునిసిపల్ పరిధిలోని బోయినిపేట నాగులమ్మ గుడి వద్ద నుండి గంగపుత్ర బోనాల జాతర ప్రారంభమవుతుందని మంథని గోదావరి నది తీరం వరకు సాగే బోనాల జాతరలో భక్తులు పెద్ద ఎత్తున బోనాల సమర్పించుకుని గంగమ్మ తల్లికి పూజలు నిర్వహించాలని గంగపుత్ర బోనాల జాతర నిర్వహణ కమిటీ సభ్యులు గంధం వెంకటస్వామి అంబటి సతీష్, అంకరి శివ మురళి, అంబటి శ్రీనివాస్, బోయిని నారాయణ తో పాటు తదితరులు పేర్కొన్నారు. ఈ జాతరకు అతిరథ మహారథులు, మంథని నియోజకవర్గ గంగపుత్ర కులబాంధవులు పెద్ద ఎత్తున హాజరై అమ్మవారి ఆశీస్సులు తీసుకోవాలని గంగపుత్ర కోరారు.

# సీజనల్ వ్యాధుల నియంత్రణకు అప్రమత్తంగ ఉండాలి

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.సంధ్య కిరణ్మై

**గద్వాల ప్రతినిధి ఆగస్టు 4 (నినాదం):** సీజనల్ వ్యాధుల నియంత్రణకు అప్రమత్తంగా ఉండాలని డిఎంహెచ్ఓ సంధ్య కిరణ్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కార్యాలయంలో ప్రోగ్రామ్ అధికారులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సూపర్వైజరీ సిబ్బందితో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగ ఆమె మాట్లాడుతూ , జిల్లాలో అమలవుతున్న జాతీయ, రాష్ట్ర ఆరోగ్య కార్యక్రమాల పురోగతిని సూచికల వారీగ సమీక్షించి, అన్ని కార్యక్రమాల లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసి మెరుగైన ప్రగతి సాధించాలని అధికారులను ఆదేశించారు. సూపర్వైజరీ సిబ్బంది అన్ని ఆరోగ్య కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షిస్తూ, ఫీల్డ్ సిబ్బందికి ఎప్పటికప్పుడు సూచనలు, సలహాలు అందించి కార్యక్రమాలను సమర్థవంతంగ అమలు చేయాలని తెలిపారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని మలేరియ, డెంగీ, చికున్‌గున్యా వంటి సీజనల్ వ్యాధుల నియంత్రణకు అన్ని రకాల నివారణ చర్యలు చేపట్టాలని, ప్రజల్లో విస్తృతంగ అవగాహన కల్పించి వ్యాధులు వ్యాపించకుండ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫీల్డ్ సిబ్బంది అప్రమత్తంగ ఉండి నిరంతర ఆరోగ్య సేవలు అందించాలని ఆదేశించారు. నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్ ( ఎన్ సి డి ) సర్వేను క్రమం తప్పకుండ నిర్వహిస్తూ, అర్హులందరికీ స్క్రీనింగ్ చేపట్టి, అనుమానిత



కేసులను వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, స్క్రీనింగ్ శాతం పెంచడంతో పాటు ఫాలోఅప్‌ను కూడ తప్పనిసరిగ నిర్వహించాలని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన, నిరంతర ఆరోగ్య సేవలు అందించాలని, గర్భిణిగ గుర్తించిన వెంటనే ప్రతి గర్భిణీని నమోదు చేసి అవసరమైన అన్ని పరీక్షలు, సేవలు, వ్యాధి నిరోధక టీకాలు సమయానికి అందేల చూడాలని సూచించారు. ప్రతి చిన్నారికి పూర్తి స్థాయి వ్యాధి నిరోధక టీకాలు అందేల చర్యలు తీసుకోవాలని, అన్ని రకాల అవసరమైన మందులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవాఖానాల్లో అందుబాటులో ఉండేల పర్యవేక్షించాలని తెలిపారు. అన్ని ఆరోగ్య కేంద్రాల్లో ఓపీ సేవలను ఉదయం 9.00 గంటల నుంచి సాయంత్రం



4.00 గంటల వరకు నిరంతరంగ నిర్వహించాలని, సూపర్వైజరీ సిబ్బంది సమయపాలన పాటించి సేవలందించాలన్నారు. ఎచ్ ఎమ్ ఐ ఎస్, ఎం సి హెచ్ పోర్టల్‌లలో ప్రతిరోజూ సమాచారాన్ని నమోదు చేయాలని, ప్రతి ఆరోగ్య కార్యక్రమం లక్ష్యాల సాధనపై పీహెచ్సీపి హెచ్ సి వారీగ సమీక్ష నిర్వహించి నిర్దేశించిన గడువులోనే ప్రగతి సాధించేల ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా స్థాయి ప్రోగ్రామ్ అధికారులు, సూపర్వైజరీ సిబ్బంది పాల్గొన్నారు. సమావేశంలో వివిధ ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతమైన అమలుపై పలు సూచనలు, మార్గదర్శకాలు జారీ చేశారు.

# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

### జంగంపల్లి సమస్యల పరిష్కారానికి షబ్బీర్ అలీ హామీ

-సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి తక్షణ చర్యలకు ఆదేశాలు



**బిక్కనూరు, ఆగస్టు 4 (నినాదం):**
కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలం జంగంపల్లి గ్రామానికి చెందిన కాం గ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీని హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి గ్రామంలో నెలకొన్న పలు సమ స్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. గ్రామ సమస్య లను ఓపికగా విన్న షబ్బీర్ అలీ వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి జంగంపల్లి గ్రామా నికి సంబంధించిన సమస్యలను ప్రాధాన్యతతో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించా లని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. ఈ సందర్భంగా గ్రామ ఉపసర్పంచ్ ప్రకాష్, వార్డు సభ్యుడు రవి, సిద్ధారములు, మాజీ సర్పంచ్ నర్సింలు, టెంపుల్ డైరెక్టర్ కార్తీక్, ఆనంద్, బాలనర్సవ్వ, రామస్వామి, ఫయాజుద్దీన్, రమేష్ గౌడ్, దుర్గయ్య, అర్చన, లింగం బాలయ్య, రాజు, ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో

- డా. మధుసూదన్
- టీబీ, ఎన్‌సీడీ స్క్రీనింగ్‌ను విస్తృతం చేయాలని ఆదేశాలు



**మల్హర్, ఆగస్ట్ 04 (నినాదం):**
మల్హర్ మండలంలోని తాడిచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డీఎంహెచ్‌వో డా. మధుసూదన్, ఆకస్మికంగా తనిఖీ చేశా రు. ఆయనతో పాటు ఎం సి హెచ్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. శ్రీదేవి, ఎన్ సీ డి ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. దేవేందర్, ఎన్ వీ బి డి సీ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. సందీప్, డి ఎల్ ఓ పాల్గొన్నారు. తనిఖీలో భాగంగా వైద్య సిబ్బంది హాజరు పట్టిక, ఓపీ రిజిస్టర్, మందుల నిల్వలు, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన ఆశా డే సమావేశంలో ఎన్ సీ డి స్క్రీనింగ్, ఎ ఎన్ సీ నమోదు, ప్రసవాలు, మెడికల్ క్యాంపులు, టీబీ నియంత్రణ తదితర జాతీయ, రాష్ట్ర ఆరోగ్య కార్యక్రమాలపై సబ్‌సెంటర్ వారీగా సమీక్ష నిర్వహించారు. పనితీరు తక్కువగా ఉన్న సబ్‌సెంటర్లలో సేవలను మెరుగుపరచాలని, ప్రతి సబ్‌సెంటర్ పరిధిలో టీబీ స్క్రీనింగ్ మెడికల్ క్యాంపులు నిర్వహించాలని, ఎన్ సీ డి, స్క్రీనింగ్‌ను మరింత పెంచాలని డీఎంహెచ్‌వో వైద్య సిబ్బందికి సూచించారు. అనంతరం వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా పీహెచ్‌సీ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డా. మధుసూదన్, డా. శ్రీదేవి, డా. దేవేందర్, డా. సందీప్, నాగరాణి, డి డి ఎం, మధుబాబు, డి పి ఓ చిరంజీవి, తాడిచర్ల పీహెచ్‌సీ వైద్యాధికారి డా. వినయ్ భాస్కర్‌తో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

### అంగన్వాడీ కేంద్రంలో తల్లి పాల వారోత్సవాలు

-ఘనంగా నిర్వహించిన అన్న ప్రసన్న వేడుకలు


-ముఖ్య అతిథిగా హాజరైనా సర్పంచ్ కటికి కిరణ్‌కుమార్



**తల్లాడ, ఆగస్టు 4(నినాదం):**
తల్లాడ మండల కేంద్రం లోని మల్లారం 4వ అంగన్వాడీ కేద్రంలో అన్న ప్రసన్న వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. అలాగే తల్లి పాల వారోత్సవాలు కుడా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్లారం సర్పంచ్ కటికి కిరణ్ కుమార్ హాజరై పిల్లలకు అన్న ప్రసన్న వేడుక కార్యక్రమం దెగ్గర ఉండి చేపించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ కటికి కిరణ్ మాట్లాడుతూ అంగన్ వాడిలో పిల్లలకు, గర్భిణీ లకు మరియు బాలింతలకు పోషకాహారం అందించడం జరుగుతుందని వీటిని అందరూ వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కటికి. కిరణ్ కుమార్, ఉప సర్పంచ్ గుర్రం యశోద, ఏసీడీపీఓ పద్మావతి, సూపర్ వైజార్ అనిత, పంచాయతీ కార్యదర్శి షేక్ సిద్ధిక్ మియా, అంగన్ వాడి టీచర్లు ,గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

### బిర్రు బాలమలయ్య చేస్తున్న సేవలు అభినందనీయం

-కాంగ్రెస్ పార్టీ నేరేడ్ మెట్ డివిజన్ సీనియర్ నాయకులు ఆంద్రుస్



**మల్కాజిగిరి, ఆగస్టు 4 (నినాదం):**
నేరేడ్ మెట్ చౌరస్తా లోని బస్ స్టాప్ వద్ద మంగళ వారం గంగా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బిర్రు బాల మల్లయ్య ఆధ్వర్యంలో సుమారు మూడు వందల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ నేరేడ్ మెట్ డివిజన్ సీనియర్ నాయకులు అంద్రుస్, మదుసూ దన్ రెడ్డి, లు పాల్గొని అన్నదాన కార్యక్రమం ను ప్రారంభించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ బిర్రు బాలమల్లయ్య చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని, ప్రతి ఒక్కరు బాలమల్లయ్య ను ఆదర్శంగా తీసుకొని సేవాతో భావంతో ముందుకు వచ్చి సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. శ్రీ గంగా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక మంది పేదవారికి, చూసిన సహాయం చేస్తున్న బాలమల్లయ్య ను శాలువా తో ఘనంగా సత్కరించారు. గంగా చారి టబుల్ ట్రస్ట్ అడ్వైజర్ సెర్ల అనిల్, బి రామకృష్ణ, డేవిడ్, డా రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# కొత్త పెన్షన్ల పై స్పష్టత ఏది

- కొత్త పెన్షన్లు వచ్చేది ఎవరికి ఇచ్చేది ఎవరికీ?
- రెండేళ్ల క్రితం దరఖాస్తు చేసుకున్న వారిగా ఇప్పుడు కొత్తగా దరఖాస్తు చేసుకోనే వారిగా
- కొత్తగా దరఖాస్తుల స్వీకరణ లేదు ఆన్లైన్ ఓపెన్ కాలేదు
- అయోమయంలో అర్హులైన అభ్యర్థులు




**ఇల్లందు ఆగస్టు 04(నినాదం) :** కొత్త పెన్షన్లు ఇదిగో విచ్చేస్తున్న అదిగో వచ్చేసాయి అని రాష్ట్ర ప్రభుత్వం గత మూడు నాలుగు నెలల నుండి అనేక సందర్భాల్లో ప్రకటన చేసుకుంటూ వస్తూ ఉంది. అయితే ఎట్టకేలకు స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆగస్టు 15 తేదీన కొత్త పెన్షన్లను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించింది. అయితే కొత్త పెన్షన్లు అనేవి ఎప్పటి నుండి ఇస్తున్నారు ఎప్పుడు దరఖాస్తు చేసుకున్న వారికి ఇస్తున్నారు . ఎవరెవరికి ఇస్తున్నారు. అనే విషయాన్ని మాత్రం వెల్లడించట్లేదు. దీనిపై పూర్తి స్థాయిలో అర్హులైన అభ్యర్థులకు స్పష్టత లేకపోవడం అటు అధికారులకు సరైన గైడెన్స్ నియమ నిబంధనలు రాకపోవడంతో వారు సైతం ఏం తేల్చుకోలేని పరిస్థితి వచ్చే వారికి సమాధానం చెప్పలేని దుస్థితిలో ఉన్నారు.

**ఎవరికీ కొత్త పెన్షన్లు....?**

రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల 50 వేల మందికి ఈ నెల 15న కొత్త పెన్షన్లను మంజూరు చేస్తూ ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది ఇంతవరకు బానే ఉంది. కానీ ఈ రెండు లక్షల 50 మంది ఎప్పుడు దరఖాస్తు చేసుకున్నారు గతంలో ప్రజాపాలన చేపట్టిన సందర్భంలో దరఖాస్తు చేసుకోగా మిగిలిపోయిన వారికి ఇస్తున్నారా. ఒకవేళ వారికి ఇస్తే అప్పటినుండి ఇప్పటివరకు దురదృష్టవశాత్తు వితంతులుగా మారిన మహిళలకు 60 ఏళ్ల వయసు దాటిన వృద్ధులు, భర్తలు విడిచి వారికి దూరంగా ఉంటున్న ఒంటరి మహిళలు ప్రమాదవశాత్తు అంగవైకల్యాలుగా మారిన బాధితులకు ఇస్తున్నారా. ఒకవేళ వీరికి ఇవ్వాలనుకుంటే ఇప్పటివరకు వీరి నుండి ఎలాంటి దరఖాస్తుల స్వీకరణ జరగలేదు . మరి ఎవరి ఈ రెండు లక్షల 50 వేల మంది. ఒకవేళ గతంలో దరఖాస్తు చేసుకున్న వారైతే మరి అప్పటినుండి ఇప్పటివరకు ఈ మధ్యకాలంలో అర్హులుగా మారిన అభ్యర్థుల సంగతేంటి అనేది అర్థం కాని పరిస్థితి. దీని విషయంలో స్థానికంగా ఉన్న వార్డు మెంబర్లు సర్పంచులు కౌన్సిలర్లు చివరికి ఎమ్మెల్యేలకు కూడా పూర్తిస్థాయి స్పష్టత లేకపోవడంతో అర్హులైన అభ్యర్థులు అటు ఆయా కార్యాలయాలు చుట్టూ ఇటు ప్రజాప్రతినిధుల చుట్టూ రోజుల తరబడి చెప్పులు అరిగేలా తిరుగుతున్నారు.

**రెండేళ్లుగా దరఖాస్తుల స్వీకరణ లేదు...**

కొత్తగా పెన్షన్ దరఖాస్తు చేసుకోవడానికి ఇప్పటివరకు స్పష్టమైన ఆదేశాలు గాని అనుమతులు గాని రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడ ప్రకటించలేదు. కనీసం ఆన్లైన్లో సైతం కొత్త పెన్షన్లు దరఖాస్తు చేసుకునేందుకు సైటును ఓపెన్ కూడా చేయడం లేదు. అర్హులైన అభ్యర్థులందరూ గత రెండేళ్లుగా వారి ప్రాంతాల పరిధిలో ఉన్నకార్యాలయాల చుట్టూ వెళ్లి దరఖాస్తులు ఇస్తున్న సంబంధిత కార్యాలయాలు వీటిని స్వీకరించే వారే లేరు రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 15 ఇచ్చే రెండు లక్షల 50 వేల మంది ఎవరు ఎప్పుడు దరఖాస్తు చేసుకున్నారు ఏ ప్రాంతానికి ఎన్ని వస్తున్నాయి అనేది తెలియని పరిస్థితి. ఒకవేళ వీరు గతంలో దరఖాస్తు చేసుకున్న వారు అయితే ప్రస్తుతం అర్హులైన వారి పరిస్థితి ఏంటి. ఇది ప్రభుత్వానికి ఇబ్బందికరంగా మారిన అంశం కనీసం కొత్త పెన్షన్ మంజూరు చేస్తున్నామన్న సందర్భంలో అర్హులైన వారిని దరఖాస్తు చేసుకోమని చెప్పి ఉండాల్సింది ఆ దిశగా ప్రభుత్వం ఆలోచన చేయకుండా గతంలో ఎప్పుడో చేసుకున్న వారికి పెన్షన్లు మంజూరు చేయడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**అయోమయంలో అర్హులైన అభ్యర్థులు...**

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రెండు లక్షల 50 వేల పెన్షన్లలో తమ పేర్లు ఉన్నాయో లేదో తాము అర్హులము అయ్యామ లేదా అనే స్పష్టత ఇప్పటివరకు లేదు. గతంలో దరఖాస్తు చేసుకున్న వారు అందుకు సంబంధించిన రసీదు పత్రాలు కూడా లేకపోవడంతో ఆందోళనలో ఉన్నారు. అసలు తమ పేర్లు ఉన్నాయో లేవో ఎప్పుడో చేసుకున్న వాటికి ఇప్పుడు ఇస్తారో లేదో అనే అయోమయ పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. కొత్తగా అర్హులైన వారు దరఖాస్తు చేసుకొని వారు వేదనకు గురవుతున్నారు . అర్హులైన వారి నుండి దరఖాస్తులు స్వీకరిస్తే కొంతలో కొంత మేరైన వ్యతిరేకత తగ్గి ఆందోళన చేయకుండా శాంతించే అవకాశం లేకపోలేదు.

**దరఖాస్తు తీసుకుంటారేమోనని ఎదురుచూస్తున్న: వితంతు రాజేశ్వరి**



కూలి పని చేసే సమయంలో నా భర్త ప్రమాద వశాత్తు మట్టికూలి సంవత్సరం నర క్రితం మరణించారు. నేను ఇండ్లలో పాచి పని చేస్తూ జీవనం సాగిస్తున్న ప్రభుత్వం మంజూరు చేసే వితంతు పెన్షన్ కోసం సంవత్సర కాలంగా ఎదురుచూస్తున్న ఇప్పటివరకు నా దరఖాస్తు స్వీకరించిన అధికారులే లేరు. ఎప్పుడు కార్యాలయానికి వెళ్లిన ఆన్లైన్ ఓపెన్ కావడం లేదని చెప్పి వెనక్కి పంపిస్తున్నారు.

**ఒంటరి మహిళ పెన్షన్ కోసం ఎదురుచూస్తున్న: దివ్య**



నాకు నా భర్తకు మన స్పర్ధలు వచ్చి నాలుగేళ్లుగా ఒంటరిగా పుట్టింటి వద్ద జీవనం సాగిస్తున్న. ఇదే క్రమంలో విధి వెంటాడి దురదృష్టవశాత్తు నా కుమారుడు చెరువులో పడి మృతి చెందాడు. చిన్నాచితగా పని చేసుకుంటూ కుమార్తెతో జీవనం సాగిస్తున్న. ప్రభుత్వం ఒంటరి మహిళలకు చేయూతనందించేందుకు ఇచ్చే ఒంటరి మహిళ పెన్షన్ కోసం గత నాలుగేళ్లుగా ఎదురుచూస్తున్న.

# రోడ్డెక్కిన బీఆర్ఎస్ నాయకులు





- పోలీసుల జోక్యంతో ముగిసిన ధర్నా
- బాధితులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని బీఆర్ఎస్ డిమాండ్
- రోడ్డు విస్తరణ ఆలస్యంపై బీఆర్ఎస్ ఆగ్రహం

**పెబ్బేరు, ఆగస్టు 04 (నినాదం):**
వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని వనపర్తి--పెబ్బేరు ప్రధాన రహదారి విస్తరణ పనులను తక్షణమే ప్రారంభించాలని, రోడ్డు విస్తరణలో ఇళ్లు కోల్పోయిన బాధితులకు ప్రత్యామ్నాయంగా ఇళ్ల స్థలాలు కేటాయించి పునరావాసం కల్పించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ నాయకులు మంగళవారం రోడ్డుపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రోడ్డు విస్తరణ, బాధితులకు పునరావాసం తదితర అంశాలపై ఎన్నోసార్లు మున్సిపల్ అధికారులకు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కమిషనర్లు మారుతున్నా పరిస్థితిలో ఎలాంటి మార్పు లేదని, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని విమర్శించారు. ధర్నా ప్రారంభమైన కొద్దిసేపటికే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, ముందస్తు అనుమతి లేకుండా ప్రధాన రహదారిపైనిరసన చేపట్టడం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోందని పేర్కొన్నారు. ప్రజలకు అసౌకర్యం కలిగించే విధంగా రహదారిపై ఆందోళనలు నిర్వహించడంచట్టవిరుద్ధమని, ఇలాంటి కార్యక్రమాలకు ముందస్తు అనుమతి తప్పనిసరిగాతీసుకోవాలని ఎస్సై వెంకటేష్ గౌడ్ సూచించారు. అనంతరం మాజీ మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణశ్రీ, మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ కర్రె స్వామి, మాజీ కౌన్సిలర్ ఎల్లారెడ్డి, 9వ వార్డు కౌన్సిలర్ మన్యం సహా పలువురు నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీసుల జోక్యంతో ప్రశాంతంగా ముగిసిన బిఆర్ఎస్ నిరసన కార్యక్రమం.

### మల్హార్‌లో మిషన్ భగీరథ నీటి కష్టాలు

-పట్టించుకోని అధికారులపై ప్రజల ఆగ్రహం




**మల్హార్, ఆగస్ట్ 04 (నినాదం):**
మల్హార్ మండలంలోని గ్రామంలో మిషన్ భగీరథ తాగునీటి సరఫరా సక్రమంగా లేకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. నాలుగు రోజులుగా తాగునీరు అందక ప్రజలు అవస్థలు పడుతుం డగా, ప్రత్యామ్నాయ మార్గాల్లో నీటిని సమకూర్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిం ది. అంతేకాకుండా, మిషన్ భగీరథకు సంబంధించిన ట్రాన్స్‌ఫార్మర్ దెబ్బతిని మూడు రోజులు గడిచినా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో త్రాగు నీటి సమస్య మరింత తీవ్రంగా మారిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు స్పందించడం లేదని ఆరోపిస్తున్నారు. వెంటనే ట్రాన్స్‌ఫార్మర్‌ను మరమ్మతు చేసి మిషన్ భగీరథ తాగునీటి సరఫరాను పునరుద్ధరించాలని, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

### వనమహోత్సవాన్ని ప్రారంభించిన సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి

-మూకమామిడిలో ఇంటింటికి మొక్కల పంపిణీ



**ములకలపల్లి ఆగస్టు 04 (నినాదం ) :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం మూకమామిడి గ్రామపంచాయతీలో మంగళవారం సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ లో అన్ని గ్రామాలకు ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ట్రాక్టర్ లో తీసుకొచ్చి ప్రతి ఇంటికి మూడు రకాల మొక్కలను గ్రామస్తులకు ఉచితంగా అందజేయడం జరుగుతుంది అని తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి మాట్లాడుతూ. వన మహోత్సవం ద్వారా మన గ్రామాన్ని పచ్చగా మార్చుకోవాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టాం. ప్రతి ఇంటికి మొక్కలు ఇస్తున్నాం అని నాటిన మొక్కను భద్రంగా కాపాడుకుంటేనే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలన్నారు. మొక్కలను ఇంటి ఆవరణంలో,పొలం గట్లపై నాటి సంరక్షించాలని సర్పంచ్ గ్రామస్తులకు పిలుపునిచ్చారు. ఈ పంపిణీలో గ్రామస్తులు పాల్గొని మొక్కలను తీసుకున్నారు.

### మొక్కజొన్నలో వేరు కుళ్లు వ్యాధిపై రైతులకు అప్రమత్తం

- పంటను పరిశీలించిన కరీంనగర్ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు.. నివారణ చర్యలు సూచన



**మెట్‌పల్లి, ఆగస్టు 4: ( నినాదం):**
జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలం వెల్లుల గ్రామంలో మొక్కజొన్న పంటను కరీంనగర్ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు డా. బి. రాంప్రసాద్, డా. ఇ. రజనీకాంత్ మంగళవారం పరిశీలించారు. పంటలో అక్కడక్కడా మొక్కలు ఎండిపోతున్న లక్షణాలను గుర్తించిన వారు, ఇది భూమి లో ఉండే శిలీంద్రాల (ఫంగస్) ప్రభావంతో వచ్చే వేరు కుళ్లు వ్యాధి కారణంగా సంభవించే అవకాశం ఉందని రైతులకు వివరించారు. పంటలో ఇలాంటి లక్షణాలు కనిపించిన రైతులు వెంటనే నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రొపికొనాజోల్ లేదా వాలిడామైసిన్ మందును లీటరు నీటికి 2 మిల్లీలీటర్ల చొప్పున కలిపి, మొక్క మొదలు భాగం తడిచేలా వేర్ల వద్ద పిచికారీ చేయాలని తెలిపారు. వ్యాధి ప్రారంభ దశలోనే నివారణ చర్యలు చేపడితే నష్టం తగ్గే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని పేర్కొన్నారు.

# సదాశివపేట, సంగారెడ్డిలో వైభవంగా గౌండ్ల కులస్థుల బోనాలు

- పాల్గొన్న డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి





**సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 4 (నినాదం):-**
సదాశివపేట, సంగారెడ్డి పట్టణాల్లో గౌండ్ల కులస్థుల బోనాల ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగా యి. ఈ వేడుకల్లో డిసిసి అధ్యక్షురాలు నిర్మ లా జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొ ని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా సదాశి వపేట పట్టణంలోని దుర్గమ్మ గుడిని సందర్శించిన నిర్మలా జగ్గారెడ్డి, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గౌండ్ల కులస్థులు నిర్వ హించిన బోనాల ఉత్సవాల్లో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్, టీపిసి సి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్, సిడిసి చైర్మెన్ రామ్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ రేణుక చిరు, కౌన్సిలర్ నాగరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం సంగారెడ్డి పట్టణం లో జరిగిన గౌండ్ల కుల స్థుల బోనాల వేడుకలకు ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్టణంలో నిర్వహించిన ఊరేగింపులో పోతరాజుల విన్యాసాలు, గొర్రె పొట్టేళ్లతో అలంకరించిన ఫలహారం బండి ఉత్సవంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రముఖ జోగిని నిషా క్రాంతి బోనం ఎత్తుకు ని ఈ ఉత్సవంలో పాల్గొనడం విశేషం. ఈ కార్యక్ర మంలో గౌండ్ల సంఘం నాయకులు శ్రీనివాస్ గౌడ్, నరేందర్ చక్రవర్తి గౌడ్ , సురేందర్ గౌడ్, నక్క నాగ రాజు గౌడ్, ఆర్. సుధాకర్ గౌడ్, దుర్గా గౌడ్, భరత్ గౌడ్, ఫని, కిరణ్, శ్రీకాంత్ , మహిళలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.